20-8Pg1exHMNWJQE.qxd:20-8Pg1exHMNWJQE.qxd 01/01/01 9:59 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 202 పేజీలు: 12 వెల: 6.50

'మంకీపాక్స్'పై దేశమంతా హై అలర్ట్ 2లో

కర్ణాటక సిఎంకు హైకోర్టులో ఊరట 9లో

## రూ. 140 కోట్లతో సోమశిలకు మహర్దశ

### ఆగస్టులోనే జలకళతో ప్రాజెక్టులు: సిఎం చంద్రబాబు

**ఆత్మకూరు/ చేజర్ల (నెల్లూరు)ఆగష్టు 19 ప్రభాతవార్త:** మెట్ట ప్రాంతానికి వరప్రసాదినిగా మారిన సోమశిల జలాశయాన్ని 140 కోట్ల రూపా యాలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్బంగా సోమవారం సోమశిల జలాశ యాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, అది కారులతోకలిసి పరిశీలించారు. అనం >>2



సోమవారం రక్షాబంధన్ సందర్భంగా న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న బాలలు



సోమవారం రక్షాబంధన్ సందర్భంగా విజయవాడలో సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

## హాస్టల్‌లో కలుషిత ఆహారం ముగ్గురు విద్యార్థులు మృతి

- 33 మందికి తీవ్ర అస్వస్థత
- 12 మంది పరిస్థితి విషమం
- మృతులు, బాధితులంతా అల్లూరి జిల్లా వాసులే
- నిర్వహకునిపై కేసు నమోదు, హాస్టల్ సీజ్



సోమవారం కలుషత ఆహారం తిని అస్వస్థతకు గురై విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులు

**నర్సీపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త:** కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందడంతో పాటు 33 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికాగా, 12 మంది పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళ్తే...నర్సీపట న్నం డివిజన్ కోటవురట్ల మండలం కైలాసపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఒక హాస్టల్లో కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) తినడంతో ముగ్గురు పిల్లలు మృతి చెందగా ఇందులో ఇద్దరుబాలికలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య విషమంగా ఉన్న ఐదుగురిని విశాఖ కేజీహెచ్‌కు సోమవారం ఉదయం తరలించారు. మిగిలిన వారంతా చింతపల్లి నర్సీపట్నం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతు న్నారు. కైలాసపట్నంలోని క్రిస్టియన్ ప్రార్థనా మందిరంలో పాషా ట్రస్ట్ పేరుతో కిరణ్‌కుమార్ అనే పాస్టర్ ఎటువంటి >>2

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని ఒక హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కలుషిత ఆహారంతో అస్వస్థకు గురై చికిత్స పొందుతున్న వారిలో జాషువా, భవాని, శ్రద్ధ నిత్య అనే విద్యార్థులు మృతి చెందడంపై విచారం వ్యక్తంచేశారు. నర్సీపట్నం,అనకాపల్లి ఏరియా ఆసుపత్రుల్లోచికిత్స >>2

# శ్రీసిటీలో 1570 కోట్ల పెట్టుబడులు





సోమవారం శ్రీసిటీలో పలు కొత్త పరిశ్రమలను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సిఎం
### ఏడు పరిశ్రమలకు శంకుస్థాపన చేసి సిఎం చంద్రబాబు
### 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు సమయం వచ్చింది
### శ్రీసిటీ ప్రగతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి

**సత్యవేడు,ఆగస్టు19 ప్రభాతవార్త:** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపుగా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు సిఎం చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం శ్రీసిటీలో సుమారు 1570 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులకు సిద్ధమైన 15 నూతన పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. దీని ద్వారా 8500మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుంది. 900కోట్ల పెట్టుబడితో 2740 మందికి ఉపాధి కల్పించనున్న 7 పరిశ్రమలకు భూమిపూజ చేశారు.

1213 కోట్ల పెట్టుబడితో 4వేల మందికి ఉపాధి కల్పించే 5పరిశ్రమలకు సిఎం సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేపట్టారు. వీటితో పాటు శ్రీసిటీలో నూతనంగా నిర్మించిన ఫైర్ స్టేషన్ సముదాయానికి ప్రారంభోత్సవం, అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ పరిశ్రమల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం మాట్లాడుతూ విజన్ 2047తో ముందుకు వెలుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు కొత్త ఆవిష్కరణలు, భారీ పెట్టుబడులతో పారిశ్రామిక వేత్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. భారత్‌లో పెట్టుబడులకు అనేక భౌగోళిక, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేసేలా ఆంధ్రరాష్ట్రంలో సరికొత్త పారిశ్రామిక విధానం మరో 20 రోజుల్లో అమల్లోకి >>2





సోమవారం ఫాక్స్‌కాన్ మెగాసిటీ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

## 'ఫాక్స్‌కాన్' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం

### త్వరలో ఇవి, ఎలక్ట్రానిక్ పాలసీలు: మంత్రి లోకేష్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో భారీగా పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్స్‌కాన్ బృందానికి లోకేశ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికిఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇవి, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకు రాబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీల కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు.

ఎపిలో ఫాక్స్‌కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఎపిలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. సిఎం చంద్రబాబుచొరవతో 2014 నుండి >>2

# 23 నుంచి గ్రామ సభలు

### ఉపాధిహామీ పనులను సక్రమంగా నిర్వహిస్తాం
### పథకం అమలులో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి
### డి. సిఎం పవన్



సోమవారం సచివాలయంలో ఉపాధి హామీ పథకం విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డి. సిఎం పవన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామీణ సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించడంతో పాటు,వర్క్ అవర్స్ పెంచుతామన్నారు.కేంద్రం అందించిన నిధుల సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధానాలపై దిశానిర్దేశనం చేసారు.ఈ నెల 23వ తేదీని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణ చేపట్టాలి. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చు. ఈ పథకం ద్వారా రూ.వేల కోట్లు నిధులు వెచ్చి స్తున్నాం, ప్రతి రూపాయినీ బాధ్యతతో వ్యయం చేయాలి. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలి.

జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలి. ఎక్కడా నిధులు దుర్వినియోగం జరగడానికి వీలు లేదన్నారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహ రించాలి. మొత్తం 13,326 గ్రామసభలను నిర్వహించాలి. గ్రామ సభ గురించి రెండురోజుల ముందే దండోరావేసి ప్రజలకు సమాచారం అందిం చాలి. ఉపాధి హామీ కింద100రోజుల పనిదినాలపై అవగాహన కల్పించాలన్నారు. 2024-25 సంవత్సరంలో చేపట్టే ఉపాధి హామీ పనులపై గ్రామ సభ ఆమోదం తీసుకోవాలి. గ్రామ సచివాల యాల్లో పనిచేసే అందరు ఉద్యోగులు భాగ స్వాములుగా ఉండాలి.సమిష్టిగా పనిచేసి ఉపాధి హామీ పనులు అమలులో దేశంలో అగ్రగామి నిలుద్దామన్నారు. ఉపాధి పనుల నాణ్యత విషయంలో రాజీపడవద్దు,.వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పి.ఆర్. ఆర్.డి.ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డి.పి.ఓలు డ్వామా పీడీలు, మండలాల్లో ఎంపీడీఓలు, ఈవోపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపిఓలు పాల్గొన్నారు.

## 19,23 తేదీల్లో ప్రధాని పోలండ్, ఉక్రెయిన్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీ పోలండ్‌లో పర్యటించ నున్నారు. 23వ తేదీ యుద్ధం జరుగుతున్న ఉక్రెయిన్‌లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి తన్మయలాల్ సోమవారం ప్రధాని పర్యటన వివరాలను ప్రకటించారు. భారతప్రధాని పోలండ్‌లోపర్యటించడం గడచిన 45 ఏళ్లలో ఇదే తొలిసారి. ఇరుదేశాలమధ్య దౌత్య సంబంధాలపై నేతలు చర్చించనున్నారు. మరోవైపు రష్యాతో వివాదం తర్వాత ఉక్రెయిన్‌లోప్రధానిమోడీ తొలి పర్యటన ఇదే. గత 30 ఏళ్లలోకూడాప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. మాస్కోలో అధ్య క్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో భేటీ అయిన నెలరోజుల తర్వాత మోడీ ఉక్రెయిన్‌లో >>2



## అక్టోబర్ 4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహించనున్నారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు జరిగే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధిక మాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో) నిర్వహిం చడం ఆనవాయితీ.

ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవం జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది.భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించ నున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ >>2

## విజయవాడ ఇఎస్ఐ 300 పడకలకు విస్తరణ

### రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి
### గత ప్రభుత్వంలో కార్మికుల బీమా నిధుల దుర్వినియోగంపై విచారణ

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్మికుల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని రాష్ట్ర లేబర్ వేల్ఫేర్, కర్మాగారాలు బాయిలర్స్‌శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు.కార్మికులకోసం రాష్ట్రంలో మరికొన్ని ఇఎస్ఐ ఆస్పత్రులకు అత్యంత అందుబాటులో తీసుకుని వస్తామన్నారు.విజయవాడ గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని 300 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించుటకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.


రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. గుణదలలోని ఇయస్ఐ ఆసుపత్రి నూతన ప్రాంగణాన్ని సోమవారం మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 1968లో ప్రారంభించి లక్షలాది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలందిస్తూ ప్రస్తుతం 110 పడకలున్న ఈ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా మన్నారు. రాష్ట్రంలోని ఇయస్ఐ ఆసుపత్రిలన్నిం టిని దశలవారిగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇందు నిమిత్తం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు.

కార్మిక కుటుంబాలకు సత్వర వైద్య సేవలందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రిలోని అన్ని రోగాలకు వైద్యం అందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రులన్నిటిని అభివృద్ధి చేస్తామన్నారు. గత 5 ఏళ్ళగా ఇయస్ఐ హాస్పటల్స్‌ను గత ప్రభత్వం నిర్వీర్యం చేసిందని సరైన పరికరాలు లేకుండా ఉద్యోగ కాళీలను భర్తీ చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వైఎస్ఆర్ భీమా పేరుతో సొంత ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి >>2

## భూ రికార్డులు తారుమారు..

### అంతటా ఇవే ఫిర్యాదులు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. భూరికార్డులను తారుమారు చేశారని మండిపడ్డారు. ఎక్కడ చూసిన భూసమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నా యని త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులు పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ఆయన వినతులు స్వీకరించారు. అనం తరం మాట్లాడుతూ రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆరోపణలపై కచ్చి తంగా విచారణ జరిపి స్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు.గత ప్రభుత్వ అక్రమ విధానాలపై ఇప్పటికే ఏడు శ్వేత



పత్రాలను విడుదల చేసా మన్నారు.రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసామన్నారు.గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు నాస్ పుస్తకా లను వెనక్కు తీసుకున్నా మన్నారు.త్వరలోనే కొత్తవి ఇస్తామన్నారు.ప్రజలు నుంచి స్వీకరించే ప్రతి అర్జీని పరిష్కరిస్తా మన్నారు.రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు.

20-8pg2exHMNWJQE.qxd:20-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:56 AM Page 1





సోమవారం రక్షాబంధన్ సందర్భంగా విజయవాడలో సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న తెలుగు మహిళలు

# టిడిపి మహిళా పక్షపాతి

## రక్షాబంధన్ వేడుకలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగింటి ఆడపడుచులకు సిఎం చంద్రబాబు నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కా చెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడమే కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను తల్లుల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే. మహిళా సాధికారిత కోసం డ్వాక్రా సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత అభివృద్ధికి మా ప్రభుత్వ కట్టుబడి ఉంది. ఈ రక్షాబంధన్ సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను అని చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉండవల్లి నివాసంలో చంద్రబాబు కలిసి మాజీ మంత్రి పీతల సుజాత జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, పార్టీ డ్వాక్రా, అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత కంభంపాటి శిరీష, పలువురు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సిఎం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# 'మంకీపాక్స్'పై దేశమంతా హై అలర్ట్

## ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో మరింత నిఘా

**న్యూఢిల్లీ,ఆగస్టు 19:** ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న మంకీపాక్స్ వైరస్‌పై కేంద్రం అప్రమత్తం అయింది. ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎంపాక్స్ లక్షణాలతో ఉన్నవారిని వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ప్రభుత్వరంగంలోని ఆసుపత్రులన్నింటిలోనూ ఎంపాక్స్ చికిత్సకు అనువైన వసతులు ఏర్పాటుచేయాలని, క్వారంటైన్ కేంద్రాలకుగాను ఢిల్లీలోని ఆసుపత్రులను మరింతగా అలర్ట్‌చేసింది. రామ్‌మనోహర్ లోహియా, సఫ్దర్‌జంగ్, లేడి హార్డింగే ఆసుపత్రులను నోడల్ కేంద్రాలుగా ప్రకటించింది. అన్ని రాష్ట్రాలు కూడా ఎంపాక్స్ కేసుల చికిత్సకు అనువైనవిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీచేసింది. ప్రధాని ప్రత్యేక కార్యదర్శి పికె మిశ్రా దేశంలోని రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్షను కూడా నిర్వహించారు. ఇప్పటివరకూ దేశంలో ఎక్కడా ఎంపాక్స్ కేసులు నమోదుకాలేదని, వ్యాప్తికూడా మందగమనంతోనే ఉన్నదని, దేశంలో ఎక్కడా లేవని ఆరోగ్యశాఖ నివేదిక ఇచ్చింది.

ఎంపాక్స్ ఉధృతం కావడంతోప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి వస్తున్న వైరస్ మరింత తీవ్రమైనదని, వెంటనే అంటువ్యాధిగా మారిపోతున్నదని వైద్యులు గుర్తించారు. కేసును గుర్తించేందుకు అనువైన ల్యాబొరేటరీలను కూడా ఏర్పాటుచేసుకోవాలని, ప్రస్తుతం 32 ప్రయోగశాలలు ఎంపాక్స్ పరీక్షలు చేసే సామర్థ్యంతో ఉన్నాయని తేలింది.

# 1570 కోట్ల పెట్టుబడులు

>>రానుందని చెప్పారు. ఏఐ సాంకేతికత, సోలార్ విద్యుత్, విద్యుత్ వాహనాల విషయంలో అధిక ప్రాధాన్యత పెడతామన్నారు.1000 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపార అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, మరిన్ని కొత్త పోర్టులు, విమానాశ్రయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో సులభతర వ్యాపారం తన ప్రాధాన్యతగా తాను పనిచేశానని ప్రస్తుతం వేగవంత వ్యాపారం, లాభసాటి వ్యాపారం తన ప్రాధాన్యతగా పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధిని అన్ని విధాలా వేగంగా ముందుకు తీసుకెళ్లడమే దీని లక్ష్యం అన్నారు. భవిష్యత్‌లో పెట్టుబడులను ఆకర్షించే నెంబర్ వన్ వ్యాపార కేంద్రంగా ఏపి మారుతుందని స్పష్టం చేశారు.30 దేశాలకు చెందిన 220 పరిశ్రమలతో టాప్ బ్రాండ్ల ఉత్పత్తులకు నిలయంగా మారిన శ్రీసిటీ, అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా ముఖ్యమంత్రి ప్రశంసించారు. అందరూ మెచ్చే వ్యాపార కేంద్రం శ్రీసిటీ అని పేర్కొన్నారు. ఇందుకు శ్రీసిటీ ఛైర్మెన్, ఎండీల కృషిని అభినందించారు.

శ్రీసిటీకి మంచి స్థల ప్రయోజనం ఉందన్నారు. శ్రీసిటీ కేంద్రంగా చెన్నై, నెల్లూరు, తిరుపతిని కలుపుతూ ట్రైసిటీ పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. శ్రీసిటీలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉండదని గంజాయి రౌడీయిజం లాంటి అంశాలను తాను ఏమాత్రం ఉపేక్షించనన్నారు.

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలోని సిఎం ఒక్కసారి కూడా శ్రీసిటీని సందర్శించలేదని, అధికారంలోని వచ్చిన కొద్దిరోజుల్లోనే చంద్రబాబు నాయుడు శ్రీసిటీకి విచ్చేశారని తెలిపారు. జపనీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీసోడోసన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రమల శాఖామంత్రి టిజె భరత్, హోంమంత్రి అనిత, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు విద్యార్థులు మృతి

>> అనుమతులేకుండా అనధికారికంగా ఒక హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఈ హాస్టల్లో అల్లూరి జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 86మంది పిల్లలు ఉంటున్నారు. వీరంతా హాస్టల్లో వసతి పొందుతూ సమీప పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్నారు. ఈనెల 17న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను రప్పించారు. శనివారం రాత్రి విదా ్యర్థులకు బిర్యానీ తెప్పించారు. వాటిని తిన్న 36మంది ఆదివారం ఉదయానికి వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. దీంతో వారి తల్లిద్రండులకు సమాచారమిచ్చిన నిర్వాహకులు, విద్యార్థులను వారితో పంపించారు. తల్లిదండ్రులతో ఇళ్లకు వెళ్లిపోయిన వారిలో చింతపల్లి మండలానికి చెందిన శద్ధ భవాని అనే ఇద్దరు విద్యార్థినులకు సోమవారం ఉదయానికి ఆరోగ్యం విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృత్యవాత పడ్డారు. అలాగే కొయ్యూరు మండలానికి చెందిన జాషువా అనే బాలుడు కూడా మృతిచెందాడు. ఆరోగ్యం విషమంగాఉన్న 16 మంది నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా,వీరిలో 12మంది పరిస్థితి తీవ్ర విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఇంకా అస్వస్థతకు గురైన 33మంది విద్యార్థులను చింతపల్లి, పాడేరు, డౌనూరు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి జయరాం ఏరియా ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని సమీక్షిం చారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక ్టర్ నీలవేణిదేవిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సమాచారం తెలుసుకున్న స్దానిక మండల విద్యాశాఖాధికారి జోష్, డిప్యూటి తహశీల్దార్ అన్నాజీరావు , నక్కపల్లి సీఐ అప్పన్నబాబు హాస్టల్‌లో వివరాలు సేకరించారు. డిప్యూటీ డీఈఓ అప్పారావు, హాస్టల్ ఎటువంటి అనుమతులు లేవని అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. హాస్టల్ నిర్వాహకుడు కిరణ్ కుమార్‌పై పోలీసు కేసు నమోదు చేస్తామని, హాస్టల్ని సీజ్ చేస్తామని తెలిపారు. విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

>> పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఇదే విషయంపై సిఎం చంద్రబాబు వర్చువల్‌గా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడుతూ అత్యంత విచారకరమైన ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు.ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరగకూడదన్నారు. ఘటనపై విచారణ నివేదిక వెంటనే అధికారులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటన విషయంలో మంత్రి నారాలోకేష్‌కుడా తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఘటనలో మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.బాధిత కుటుంబాలకు అవసరమై.మెరుగైన వైద్యసేవలు అందింపచేస్తామన్నారు.



సోమవారం సోమశిల ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

# సోమశిలకు మహర్దశ

>> తరం ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం హయాంలో త్రాగునీటి ప్రాజక్టులపై శ్రద్ధ చూపకపోవడంతో ఆప్రాజెక్టుల మరమ్మత్తుల భారం ప్రస్తుతం తమపైన పడిందని పేర్కున్నారు. సోమశిల గేట్ల మరమ్మత్తులకు 5.40 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం రిజర్వాయర్లలో 9 వందల 83 టిఎంసిలు నిలువ చేసుకోవచ్చునని అన్నారు.ఇప్పటి వరకు 692 టిఎంసిల నీరు నిలువ చేసుకున్నామని తెలియజేశారు. గత 20 సంవత్సరాల తరువాత ఏపిలో ఆగస్టులోనే ప్రాజక్టులు జలకళతో కళకళలాడుతున్నాయని తెలిపారు. సోమశిల జలాశయంలో నీటి నిలువులు నింపేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 40 వేల క్యూసిక్కులు నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే అక్టోబర్‌నాటికి జలాశయంలో సంపూర్ణంగా నీటిని నింపి ఆయకట్టు చివరి వరకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

# పోలండ్, ఉక్రెయిన్ పర్యటన

>> పర్యటించనున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడిచేసిన తర్వాత పాశ్చాత్య రాజధానులు మాస్కోపై ఆంక్షలు విధించారు. అయితే భారత దేశం వంటి స్నేహపూర్వకదేశాలు దానితో వాణిజ్యాన్ని కొనసాగిస్తున్నాయి. అలాగే మోడీ తన పర్యటనలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కూడా భేటీ అవుతారు. యుద్ధం ఆపేలా రష్యాను ఒప్పించాలని ఉక్రెయిన్ భారతప్రధానిని కోరిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరువురునేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## యెమెన్‌పై యుద్ధ ప్రకటనలో సౌదీ రాజు సంతకం ఫోర్జరీ!

**రియాద్, ఆగస్టు 19:** యెమెన్‌లోని హుతీ రెబెల్స్‌పై సౌదీ అరేబియా చేసిన యుద్ధ ప్రకటనలో రాజు సల్మాన్ సంతకాన్ని యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబిఎస్) ఫోర్జరీ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ దేశానికి చెందిన మాజీ అధికారే ఈ విషయాన్ని వెల్లడించారు ఈ ప్రచారంపై రియాద్ నోరు మెదపలేదు. సౌదీ ఇంటెలిజెన్స్ అధికారి సాద్ అల్ జబ్రీ ఇంటర్వ్యూను ఇటీవల బిబిసి ప్రచురించింది. ఇక ఇంటర్వ్యూలో అతడు మాట్లాడుతూ రియాద్‌లోని నమ్మకమైన మిత్రుల ద్వారా తెలిసిన దాని ప్రకారం.. 'యెమెన్‌పై యుద్ధ ప్రకటనలో ఎంబిఎస్ తన తండ్రి సంతకాన్ని ఫోర్జరీ చేశారు. పదాతిదళ ఆక్రమణకు దానిలో ఆదేశాలున్నాయి. రాజు మానసికస్థితి బాగోకపోవడంతో ఎంబిఎస్ ఫోర్జరీకి పాల్పడ్డారు' అని వ్యాఖ్యానించాడు. అల్‌జబ్రీ గతంలో క్రౌన్ ప్రిన్స్‌గా ఉన్న మహమ్మద్ బిన్ నయిఫ్ సమయంలో ఇంటెలిజెన్స్ అధికారిగా పని చేశాడు. అమెరికాకు అల్‌ఖైదాపై యుద్ధంలో నమ్మిన బంటుగా వ్యవహరించాడు.

## ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు19:** ప్రధాని నరేంద్రమోడీ రక్షా బంధన్ వేడుకలను చిన్నారులతో కలిసి చేసుకున్నారు. ఢిల్లీ పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం మోడీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకుని దేశ ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా అంటూ పోస్టు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 20-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.8.33,
శతభిష రా.3.09,
వర్జ్యం మ.12.10-1.35,
దు.ఉ.8.32-9.23, 2) రా.11.43-12.34,
శుభసమయం : ఉ.11.15-12.05,
సా.5.10-5.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. వాహన యోగం.

**వృషభం :** ఆర్థిక లావాదేవీలు కొంత నిరుత్సాహానికి గురి చేస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**కర్కాటకం :** అనుకోని అవకాశాలు పొందుతారు. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి కాస్త మెరుగు పడుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**తుల :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ఆకస్మిక బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కుంభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ఆకస్మిక విదేశీ పర్యటనలు వుంటాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 300 పడకలకు విస్తరణ

>> అవకతవకలకు పాల్పడిందని వీటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించమన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిధులన్నింటి గత ప్రభుత్వం పక్కదారికి మళ్లించిందని కార్మిక శాఖను భ్రష్టు పట్టించిందని మంత్రి అన్నారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఇయస్ఐ పరిధిలోకి తెస్తామని ఇయస్ఐ మెంబర్ షిప్ పెంచుతామని వచ్చే 5 సంవత్సరాల్లో 25 లక్షల మెంబర్‌షిప్ పెంచే లక్ష్యంలో పనిచేస్తున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయం తురువాత ప్రాధాన్యతగల కార్మిక రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక కర్మగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి యంయం నాయక్, యంఎల్‌సి పి.అశోక్ బాబు కార్మిక రాజ్య భీమా వైద్య సేవల డైరెక్టర్ వి.ఆంజనేయులు, ఇయస్ఐసి ప్రాంతీయ సంచాలకులు ఎ.వేణు గోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఒప్పందం

>> 2019 వరకు ఎపికి వచ్చిన అనేక కంపెనీల్లో ఫాక్స్‌కాన్ కూడా ఒకటని లోకేష్ గుర్తు చేశారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజాప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో ఫాక్స్‌కాన్ ప్రధాన భూమిక పోషించాలని మంత్రి ఆకాంక్షించారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పారిశ్రామికంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.అవసరమైన రాయితీలు,మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు.

# అక్టోబర్ 4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

>> విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు ప్రణాళికలు రూపొందించే దిశగా చూడనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆధ్వర్యంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి.

**వాహనసేవల వివరాలు:**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 8 మంగళవారం | మోహినీఅవతారం | గరుడవాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనం | స్వర్ణరథం (సాయంత్రం) |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 012153
2nd Prize Rs.7000/- 76332
3rd Prize Rs.3500/-
07877 17550 26171 45437 57429
60553 71674 81504 84971 91845
4th Prize Rs.200/-
0030 0270 1256 1381 2116
2322 3095 3830 8911 9142
5th Prize Rs.100/-
1545 2830 3118 4001 5429
7752 8269 8421 9110 9237
6th Prize Rs.50/-
0085 1276 3027 5053 6753 8493
0164 1345 3057 5205 6786 8494
0217 1384 3193 5235 6930 8607
0301 1486 3235 5467 7053 8743
0485 1572 3259 5517 7091 8749
0516 1865 3284 5804 7307 8884
0595 1923 3322 5854 7329 9101
0600 1932 3662 6059 7525 9125
0687 1960 3780 6074 7577 9265
0688 2004 3791 6117 7607 9330
0702 2300 3865 6275 7753 9466
0720 2363 4059 6319 7916 9526
0887 2427 4209 6377 7946 9766
0901 2590 4225 6382 7984 9802
1052 2680 4367 6468 8083 9875
1088 2748 4758 6643 8148
1136 2973 4760 6665 8213

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542538
2nd Prize Rs.7000/- 03405
3rd Prize Rs.3500/-
42575 46851 66955 71214 77150
78304 79657 86023 94489 99082
4th Prize Rs.200/-
3043 3566 3981 4005 4869
5794 7862 8916 9316 9821
5th Prize Rs.100/-
0198 0343 1708 3172 4010
5120 5879 7613 8190 8577
6th Prize Rs.50/-
0065 1899 3360 5596 7643 8662
0223 1912 3409 5806 7650 8693
0377 1919 3628 5831 7736 8723
0404 2243 3691 6204 7752 8786
0661 2489 3739 6248 7757 8854
0667 2494 3953 6263 7782 9021
0678 2637 4431 6390 7854 9024
0693 2759 4668 6478 7861 9076
0902 2761 4670 6704 7913 9503
0981 2802 4825 6834 7941 9608
1218 2926 4872 6917 8031 9677
1240 2966 4909 7184 8047 9727
1307 3070 5282 7215 8103 9804
1417 3175 5374 7316 8163 9843
1592 3254 5410 7436 8369 9937
1849 3272 5586 7621 8435
1879 3307 5590 7624 8648

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 052227
2nd Prize Rs.7000/- 56976
3rd Prize Rs.3500/-
06275 17502 19340 28648 37010
46233 48272 50032 61979 71280
4th Prize Rs.200/-
0449 2998 3422 4633 5431
6487 7692 7713 7943 8706
5th Prize Rs.100/-
0152 0296 2540 2706 4356
4914 5225 5494 5545 6068
6th Prize Rs.50/-
0083 2110 4081 5577 6973 8495
0193 2439 4083 5686 7056 8527
0383 2730 4110 5963 7111 8559
0718 2854 4309 5965 7331 8586
0814 2883 4323 6048 7802 8656
1135 2889 4333 6125 7810 8688
1342 2932 4374 6265 7864 8741
1478 3086 4383 6348 7892 8807
1499 3169 4458 6424 7945 8982
1586 3202 4660 6498 8021 8985
1601 3206 4727 6595 8058 9391
1636 3385 4774 6679 8111 9723
1639 3429 4846 6752 8179 9808
1709 3495 5070 6770 8215 9850
1761 3688 5308 6901 8257 9934
1797 3753 5310 6917 8389
1997 4054 5517 6943 8427

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 334830
2nd Prize Rs.7000/- 22421
3rd Prize Rs.3500/-
07468 19044 22088 43514 59023
72729 78908 79217 82326 89997
4th Prize Rs.200/-
0296 2772 3481 3500 3802
4817 7588 7766 7828 8938
5th Prize Rs.100/-
0539 1730 3170 3755 3884
5135 7669 8444 8709 9601
6th Prize Rs.50/-
0142 1846 3820 5152 6972 8742
0145 2094 4170 5175 7122 8784
0216 2097 4186 5187 7270 8948
0242 2231 4195 5370 7290 9062
0411 2248 4203 5432 7402 9072
0512 2283 4256 5491 7561 9183
0593 2392 4301 5839 7681 9230
0781 2443 4357 6046 7778 9307
0987 2705 4433 6123 7780 9365
1283 2784 4649 6155 7804 9469
1301 2819 4840 6307 7952 9491
1333 2842 4841 6417 8275 9507
1450 2854 4896 6430 8385 9627
1553 3272 5064 6481 8392 9631
1719 3527 5100 6488 8399 9976
1782 3560 5120 6765 8419
1810 3562 5142 6836 8565

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 978475
2nd Prize Rs.7000/- 45584
3rd Prize Rs.3500/-
03286 07181 29948 52231 69110
75642 83380 86186 89077 95328
4th Prize Rs.200/-
0266 0712 1057 1325 3829
3939 4017 4424 6257 6816
5th Prize Rs.100/-
2777 2976 5018 5070 6266
6338 6703 8046 8932 9459
6th Prize Rs.50/-
0045 1635 3062 4821 6222 7833
0259 1953 3203 5049 6247 8017
0279 2030 3254 5170 6342 8031
0311 2137 3285 5273 6469 8077
0351 2151 3305 5339 6499 8330
0769 2183 3388 5347 6590 8663
0861 2312 3463 5416 6606 8717
1002 2660 3556 5598 6609 8864
1044 2722 3591 5674 6979 9018
1096 2741 3862 5737 7177 9261
1161 2747 3983 5892 7268 9399
1192 2805 4040 5945 7327 9517
1289 2883 4276 5960 7378 9530
1348 2917 4309 5975 7454 9575
1361 2969 4352 5977 7507 9987
1377 2980 4556 5982 7555
1511 2997 4773 6032 7815

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 171330
2nd Prize Rs.7000/- 35176
3rd Prize Rs.3500/-
10773 13015 16617 28255 38824
43572 66864 68803 71443 96269
4th Prize Rs.200/-
0590 0624 2156 3067 3128
3524 3745 4593 6283 6426
5th Prize Rs.100/-
0268 1418 1825 3243 3619
3645 4011 4024 4882 8117
6th Prize Rs.50/-
0175 1624 3694 5334 7499 8780
0285 1913 4043 5354 7623 8839
0376 1926 4056 5356 7633 8903
0519 1931 4094 5436 7796 8904
0536 2280 4254 5556 7912 9114
0780 2281 4288 5694 7936 9192
0783 2324 4367 5844 7961 9219
0832 2539 4568 6237 8037 9418
0833 2556 4611 6239 8223 9554
0911 2558 4728 6697 8233 9574
0959 2586 4974 6741 8310 9646
0986 2932 5170 6852 8378 9722
1233 3235 5194 6932 8453 9876
1337 3455 5262 7141 8625 9944
1393 3561 5271 7285 8647 9947
1555 3610 5321 7294 8690
1570 3638 5326 7425 8713

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 726443
2nd Prize Rs.7000/- 53312
3rd Prize Rs.3500/-
00396 10813 25803 47423 54128
66110 69468 84841 87743 92411
4th Prize Rs.200/-
1297 1864 3089 3156 4517
5008 5124 7056 9184 9790
5th Prize Rs.100/-
1374 5050 6362 6844 6949
7093 7159 9236 9273 9889
6th Prize Rs.50/-
0036 1178 2833 4979 6576 8326
0107 1232 2850 5032 6629 8387
0236 1238 3014 5236 6873 8394
0241 1286 3161 5244 7052 8422
0250 1457 3189 5441 7356 8725
0387 1537 3202 5626 7424 8835
0402 1539 3291 5675 7439 8951
0421 1682 3369 5683 7457 9126
0428 1710 3441 5809 7626 9167
0466 1817 3663 5860 7706 9313
0608 2065 3949 6034 7722 9442
0627 2345 4162 6072 7733 9579
0628 2391 4216 6172 7761 9630
0659 2405 4503 6326 7907 9691
0716 2653 4742 6360 7963 9846
0918 2661 4817 6432 8206
1083 2767 4975 6456 8252

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 636222
2nd Prize Rs.7000/- 22033
3rd Prize Rs.3500/-
06186 17866 21990 24579 30586
33926 60223 61540 84664 97997
4th Prize Rs.200/-
0242 1507 3452 4136 6908
7093 7453 9147 9422 9835
5th Prize Rs.100/-
3512 3721 5193 5564 6715
8386 8492 8664 8827 8950
6th Prize Rs.50/-
0031 1861 3144 5028 6963 8543
0052 1956 3513 5039 6968 8567
0166 2026 3576 5067 7059 8732
0234 2036 3582 5382 7126 8745
0246 2100 3584 5544 7162 8810
0694 2124 3638 5655 7231 9084
0734 2237 3706 5669 7247 9087
0887 2351 3876 5749 7430 9177
0977 2413 4050 6009 7856 9180
1013 2457 4278 6147 7976 9373
1030 2517 4606 6307 8120 9547
1068 2739 4677 6362 8162 9574
1190 2831 4721 6396 8171 9633
1390 2850 4773 6466 8307 9713
1546 2991 4818 6564 8407 9972
1581 2993 4953 6641 8408
1795 3114 5017 6691 8451

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 455218
2nd Prize Rs.7000/- 51699
3rd Prize Rs.3500/-
16801 25006 25865 32341 36282
52946 54444 76929 81931 83534
4th Prize Rs.200/-
0708 1876 2339 3660 4058
6015 7517 7716 8280 8356
5th Prize Rs.100/-
0626 1675 3042 3147 3802
4269 5582 5843 8907 9773
6th Prize Rs.50/-
0024 1294 3397 4844 6351 7720
0164 1721 3469 4906 6357 7985
0185 1750 3555 4951 6421 8538
0252 1933 3574 5059 6508 8637
0317 1950 3643 5231 6605 8700
0451 2008 3649 5241 6766 8713
0460 2181 3668 5250 6840 8757
0611 2219 3736 5287 6849 8770
0764 2350 3806 5583 6960 8845
0773 2667 3896 5710 7015 8968
0830 2904 3961 5790 7115 8971
0953 3095 4029 5991 7125 9074
1031 3203 4062 6010 7283 9200
1190 3322 4306 6027 7298 9484
1191 3346 4465 6088 7329 9832
1193 3364 4689 6231 7490
1198 3393 4755 6319 7551

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 883141
2nd Prize Rs.7000/- 28266
3rd Prize Rs.3500/-
00442 10269 57245 61263 76496
78127 88724 89728 94769 99654
4th Prize Rs.200/-
1367 1933 2522 3418 3580
4088 4378 4772 7398 9416
5th Prize Rs.100/-
1406 2621 3321 3939 5094
5267 5331 7698 8654 9686
6th Prize Rs.50/-
0063 2668 4030 5074 6514 7906
0263 2755 4056 5122 6555 7912
0413 2789 4061 5218 6581 8115
0567 2890 4247 5285 6651 8179
0600 2923 4253 5342 6865 8289
0661 2947 4290 5381 6891 8703
0944 3183 4545 5464 6895 8874
0999 3293 4578 5701 6972 8945
1290 3495 4641 5704 6973 9381
1439 3549 4667 5800 7055 9423
1652 3642 4738 5842 7238 9510
1658 3733 4760 5960 7295 9674
1788 3746 4784 6036 7338 9680
1790 3767 4844 6074 7502 9721
1824 3811 4951 6165 7572 9841
2303 3874 4966 6363 7770
2520 3922 4982 6469 7878

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153509
2nd Prize Rs.7000/- 75866
3rd Prize Rs.3500/-
18525 29476 42229 42953 53176
64213 75225 86432 97158 97724
4th Prize Rs.200/-
0179 0348 0439 1948 2638
4168 6568 8805 9076 9629
5th Prize Rs.100/-
3031 3217 3596 3793 4415
6135 6570 8243 8951 9259
6th Prize Rs.50/-
0041 2073 3276 5201 7945 9078
0177 2143 3376 5309 7955 9123
0293 2213 3455 5430 8048 9127
0420 2242 3569 5517 8063 9182
0588 2266 3698 5602 8237 9273
0660 2309 3894 6264 8240 9275
0795 2311 3918 6355 8398 9277
0842 2465 4132 6396 8435 9280
1033 2552 4212 6737 8436 9356
1135 2850 4256 6994 8476 9433
1293 2896 4335 7054 8484 9615
1334 2935 4399 7066 8551 9791
1438 3071 4516 7312 8731 9917
1548 3077 4601 7492 8841 9932
1689 3173 5025 7565 8978 9956
1907 3201 5113 7686 9004
1927 3260 5167 7896 9075

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 139226
2nd Prize Rs.7000/- 74831
3rd Prize Rs.3500/-
17287 17683 28523 39652 41962
52489 52968 63951 85427 96552
4th Prize Rs.200/-
1287 1356 2091 4437 4977
5078 5942 8664 9375 9500
5th Prize Rs.100/-
1430 1710 2509 2821 3348
3433 7863 8136 8914 9921
6th Prize Rs.50/-
0259 1379 2663 4714 6445 7977
0293 1578 2867 4824 6648 8036
0550 1699 2952 4901 6726 8182
0591 1735 3063 4978 6788 8369
0604 1910 3099 5016 6821 8588
0678 1953 3110 5089 6838 8700
0890 2034 3151 5096 6897 8867
0973 2127 3452 5357 7011 8972
1003 2295 3574 5377 7047 9012
1043 2312 3711 5511 7065 9042
1080 2444 3791 5513 7157 9093
1135 2500 4100 5683 7541 9243
1144 2564 4184 5940 7582 9402
1171 2578 4191 6049 7623 9415
1222 2610 4455 6061 7726 9648
1312 2636 4568 6192 7879
1315 2637 4600 6381 7924

20-8Pg3exHMNWJQEC.qxd:20-8Pg3exHMNWJQEC.qxd 01/01/01 9:40 AM Page 1



# మాస్టర్‌ప్లాన్‌తో శ్రీకాళహస్తీశ్వరాలయానికి కొత్త అందాలు




మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు మాస్టర్‌ప్లాన్ అమలు కమిటితో చర్చించిన తరువాత శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి పత్రికల వారికి తెలిపారు. నిపుణుల కమిటితో శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో 'మాస్టర్ ప్లాన్ అమలుకు నియమించిన కమిటి' సమావేశం జరిగింది.ఈ కమిటి పర్యవేక్షకులు, పరిశీలకులు సీనియర్ ఇంజనీర్ కొండలరావు, దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి,ఇఇ నూకారత్నంలతో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఐదేళ్ళుగా పరిశీలనలు జరుపుతున్న 'ద్రోణా కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులు' కూడా హాజరయ్యారు.ఈ సమావేశంలో 2017-18,2020-21లలో రూపొందించిన ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. కొండల రావు మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ఎంఎల్‌ఏకు వివరించగా. ద్రోణా కన్సల్టెంట్స్ రూపకర్తలు మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన మార్పు చేర్పులు వివరించారు.గతంలో ఆలయం చుట్టుపక్కల మాత్రమే పరిమితం చేసిన ప్లాన్‌ను భరద్వాజతీర్థంలో కూడా అమలుకు రూపొందించినట్లు వివరించారు. వారి ఆలోచనలను ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డికి

## ప్రపంచ దేశాల్లో గుర్తింపునకు ప్రణాళికలు: ఎమ్మెల్యే

వివరించారు.దేవాదాయశాఖ సిఇ శేఖర్ మాట్లాడుతూ శ్రీకాళ హస్తీశ్వరాలయం అమ లు చేయనున్న మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి కొన్ని మార్పులు చేర్పులు సూచించారన్నారు.కొత్త సూచనలు చేసారన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని పెంచాలి: ఎంఎల్‌ఏశ్రీకాళహస్తీశ్వరాలయ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో పెంచటానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి కమిటితో చర్చించామన్నారు. అయితే కన్సల్టెన్సీ రూపొందించిన ప్రణాళికలు కొన్ని మార్పులు సూచించామన్నారు. మరో వారంలో వారితో మరోసారి చర్చిస్తామన్నారు.రోడ్లను అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం నుంచి నిధులు సాధిస్తామని ఎంఎల్‌ఏ ప్రకటించారు. అయితే ఈ దివ్యక్షేత్రాన్ని తిరుమలలా తీర్చి దిద్దుటకు,కైలాసగిరుల్లో 'కాటేజీల'ను ఏర్పాటు చేయుటకు బడా కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆహ్వానిస్తున్నామని సుదీర్‌రెడ్డి వివరించారు. ఇప్పటికే తాను మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో మాట్లాడానని వారు స్థలం కేటాయిస్తే కాటేజీలు నిర్మాణానికి సిద్ధమని వివరించారన్నారు.తన తండ్రి మంత్రిగా ఉన్నపుడు కర్నాటక ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు.ప్రపంచ దేశాల్లో శ్రీకాళహస్తీశ్వరుని ఖ్యాతిని పెపొందించటకు ప్రణాళికలు రూపొందించుటకు ఆదేశించామన్నారు. తిరుమలేశుడు బాలాజిగా ప్రపంచ దేశాలకు తెలుసునని అయితే శివయ్య అంటే ఎంతో భక్తి భావం యూరప్ దేశాల్లో ఉందన్నారు.మన చరిత్రను కాపాడుకుంటూ భావి తరాలకు అవసరమైన సమాచారాన్ని అందించుటకు ప్రయత్నిస్తున్నామని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇ పార్కు ఏర్పాటు చేసి అక్కడ శివయ్యతో పాటు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసించే విధానాలను అమలుకు సూచించామన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌ను కేవలం ఆలయం చుట్టూ మాత్రమే కాకకుండా విస్తృతపరచుటకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.



# రాష్ట్రంలో తొలిస్మార్ట్ మీటర్ ఏర్పాటు

### -ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

**తిరుపతి,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతోబాటు విద్యుత్ ఆదాలో భాగంగా స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు సత్ఫలితాలనిస్తుందని ఏపిఎస్‌పిడిసి ఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ హెచ్‌టి సర్వీసుకు తొలిస్మార్ట్‌మీటర్ తిరుపతిలో ఏర్పాటుచేశామ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వకార్యాలయాల హెచ్‌టి సర్వీసులకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో ఈనెల 4న తిరుతిలో స్మార్ట్ మీటరు ఏర్పాటు జరిగిం దన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. తదనుగుణంగా ఎస్‌పిడిసి ఎల్ పరిధిలో అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు లోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో స్మార్ట్‌మీటర్ ఏర్పాటు చేశామన్నారు. సంస్థ పరిధిలో ప్రభుత్వ హెచ్‌టి సర్వీసులకు ,అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.

# కలుషితాహారంతో విద్యార్థులు మృతిపై విచారం వ్యక్తం చేసిన మాజీ సిఎం జగన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసనట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్తులు మరణించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద, జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కాగా అనకాపల్లి జిల్లా కైలాసపట్టణంలో అనాథాశ్రమంలో కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అనకాపల్లి ఏరియా ఆసుపత్రుల్లో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తుండగా నర్సీపట్నం ఆసుపత్రిలో ఏడుగురు విద్యార్థులకు చికిత్స పొందుతున్నారు. రాఖీ శుభాకాంక్షలు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రక్షాబంధన్ సందర్భంగా ఎక్స్‌వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.తన పట్ల అక్కచెల్లెమ్మల ఆదరణ మరువలేనన్నారు.అక్క చెల్లెమ్మల సంక్షేమానికి ఎల్లప్పుడు తాను అండగా నిలుస్తానని ఆయన ప్రకటించారు.ఆడబిడ్డలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు,ఎక్కడ ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగినా అక్కడ తాముంటామని స్పష్టం చేసారు.

## ఫైబర్ నెట్ మాజీ ఎండి మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫైబర్‌నెట్ లిమిటెడ్ మాజీ ఎండీ మధుసూదన్‌రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్‌నెట్‌లో అక్రమాలకు పాల్పడినట్లు మధుసూదన్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఫైబర్‌నెట్‌లో అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిలినట్లు అధికారులు గుర్తించారు. అవినీతి కప్పిపుచ్చుకునేందుకు ఆయన యత్నించారని జీవోలో ప్రభుత్వం వెల్లడించింది. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగుల నియామకం చేపట్టారని సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని పేర్కొంది. కేంద్ర సర్వీసు నిబంధనలను ఉల్లఘించిన కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది.

# టమోటాలు లోడింగ్ కావాలంటే అసోసియేషన్‌దారులకు కప్పం కట్టాలి

### అసోసియేషన్‌దారులపై చర్యలు తీసుకోవాలని రైతులు, టమోటా బయ్యర్లు బెంగుళూరు హైవే పై నిరసన





**అనంతపురం రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో గల టమోటా మండిలో టమోటాలు వాహనాలో లోడింగ్ కావాలంటే లారీ అసోసియేషన్‌దారులకు రైతులు,టమోటా బేయర్లు కప్పం కట్టాలసిందే టమోటా రవాణా కోసం లారీ అసోసియేషన్‌కు సంబందించిన వాహనాలనే ఉపయోగించాలని లారీ అసోసియేషన్‌దారులు హుకుం జారీ చేయడంతో దానిని వ్యతిరేకిస్తు హుకుం జారీ చేసిన అసోసియేషన్‌దారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై దాదాపుగా 1గంట పాటు నిరసన తెలియజేసి కుర్చీలను పగలగొట్టి వాటికి నిప్పు పెట్టారు. ఈ సందర్భంగా రైతులు,టమోటా బేయర్లు మాట్లాడుతూ టమోటాలు లోడింగ్‌కు వెళ్లకుండా లారీ అసోసియేషన్‌దారులు అడ్డుపడుతుండంతో తోటలలో పికిన టమోటాలు అక్కడి ఉండిపోయి రెండు మూడురోజులకు మార్కెట్‌కు రావడంతో ధర తక్కువగా పోయి తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. టమోటా లారీ అసోసియేషన్‌దారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తు రైతులను,టమటా బేయర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అంతే కాకుండా టమోటా రవాణాకు లారీ అసోసియేషన్‌కు సంబందించిన వాహనాలనే ఉపయోగించాలని హుకుం జారీ చేయడంతో పాటు లోడింగ్‌కు రూ. 2 వేల నుంచి రూ.5 వేల వరకు ధరను పెంచారని వీటీ వలన అటు టమోటా బేయర్లు,ఇటు రైతు అందరం ఎంతో నష్టపోవడం జరుగుతుందని లారీ అసోసియేషన్‌దారుల హుకుంకు వ్యతిరేకంగా టమోటా బేయర్లు, రైతులందరం బెంగుళూరు హైవే పై నిరసన తెలియజేయడం జరిగిం దన్నారు. టమోటాలువాహనాల్లో లోడింగ్ చేయనికుండా అడ్డు పడుతు రైతులను,టమోటా బేయర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న టమోటా రవాణా లారీ అసోసియేషన్‌దారులపై కఠిన చర్యలు తీసుకుని టమోటాలు వాహనాల్లో మునుపటిలాగే లోడింగ్ కొనసాగే విధంగా చూడాలని వారు అధికరులను కోరారు. రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై నిరసనతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడి వహదరులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

### - ఉండవల్లిలోని నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుక
### - మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు




**మంగళగిరి,ఆగస్టు 19,ప్రభాతవార్త :** మహిళా సంక్షేమం,భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఉండవల్లిలోని నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుక ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళా ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు హారతి ఇచ్చి రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా అక్కాచెల్లెమ్మలకు మంత్రి నారా లోకేష్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలిచామన్నారు.మహిళలకు ఆస్తిలో సమానహక్కుతో పాటు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళల స్వయం ఉపాధికి కృషిచేశామన్నారు.అంతకుముందు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,మాజీ మంత్రి పీతల సుజాత,టిడిపి డ్వాక్రా అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతతో పాటు పలువురు మహిళలు మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిఎం తిరుపతి జిల్లా పర్యటనలో డిజిపి భద్రత



**రేణిగుంట,ఆగస్ట్ 19ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లాలో శ్రీసిటీ,నెల్లూరు జిల్లా పర్యటనలో రాష్ట్రడిజిపి ద్వారక తిరుమలరావు పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. సోమవారంమద్యాహ్నం తిరుపతికి విచ్చేసిన సిఎం చంద్రబాబు నాయుడుతోబాటు తిరుగుప్రయాణమయ్యే వరకు పూర్తిస్థాయిలో భద్రతను పరిశీలించి ప్రశాంత వాతావరణం నెలకొల్పారు.

# సైకిల్ ఎక్కిన ఏడుగురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కౌన్సిలర్లు

**గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు సొంత పార్టీ వీడి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో ఆలూరులోని ఆయన స్వగృహంలో టిడిపిలో చేరారు. నాగరత్న (వాసు), మాణిక్యమ్మ, మహాలక్ష్మీ, ఆలూరు హర్షియాబేగం, విద్యారాణి, నగేష్, చాముండేశ్వరి టిడిపిలో చేరిన వారిలో వున్నారు. కౌన్సిలర్ల వీక్‌నెస్‌ను క్యాచ్ చేసుకున్నట్లు సమాచారం. కేవలం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ ఏకగ్రీవ ఆమోదం కోసమే వైసిపి కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా వున్న జిపి తిమ్మారెడ్డి కొన్ని అనివార్యకారణాల వల్ల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఖాళీ ఏర్పడ్డ స్టాండింగ్ కౌన్సెల్ భర్తీ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కౌన్సెల్ ఎన్నికకు అవసరమైన మెజార్టీ టిడిపికి లేదు. దీంతో మిగిలిన వైసిపి కౌన్సిలర్ల కోసం టిడిపి నాయకులు వేట ప్రారంభించి విజయవంతమయ్యారని చెప్పాలి. ప్రస్తుతం కౌన్సిల్‌లో మొత్తం 37 మంది కౌన్సిలర్లు వున్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఏడుగురు, సిపిఐ పార్టీ నుండి ఒకరు వున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నలుగురు కౌన్సిలర్లు వై.సుధాకర్, ఉడదాల ప్రభాకర్, భాస్కర్‌తో పాటు రవీంద్రకుమార్ టిడిపిలోకి వెళ్లారు. ఒకవేళ సిపిఐ కౌన్సిలర్ టిడిపికి మద్దతు ఇచ్చినా 12 మంది సభ్యుల మద్దతు వుంటుంది. ఇంకా అవసరమనుకుంటే ఎక్స్ అఫిషియో సభ్యులుగా వున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిపితే టిడిపి సంఖ్య 14కు చేరుతుంది. కౌన్సిల్ ఆమోదానికి మ్యాజిక్ ఫిగర్ 19 మంది అవసరమవుతారు. ఈ లెక్కన ఇంకా ఐదుగురి వైసిపి కౌన్సిలర్ల అవసరం అనివార్యమవుతుంది. దీంతో పలు ప్రయోగాలు ఉపయోగించి స్వచ్ఛంధంగా వారే పార్టీలోకి వచ్చేలా చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ కోసం దాదాపు 8 మంది న్యాయవాదులు దరఖాస్తు చేసుకుని పోటీలో వున్నట్లు తెలుస్తోంది. టిడిపి తరుపున బిఎస్ కృష్ణారెడ్డి, ఎన్ఎల్ ప్రసాద్, టి.లక్ష్మినారాయణ, ఆర్.బడేసాబ్, ఎస్.వెంకటేశ్వర్లు, హేమాద్రి, స్వతంత్ర అభ్యర్థిగా టి.బాబు, వైసిపి తరుపున సి.గోపాలకృష్ణ పోటీలో వున్నట్లు సమాచారం. ఎన్నికైన వారి పదవీకాలం 3 ఏళ్లతో పాటు 15 వేల రూపాయల గౌరవవేతనం ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా వుండగా టిడిపి న్యాయవాదుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నట్లు భోగట్టా. దీంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎవరివైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో వేడుకగా శ్రావణ ఉపకర్మ



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పౌర్ణమిఘడియల సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం వేడుకగా శ్రావణ ఉపకర్మ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటలకు శ్రీకృష్ణస్వామిని భూవరాహస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరిజలం, చందనంతో స్నపన తిరు మంజనం నిర్వహించారు. అనంతరం కృష్ణస్వామి ఉత్సవమూర్తికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం జరిపించారు. అక్కడ నుండి కృష్ణస్వామి ఊరేగింపుగా ఆలయానికిచేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ హిమత్‌గిరి,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రావణ పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారంరాత్రి ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మల యప్పస్వామికి గరుడవాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహనమండపం వద్ద గరుడవాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూర హారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

## టిటిడిలో ప్రక్షాళన స్పష్టంగా కనిపించింది

### - కార్యాలయాల్లో ఫైళ్లుసంరక్షణ విభాగాధిపతులదే:మంత్రి పయ్యావుల



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండునెలలు దాటిన టిడిపి కూటమి ప్రభుత్వంలో తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన కనిపిస్తోందని, భక్తులకు సంతోషంగా స్వామివారి దర్శనం కల్పిస్తున్నారని రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలోకూడా ప్రభుత్వం మార్పు ప్రజల్లో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రభుత్వశాఖల్లో సంబంధిత ఫైళ్ళు సంరక్షణ బాధ్యత ఆయా విబాగాధిపతులేదేనని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు క్యూలైన్లలో నిరంతరయంగా నాణ్యతతో అన్నప్రసాదాలు పంపిణీ జరుగుతోందని, తోపులాట లేకుండా సామాన్యభక్తులు దేవుని దర్శనం చేసుకుంటున్నారని అన్నారు. ధర్మపరిరక్షణలో భాగంగా తిరుమలలో మార్పు మొదలైందని తెలిపారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాల పట్ల భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా స్వేచ్ఛగా వారివారి భావవ్యక్తీకరణను వెల్లడిస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించే అవకాశం ప్రజలకు కల్పించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని విదాలా ఆనందంగా ఉండాలని, పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రి హోదాలో పయ్యావుల కేశవ్ తొలిసారిగా సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణరావు, వేలుమణి



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులందుకున్నామని, మనసు ఎంతో ప్రశాంతంగా ఉందని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ జస్టీస్ వై.లక్ష్మణరావు, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వేలుమణి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి న్యాయమూర్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి





**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ఎస్‌పిఎఫ్ డిజి అనిల్‌కుమార్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా నిలవాలి :బైరా రామకోటేశ్వరరావు



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ఏర్పాటైన తరువాత ప్రజలకు అన్ని రకాలు సంక్షేమ పథకాలు సులభంగా అందుతున్నాయని, రాష్ట్రాన్ని ముందుకు అభివృద్ధిలో తీసుకెళ్ళేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని డైరెక్టర్‌ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం,అవగాహనతో రాష్ట్రాన్ని మనదేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలపాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. కుటుంబంతో కలసి సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది.
నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే.

-జార్జి హెర్బర్ట్

## మాటలుకాదు చేతలు కావాలి

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియందిఏమీ కాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతన మైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపై పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ముఖ్యంగా గత పదేళ్లుగా పరిశీలిస్తే వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభై లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు ఇటీవల కేంద్ర అధ్యయనంలో బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు 16కోట్ల మందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షల మందికిపైగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని కేంద్రం నివేదికలో వెల్లడించింది. అనధికార లెక్కలు అయితే అంతకు రెట్టింపుస్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాలశివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంసంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లోనే వీగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌కు సంబంధించి వివిధ అబ్కారీ పోలీసు స్టేషన్లలో నమోదైన ఆరుకేసులను న్యాయస్థానం కొట్టివేసింది. వాస్తవంగా ఈ కేసుల పూర్వాపరాలు పరిశీలిస్తే అప్పట్లో తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. డ్రగ్స్ సరఫరాలో కీలక సూత్రదారి, ఎంత కాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొంటున్న కెల్విన్‌ను వ్యూహాత్మకంగా వలపన్ని పట్టుకొన్నారు. అతడిసెల్‌ఫోన్, బ్యాంకుఖాతాలు, ఆధారంగా దాదాపు అరవైమందిని విచారించారు. ముప్పయిమందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ సందర్భంగా కొందరు ప్రముఖులను విచారణ చేసే సందర్భంగా చేసిన హడాహుడి అంతాఇంతాకాదు. ఈ కేసులు దర్యాప్తుకు సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల వ్యాపారంలోకానీ వినియోగంలో కానీ ఎంతటి వారు ఉన్నా విడిచిపెట్టే ప్రసక్తేలేదని పెద్దపెద్ద ప్రకటనలిచ్చారు. అప్పటి నుండి విచారణ జరుగుతూనే ఉంది. అందులో కొన్ని కేసులు గతంలోనే న్యాయస్థానం కొట్టివేయగా మరో ఆరు కేసులు మొన్న సరైన రుజువులు లేని కారణంగానే వీగిపోయాయి. సాక్ష్యాలు లేకపోవడమే కాదు, పాటించాల్సిన విధానాన్ని కూడ పాటించలేదని దర్యాప్తు అధికారులపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. కేసులను సమర్థవంతగా దర్యాప్తు చేసి తిరుగులేని, సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేక పోయారనేది మరొకసారి బయటపడింది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంకు చెందినకేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే నేరస్తుల్లో చట్టాలన్నా అధికారులన్నా భయభక్తులు తగ్గిపోతున్నాయి. కేంద్రరాష్ట్ర పాలకులు ఆ కోణంలో ఆలోచించాలి. చట్టాలకు మరింత పదను పెట్టాలి. నేరం రుజువు అయితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం కల్పించాలి. ఈ మహమ్మారి పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయసహకారాలు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యం కాదు. అందుకే స్థానిక పోలీసులను కూడా ఈ పోరులో భాగస్వామ్యం చేయాలి. వారి పరిధిలో మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేసేవిధంగా చర్యలు ఉండాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మారక ద్రవ్యాలను మనం నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణల్లో చూపాల్సిన తరుణం ఇది. అంతేకాదు వీటిని నిర్మూలించే విషయంలో బాధ్యత అంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంధసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.



కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

తిరుక్కురళ్



డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.

గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### యువతకు ఉపాధి కల్పించాలి

**యువతకు** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతిపెద్ద సవాల్ అని ఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరుశాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతంమంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా సదరు అధ్యయనం పేర్కొంది. 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24యేళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని, మార్చి 2021 నాటి దేశవ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం నివేదిక తెలియచేస్తోంది. ఇందులో ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి. ప్రైవేట్ రంగం సృష్టించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ తక్కువేం కాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అధికంగా బస్సులు నడపాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో బస్సులున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్‌లో విజయవాడ ప్రాంతం వారు స్థిరపడి ఉన్నారు. రాత్రి విజయవాడలో బయలుదేరితే, ఉదయంకల్లా రాయచూర్‌కు చేరే అవకాశం ఉంది. ఆర్టీసి వారు ఈప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి విజయవాడ నుంచి రాయచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి.

-స్నేహిత, శాంతినగర్

### జీవితాలను శాసిస్తున్న ఫోన్లు

**అన్ని పనులు** సాధ్యమైనంతవరకు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందుకు స్మార్ట్‌ఫోన్ కారణమని చెప్పుకోవచ్చు. రోజురోజుకి సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకనుగుణంగా సెల్‌ఫోన్ స్మార్ట్‌ఫోన్‌గా రూపాంతరం చెంది ప్రస్తుత పేద, ధనిక, పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలు స్మార్ట్‌ఫోన్‌ను విరివిగా వినియోగిస్తూ ఇంటి నుండే అన్ని సేవలు ఆన్‌లైన్‌లో పొందుతూ లబ్ధిపొందుతున్నారు. స్మార్ట్‌ఫోన్ వల్లగడియారాలు, టార్చిలైట్లు, రేడియో, పోస్ట్‌కార్డు వినియోగం, స్టూడియోలో ఫొటో తీయించుకోవడం వంటివి తగ్గిపోయాయి.

-సి.ఎన్.మూర్తి, అంబాజీపేట

### కూరగాయల ధరలు తగ్గించాలి

**రాష్ట్రంలో** కూరగాయాల ధరలకు రెక్కలొచ్చాయి. ఎండాకాలం ముగిసినా కూడా ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన జనం జేబులకు చిల్లిపడింది. ఇక కూరగాయల ధరలు కూడా పెరగడంవలన జనం తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఏమి కొనాలో ఏమి తినాలో అని జంకుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై తీవ్రంగా స్పందించాలి. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాద్

### పిల్లలను బడిబాట పట్టించాలి

**రాష్ట్రంలో** ఇటీవల ప్రారంభమైన బడులలో బడిఈడు వచ్చినా పాఠశాలలో చేరని విద్యార్థులను గుర్తించి అందరి సహకారంతో వారిని చేర్పించే కార్యక్రమం చాలా అవసరం. కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న కుటుంబాల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోకూడా పరిస్థితులను మెలవించుకొని స్వయం కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు పొందడం సాధ్యమే. ఉపాధ్యాయుల కొరత లేకుండా బోధనేతర విధులు తగ్గించి విద్యార్థులను తృప్తిచేసే విధంగా బోధన జరగాలి. తరగతిలో క్రమశిక్షణ అధిగమిస్తూ ఏకాగ్రతను భంగపరిచే వారిపై ప్రధానోపాధ్యాయులు చర్య అనివార్యం. ఈవిధంగా కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలో ఖచ్చితంగాప్రవేశాలుపెరుగుతాయి. ఆదిశలో విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఈ లక్ష్యం సాధ్యమే.

-బి.మాణిక్‌రావు, విశాఖపట్నం

### వృక్షాలను కాపాడుకోవాలి

**మనిషి** ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి 2022 వరకు ఈ మూడేళ్లలో దాదాపు 60 లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవన యానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. ప్రకృతి వనరులు క్రమేణా అంతరించిపోతున్నాయన్నది వాస్తవం.

-కె.రామనాథమ్, హైదరాబాద్

## ప్రజాసమస్యలకు పటిష్ట పరిష్కార వేదికలవసరం

**ప్రజాఫిర్యాదులపై లేక సమ స్యలపై అధికారుల నుండి అందిన సమాధానం ఫిర్యాదు రెండూ పరిశీలిస్తే సందేహ నివృత్తి చేసుకుని అవసరమైతే ఇరువురిని పిలిపించి విచారణ జరిపి తగు ఆదేశాలు జారీ చేస్తే కొంతవరకు బాధితులకు న్యాయం జరుగుతుంది. కాని అంత తీరిక, ఓపిక వారికి ఉండొద్దు. అది సాధ్యం కూడా కాదు. ఏదైనా ఒక సమస్యపై ఏ పౌరుడు అయినా మంత్రి దాకా వెళ్లారు అంటే అధికారి తప్పు ఉంటే శాఖా పరమైన చర్యలో లేక తీవ్రతని బట్టి ప్రాసిక్యూషన్ చర్యలు సైతం ఉండాలి. ఆ పరిస్థితి ఏర్పడితే ఏ జిల్లా అధికారి వద్ద లేక మంత్రి వద్ద క్యూలైను కాదుకదా ఏ ఒక్కరు సంప్రదించరు. అది సువరిపాలనకి అర్థం.**



డి.వి.లక్ష్మీనారాయణ

సామాన్య ప్రజానీకం సాధారణంగా తరచుగా ఎదుర్కొంటున్న ఉమ్మడి, వ్యక్తిగత సమస్య పరిష్కారానికి పటిష్టమైన శాశ్వత పరిష్కార వేదికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి దగ్గర నుంచి దిగువస్థాయి కార్పొరేటర్ లేక కౌన్సిలర్ వరకు సామాన్య ప్రజానీకం తమ సమస్యలు ఏకరువు పెడుతూ చాంతాడంత క్యూలైన్లలో నిల్చుని ఆశనిరాశల నడుం ఊగిసలాడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏదో చేస్తుందనే కొండంత ఆశ ఒకవైపు ఎవరొచ్చినా అధికారులలో బాధ్యత జవాబుదారీ లేకపోతే మన బతుకులు ఇంతేనని నిరాశ మరోవైపు బాధితులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి లేక మంత్రులు ఎన్ని సమస్యలు వ్యక్తిగతం కానివి పరిష్కారం చేయగలుగుతారు? ఏదో ఒక సమాధానం పంపి చేతులు దులుపుకుంటే చర్యలు తీసుకుంటారనే భయం ఉంటే అధికారులు కొంతవరకు జాగ్రత్తగా పరిష్కారం చేస్తారు. అది ఎంతవరకు సాధ్యం. ఇక ప్రజలు తమ సమస్యలు, సలహాలు పంపితే తప్పక నెరవేరుస్తామని తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీ ఈ మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు ప్రాముఖ్య అంశాలను అమలు చేస్తామని కూటమి నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు రెండు అర్హులకు చేరాలన్నా, అనర్హులకు చేరి దుర్వినియోగం కాకుండా ఉండాలన్నా పబ్లిక్ సర్వెంట్లలో బాధ్యత, జవాబుదారీ అవసరం. అందుకు కట్టుదిట్టమైన తగుచర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే ప్రజల సాధారణ సమస్యల పరిష్కారం సైతం ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశాలలో ఒకటిగా నిలిచింది. ప్రతి చిన్నసమస్య పరిష్కారం లేక న్యాయం కోసం ఎంతో వ్యయ ప్రయాసలకి ఓర్చి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ దుస్థితి తొలగించడానికి మండల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతి ప్రభుత్వశాఖలో సమస్యల పరిష్కార వేదికలు ఏర్పడి అవి మొక్కుబడి కాకుండా బాధ్యత, జవాబుదారీతో క్రియాశీలకంగా పనిచేయాలి. అప్పుడు ఎన్డీయే చేయబోయే సంక్షేమం, అభివృద్ధి అనే మహాయజ్ఞ ఫలితం అర్హులకు చేరుతుంది. అలాకాకుండా సామాన్యులకు ఎంతగా ఆర్థిక సహాయం చేసినా గాని ప్రతిచిన్న సమస్యకి వేలకు వేలు ఖర్చుచేసి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంటే మీరు ఇచ్చే ఆర్థిక సహాయం కోర్టుల చుట్టూ తిరగడానికి చాలదు. అధికార యంత్రాంగంలో జవాబుదారీ ఉండాలి. ఏ ఒక్క బాధితులు న్యాయం కోసం లేక సమస్య పరిష్కారం కోసం కోర్టుని ఆశ్రయిస్తే అందుకు సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి. ప్రభుత్వమే పెద్ద పేచీకోరుగా ఉండకూడదు. పబ్లిక్ సర్వెంట్లు కనిపించే దైవాలుగా, ఆపద్బాంధవులుగా ఉండాలి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త, ఉపలోకాయుక్త, విద్యుత్ వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరాలు, విద్యుత్ అంబుడ్స్‌మన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్, సమాచార హక్కు చట్టం, చట్ట కమిషన్‌లు, వినియోగదారుల చట్టం కింద ఏర్పడిన వివాదాల పరిష్కార కమిషన్‌లు, ఇంకా ఇతరత్రా ఇలాంటి అర్ధ న్యాయస్థానాలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతో, క్రియాశీలకంగా పనిచేయాలి. విగ్రహపుష్టి నైవేద్య నష్టి అన్న చందంగా ఉండకూడదు. అంతేకాక అవి పదవి విరమణ చేసి అధికారిక పదవులకోసం పాకులాడుతూ చట్టా




లకు కొరివిపెట్టే వారికి కేవలం పునరావాస కేంద్రాలుగా ఉండకూడదు. వాటి పెద్దలు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడినట్లు కనీస ఆధారాలుంటే బాధితులు ఎవరైనా నేరుగా క్రిమినల్ కేసు దాఖలు చేయడానికి వీలుగా ఆయా చట్టాలలో తగు సవరణలు చేయాల్సి ఉంది. ఏ ప్రభుత్వ శాఖల్లోనూ ఏ స్థాయిలోనూ ఏ అంశంలోనూ చిన్నా పెద్ద తేడాలేకుండా ఎవరి విషయంలో అయినా గాని పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, నిబంధనలకు వక్రభాష్యం, చట్టాల నిర్వీర్యం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ విషయంలో సంపన్నులు కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందుతారు. మరి సామాన్యుల పరిస్థితి ఏమిటి? వారికోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం తరపున ఉచిత న్యాయసలహా, న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఇప్పుడు న్యాయ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న లోక్ అదాలత్‌లు మాదిరి కాకుండా అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం అంశాలలో న్యాయ పోరాటానికి అయ్యేఖర్చు మొత్తం ప్రభుత్వం లేక కారకుడైన సంబంధిత పబ్లిక్ సర్వెంట్ భరించేలా అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని వినియోగదారుల సంఘాలు, అసంఘటిత కార్మికులు విన్నవించారు. ఆ మేరకు వారి విన్నపాలు కూటమి నాయకులు ఏమేరకు పరిశీలించారో తెలియాల్సి ఉంది. కాగా ప్రజా సమస్యలు ఏవైనా అవి ఉమ్మడి సమస్యలుగాని లేక వ్యక్తిగత సమస్యలు కాని పెద్ద మొత్తం డబ్బుకి సంబంధించిన అంశాలైతే సహజంగా కాలయాపన జరుగుతుంది. అది ఏ ఒక్క అధికారో తీసుకునే నిర్ణయం కాదు. ఇక ప్రభుత్వ వాణిజ్యపరమైన సేవలతో గాని, లేక పరిపాలన పరమైన కార్యక్రమాలతోగాని అదీకాక పౌరులకు ఇరుగు పొరుగుతో ఎదురయ్యే సమస్యలు గాని పరిష్కారానికి అధికార, అనధికారులతో లోగడ20 సంవత్సరాల క్రితం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సలహాసంఘాలు, మానిటరింగు కమిటీలుండేవి. అవి ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎక్కడికక్కడ నెలకొక పర్యాయం సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేసేవి. దాంతో చిన్న చిన్న సమస్యలకి అక్కడ పరిష్కారం లభించేవి. ఆ కమిటీలలో స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, రాజకీయపార్టీల ప్రతినిధులు సభ్యులుగా ఉండేవారు. అప్పుడు ఆయా రంగాలలో మంచి ప్రావీణ్యం ఉన్నవారికి అనధికార సభ్యులుగా ప్రాధాన్యం ఇచ్చేవారు. అందువలన అప్పట్లో సలహా కమిటీలు సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఖర్చు లేని మంచి వేదికలుగా కొనసాగాయి. ఇప్పటికి అనేకప్రభుత్వ శాఖలలో, వార్డు, గ్రామ సచివాలయాలలో ప్రతిసోమవారం ఫిర్యాదుల స్వీకరణ జరుగుతున్నాగాని అవి మొక్కుబడి తంతుగానే కొనసాగుతున్నాయి. బాధితులు అందచేసినఫిర్యాదులు అధికారులకు పంపటం వారు వంకర ఆలోచనలతో ఇచ్చిన టక్కరి సమాధానం బాధితులకు అందచేయడం జరుగుతోంది. ఒకరకంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ చేసేపని వీళ్లు చేస్తున్నారు. ఈ మాత్రం సంబరానికి గంటల తరబడి క్యూలో నుంచొని కీళ్లవాతం రోగం కొనితెచ్చుకునే బదులు వినతి పత్రం పోస్టులో పంపడం మంచిది. ఆఖరికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫిర్యాదుల విభాగానికి పంపిన ఫిర్యాదులకు ఆరితేరిన కొందరు అధికారులు ఏదోఒక సమాధానం పంపి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజాఫిర్యాదులపై లేక సమస్యలపై అధికారుల నుండి అందిన సమాధానం ఫిర్యాదు రెండూ పరిశీలిస్తే సందేహ నివృత్తి చేసుకుని అవసరమైతే ఇరువురిని పిలిపించి విచారణ జరిపి తగు ఆదేశాలు జారీ చేస్తే కొంతవరకు బాధితులకు న్యాయం జరుగుతుంది. కాని అంత తీరిక, ఓపిక వారికి ఉండొద్దు. అది సాధ్యం కూడా కాదు. ఏదైనా ఒక సమస్యపై ఏ పౌరుడు అయినా మంత్రి దాకా వెళ్లారు అంటే అధికారి తప్పు ఉంటే శాఖా పరమైన చర్యలో లేక తీవ్రతని బట్టి ప్రాసిక్యూషన్ చర్యలు సైతం ఉండాలి. ఆ పరిస్థితి ఏర్పడితే ఏ జిల్లా అధికారి వద్ద లేక మంత్రి వద్ద క్యూలైను కాదుకదా ఏ ఒక్కరు సంప్రదించరు. అది సుపరిపాలనకి అర్థం. మంత్రుల వద్ద గుంపులుగా బాధితులు బారులు తీరుతున్నారంటే పరిపాలనాపరంగా ఏదో పెద్దలోపం జరుగుతోందని, అనర్థకరమైన దుస్థితి దాపురించిందని అర్థం. వెంటనే ఈ లోపాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

## రిజర్వేషన్లు, వర్గీకరణలకు కారణం నిరుద్యోగమే!

జోస్యుల వేణుగోపాల్


ఒకనాడు అస్పృశ్యత, వెనుకబడిన తనానికి గురికాబడ్డ కొన్ని నిమ్నజాతులు, మైనారిటీలు కూడా మన వ్యవస్థల్లో భాగం కావాలనే నాటి పాలకుల ఆలోచనలకు అనుగుణంగా రూపొందించబడిన రాజ్యాంగం కూడా వారికి కొంత కాలం రిజర్వేషన్ అమలు చేస్తే సరిపోతుందని నిర్దేశించింది. కానీ స్వాతంత్ర్యం తర్వాత కూడా కార్యాచరణ సరిగా లేక ఆర్థిక పరిపుష్టితో నిలదొక్కుకోలేని భారతదేశంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికి ఆ కంపెనీల గొంతెమ్మ కోరికలకు అనుగుణంగా అనేక వసతుల కల్పనతోపాటు, ఉద్యోగాలు కూడా ప్రైవేట్‌పరమై క్రమేణా ప్రభుత్వ భాగస్వామ్యం కోల్పోతున్నందువల్ల నిరుద్యోగ సమస్య రెండింతలై రిజర్వేషన్ల కోసం ఎగబాటు ఎక్కువై రిజర్వేషన్లు పొందే కులాలు, ఉపకులాల మధ్యే పర్సెంటేజీల వివాదంతో ఎక్కువ తక్కువలంటూ విభేదాలు వచ్చి కోర్టుల దాకా వెళ్లి కాలయాపన జరగడం చందమామ పుస్తకంలో బేతాళుని కథే. నాడు ఆ కులాల మధ్య వర్గీకరణ అవసరం లేదని చెప్పిన సుప్రీం కోర్టు నేడు వర్గీకరణ పది శాతం పెంచుకుని రాష్ట్రాలు చేసుకోవచ్చుని తీర్పుచెప్పే నాటికి ఆనాటి యువకులైన నిరుద్యోగులు నేడు వృద్ధాప్య పింఛను కోసం ఎదురు చూస్తున్న దయనీయమైన స్థితి. నేడు ఈ తీర్పును కూడా చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. విద్య, వైద్యం, పరిశ్రమలు ఉద్యోగ కల్పన మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టనంతకాలం ఈ రావణ రగులుతూనే ఉంటుంది. మనదేశంలో టెక్నాలజీని అందిపుచ్చుకుని, వర్షపాతం, ప్రాజెక్టులు, పంటలు, పరిశ్రమలు, డబుల్ ఇంజన్ల సర్కారుల వల్ల కొన్ని రాష్ట్రాల ఉద్యోగ కల్పనలో ఉన్న తేడాలవల్ల ఈ సమస్య రాష్ట్రానికొక రకంగా, ప్రాంతానికొక రకంగా ఉంది. తెలుగుతో పాటు ఇంగ్లీషు మీడియం బాగా అమలైన చోట విద్యార్థులు ఉన్నత చదు వులు చదివి మెరిట్ కోటాలో ఉద్యోగాలు పొందుతూ కుల పరమైన రిజర్వేషన్ల ప్రక్రియను అధిగమిస్తున్నారు. కుంభ కోణాలకు అవకాశం లేని స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌తో ఈ పరిస్థితి దేశమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో తీసుకురాగలిగితే ఏ కులం వారైనా రిజర్వేషన్లకోసం ఎగబడరు. నిరక్షరాస్యత, నిరుద్యోగం కవలపిల్లల్లా పెరిగి విస్తరించి స్వాతంత్ర్య సమర యోధుల కోటాలు కూడా తగ్గించాల ని పట్టుబడి ప్రజలు ప్రభుత్వాన్నే కూల్చివేసిన బంగ్లాదేశ్ ఉదంతం, స్వయాన ఆ దేశ ప్రధానికే మనదేశం ఆశ్రయమి వ్వాల్సి రావడం మన కళ్లముందు కదలాడుతున్నవిషయం. విభజించబడ్డ రాష్ట్రాల్లో ఉద్యోగులను రిలీవ్‌చేయడానికి, విభజన ఆస్తులను పంచుకోవడానికి అధికారమే పరమావధిగా రాజకీయ ఎజెండాల ప్రకారమే సంవత్సరాల కాలం నెట్టుకువస్తున్న ప్రభుత్వాలు సమర్థత లేక సమస్యల కాలయాపన కోసం కోర్టుల కెక్కిస్తున్నట్లుగా ప్రజలు భావిస్తు న్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, తెలంగాణ సింగరేణి బొగ్గుగనులు లాంటివాటినిప్రైవేట్‌పరం చేసే ఆలోచన వస్తేరిజర్వేషన్ కోటా వాళ్లు కూడా ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయి సమస్య మరింత జటిలమవుతుంది. ఈ పరిస్థితి తో బిసిలు, ఎస్సిలు, ఎస్టీలు వాటి ఉపకులాలే వర్గీకరణలు, రిజర్వేషన్లచుట్టూ పరిభ్రమిస్తుంటే ఏ రిజర్వేషన్లలోనూ అవకాశంలేక ఆర్థికంగా బాగా వెనుకబడిఉన్నా కేవలం మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు సంపాదించుకోవాల్సిన కొన్ని ఉన్నత కులాలను పట్టించుకునే పరిస్థితే లేదు. ఇక ఈ సమస్యల మధ్యలో మతపరమైన రిజర్వేషన్లు, వాటిపై విభేదాలు కోకొల్లలు. ఈ దేశ పౌరుడైన ప్రతివ్యక్తి శక్తి సామర్థ్యాలను, ప్రాథమిక ఆకాంక్షలను, తనను తాను ఉన్నతంగా ఆవిష్కరించుకోవాలనే ఆశయాన్ని ఆర్థికంగా ఎదగాలనే పరిస్థితిని, ఏకులంతోనో, మతంతోనే రిజర్వేషన్లతోనో పరిష్క రించలేమనేది నిర్వివాదమైన అంశం. అధికారంలో ఉన్ననాయకులు ప్రజలనిశాసించకుండా ప్రజల శ్వాసలో భాగ మైతే సమస్యలుండవు. ఉపాధికల్పన మరచి అధికారం కోసం ప్రలోభాల పర్వంతో ఉచిత పంపకాలపై దృష్టిపెట్టనంతకాలం ఈ రిజర్వేషన్ల ప్రక్రియకు అంతముండదు. కులాల మధ్య అగ్గి రాజేసి శాశ్వతంగా అధికారంలో ఉండాలనుకునే దానికంటే పూర్తిస్థాయిలో ప్రతిక్షణం ప్రజా సమస్యలపైనస్పందించే గుణముంటే కొంతకాలానికి మాకివి కావాలని అడిగే ప్రజలుండరు. ఉద్యమాలుండవు. ●

## ఉచిత విద్య, వైద్యంతోనే దేశాభివృద్ధి



మేకిరి దామోదర్

మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్య పాలనలో నేడు అభివృద్ధి జరిగిందనే మాట ఏ మేరకు నిజమో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనేది కూడా అంతే వాస్తవం. మన తరువాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకుపోతున్నాయి. మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రధాన అంగాలైన చట్టసభలు, కార్యనిర్వహాక వర్గం, న్యాయశాఖ, మీడియా స్వేచ్ఛ ఇవి నిరంతరం ప్రజా శ్రేయస్సునే కాంక్షించాల్సి ఉంది. అంతేకాదు రాజ్యాంగ బద్ధమైన పాలన అందించాల్సి ఉంది. ఆ మేరకు జరుగుతుందా అంటే లేదనేది మేధావుల, నిపుణుల భావన. మనదేశంలో బహుళ పార్టీల పాలనా విధానంలో అధికారం చేజిక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోకుండా శక్తికిమించిన, ఆచరణ యోగ్యంకాని హామీల వల విసురుతున్నాయి. అధికారంలోకి వచ్చాక వాటిలో కొన్నింటిని కూడా అమలు చేయలేకపోతున్నారు. దీనివలన ప్రభుత్వాలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. మన దేశంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు చేసే వ్యయంపై విశ్వసనీయత చాలా తక్కువగా ఉంటుంది. పౌరుల అభివృద్ధిలో భాగంగా అమలు చేసే పథకాలు క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరని కారణంగా జాతి సంపద పక్కదారి పట్టడంతో ఇటు లబ్దిదారులకు, అటు జాతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దేశ సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద కేంద్రీకృతమవుతుంది. మనదేశ ఆర్థిక కార్యకలాపాలలో పరిపాలనలో పారదర్శకత, మానవీయతలేమి, హామీల అమలులో వైఫల్యాలు, విద్య, వైద్యరంగాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే విధంగా కొన్ని విషయాల్లో మెరుగ్గానే ఉందనేది కూడా కాదనలేని నిజం. కానీ చేసింది పిసరంత చేయాల్సింది కొండంత అన్నట్టుగా ఉంది. మనదేశ ఫెడరల్ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ చాలా ముఖ్యం. దీనికి భంగం కలిగితే దేశంలో ప్రాంతీయ ఉద్యమాలకు దారితీస్తుంది. పౌర సేవలన్నీ స్థానిక ప్రభుత్వాలకు అప్పగించడం వల్ల ఫెడరల్ వ్యవస్థ పటిష్టంగా తయారవుతుంది. ఉద్యోగుల్లోకూడా జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రపంచంలో అధికారాలను ఎక్కువగా కేంద్రీకృతం చేసిన దేశాల్లో ఇండియాఒకటి. ప్రభుత్వాలు సమర్థంగా పనిచేస్తే దానివల్ల భారతీయులందరూ ప్రయోజనం పొందు



తారు. పౌర సేవలో ప్రభుత్వాలు బలహీనంగా ఉండటం దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారింది. అలాగే భారతదేశం ఒకవైపు వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్తున్నా, ఇంకో వైపు నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతల సమస్య తీవ్రంగా వెంటాడుతుంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన జనాభా మెరుగైన జీవనం గడుపుతున్నారు. మరో50 శాతం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే వారికి ప్రభుత్వాలసాయం అవసరం అవుతుంది. ఈకారణం చూపుతూ దేశ రాజకీయాలు సంక్షేమ కార్యక్రమాల చుట్టూ తిరుగుతున్నాయి. ఏపార్టీ ఎన్ని ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రకటిస్తుందా! అనిచూసే పరిస్థితి నెలకొనిఉంది. ఇది ఓటు బ్యాంకుగా మారడమే దురదృష్టకరం. ఇది రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారింది. సరళీకరణ తర్వాత పెట్టుబడి సామర్థ్యం, విద్య ఉన్నవారిలో అభివృద్ధి పెరిగింది. అయితే వృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్న వారికి సరైన జీవితం ఇవ్వాలి. ఇది వారి పురోగతికి దేశ పురోగతికి ఉపయోగపడుతుంది. ఇది జరగాలంటే మంచి విద్య, ఆరోగ్యం లాంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందేలా చూడవలసి ఉంది. మరోవైపు సంక్షేమ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం నాణ్యమైన ఉద్యోగాలు కల్పించలేకపోవడం జరుగుతుంది. విద్య, వైద్యం, పౌష్టికాహార లోపం, ప్రజాభద్రత, న్యాయం, సామాజిక రక్షణ, ఉద్యోగుల నైపుణ్యం లాంటి అనేకసమస్యలు ఎదుర్కొంటుంది. మనదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ప్రధానమైన విద్య, వైద్యం, ప్రజాభద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విద్యకు యేటా జిడిపిలో సుమారు మూడుశాతం వరకుఖర్చు చేస్తున్నాయి. ప్రథమ్‌సర్వే లాంటివి రెండు దశాబ్దాలుగా చెప్తున్నది ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో ఐదోతరగతి పూర్తిచేసిన వారిలో సగంమంది పిల్లలు రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేకపోతున్నారు. దీన్ని అధిగమించేలా ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయ, వృత్తివిద్యల వరకు అన్నిస్థాయిల్లోనాణ్యత, నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంచాల్సి ఉంది. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం వల్ల విద్యార్థుల్లో లెర్నింగ్ స్కిల్ మెరుగుపడదు. టీచర్ల పనితీరు ఆధారంగా మూడు నుంచి ఐదు శాతం అదనపు చెల్లింపుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి షరతులు లేకుండా జీతాలు పెంచడం కంటే. ఇలాచేయడం చాలామంచిది. అలాగే బాల్యం నుండే పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లల సంఖ్య మరే దేశంతో పోల్చినా భారతదేశంలో ఎక్కువగానేఉంది. మరోపక్కప్రభుత్వ ఆస్పత్రిలో తగినంతమంది సిబ్బందిలేరు. సిబ్బంది తరుచు గైర్హాజరుతో 70శాతంప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారి అత్తెసరు సంపద ఆవిరైపో తుంది. నాణ్యమైన సౌకర్యాలతో విద్య, వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందరికీ అందించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక పురోభివృద్ధిలో పాలు పంచుకుంటారు. ప్రభుత్వ నిర్వహణ పరంగా పారదర్శకత, విశ్వసనీయత ప్రజాప్రయోజనాలేసత్య నిష్టగా అన్నిస్థాయిలోనూ మార్పుజరగాలి. రాష్ట్రాలు కేంద్రం ఈ విషయంలో ఉమ్మడి నిర్ణయాలతో ముందుకుసాగాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 11:04 AM Page 1



# విజయవాడ వార్త

## రాజీవ్‌గాంధీ పార్క్‌ను సుందరంగా మార్చేందుకు చర్యలు తీసుకోండి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడకార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం రాజీవ్‌గాంధీ పార్క్ నిర్వహణ సక్రమంగా జరుగుతూ ఉండాలని, మరింత సుందరంగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం ఆయన రాజీవ్‌గాంధీ పార్క్‌ను పర్యటించి పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. పార్క్‌లో ఫౌంటెన్లు పనిచేయకపోవడం గమనించి, ఇంజనీరింగ్ సిబ్బంది వెంటనే ఫౌండెన్‌ని మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లను సత్వరమే పూర్తి చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. శని, ఆది వారాల్లో ప్రజలు అసౌకర్యం కల్గకుండా ఉండేందుకు ఎంట్రెన్స్ గేటు వద్ద ఈ పాస్ మిషన్ పెట్టి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రవేశాన్ని కల్పించాలనిఽ అధికారులను ఆదేశించారు. రాజీవ్‌గాంధీ పార్క్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో అధికారులు రావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కమీషనర్‌తో పాటు ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి ఆదేశాలిస్తున్న కమీషనర్ ధ్యానచంద్ర

## సిద్ధార్థ సహాయ ఉపకారవేతనాల పంపిణీ

**పెనమలూరు ఆగస్టు 19 ప్రభాతవార్త :** స్కాలర్‌షిప్‌లతో చదువును పూర్తి చేసి ఉన్నతస్థానం అధిరోహించి మీరు మరికొంత మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్స్‌లర్ కె.వి.చౌదరి అన్నారు. కానూరు సిద్ధార్థ ఇంజనీరింగు కళాశాలలో సోమవారం పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ సహాయ స్కాలర్‌షిప్‌లను అందజేసారు. ఒక్కొక్కరికి 15వేలు చొప్పున 135 మంది విద్యార్థులకు 20లక్షల25వేల రూపాయల చెక్కులను అందజేసామని పూర్వవిద్యార్థుల అసోసియేషన్ సెక్రటరీ జానకిరామ్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు, సిద్ధార్థ సెక్రెటరీ పాలడుగు లక్ష్మణరావు, ప్రిన్సిపల్ ఏ.వి.రత్నప్రసాద్, అసోసియేషన్ ప్రెసిడెంటు పి.రవికుమార్, కోఆర్డినేటర్ ఎన్.రవికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడి మృతి

వీరులపాడు ఆగస్టు 19 ప్రభాతవార్త: సోమవారం కురిసిన వర్షానికి దొడ్డ దేవరపాడు గ్రామంలో పిడుగు పడటంతో ఓ యువకుడు మృతి చెందాడు సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన చింతిరాల వెంకటరమణ వయసు 17 సంవత్సరాలు పొలం పనులకు వెళ్లగా అకస్మాత్తుగా కురిసిన వర్షంతో పాటుగా పిడుగు పడటంతో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందాడు.



## వత్సవాయి లో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట

**వత్సవాయి ఆగస్టు 18 ప్రభాతవార్త:** వత్సవాయి గ్రామంలో మఠం శివాలయం నందు, శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నందు ధ్వజస్తం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు శివాలయం ఆలయ ధర్మకర్త మల్లెంపాటి వెంకటేశ్వర్లు, ధ్వజస్తంభ దాత, కనగాల రమేష్, వైఎస్ రెడ్డి పెద్దిరామరావు, తునికిపాటి రత్నాచారి, తునికి పాటి అమరాచారి కట్టా వేణు, తదితరులు పాల్గొన్నారు.

## వత్సవాయి మండల ఎస్ఐ గా ఉమామహేశ్వరరావు

వత్సవాయి ఆగస్టు 19 ప్రభాతవార్త: వత్సవాయి మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పిక్కి ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతులను కట్టుదిట్టంగా పర్యవేక్షించుకున్నట్లు తెలిపారు.



## చందర్లపాడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మొర్లదుర్గా మాహేశ్వరరావు

**చందర్లపాడు ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా సాధారణ బదిలీల్లో భాగంగా చందర్లపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మొర్ల దుర్గామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి కోరారు. మహిళా సమస్యలు పై ప్రత్యేక దృష్టి సారిస్తాం అని తెలిపారు. అంతే కాకుండా మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను కలవచ్చునని ఆయన తెలిపారు. ఎటువంటి అసాంఘిక సంఘటనలు కార్యకలాపాలు జరిగిన, వాటిని ప్రోత్సహించినారు ఎవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతమైన జీవితం సాగించాలని ఘర్షణలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.

## 23న గ్రామ సభలు

ఎ కొండూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రజలకు ఉపాధి కల్పించే నిమిత్తం గ్రామ సభల ద్వారా పనులు గుర్తించి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు ఈ నెల 23న ఉదయం 11 గంటలకు ఎ కొండూరులో, మధ్యాహ్నం 2 గంటలకు ఎ కొండూరు తండా, 3 గంటలకు మత్తియా తండా, ఉదయం చీమలపాడు, మధ్యాహ్నం పెద్ద తండా, ఉదయం గొల్లమందల, మధ్యాహ్నం గొల్లమందల తండా, ఉదయం కంభంపాడు, మధ్యాహ్నం కోడూరు, మధ్యాహ్నం మారేపల్లి, ఉదయం కృష్ణారావుపాలెం, మధ్యాహ్నం కేశతండా, ఉదయం కుమ్మరికుంట్ల, మధ్యాహ్నం మాధవరం, ఉదయం పోలిశెట్టిపాడు, మధ్యాహ్నం గోపాలపురం, ఉదయం రామచంద్రాపురం, రేపూడి, మధ్యాహ్నం రేపూడి తండా, ఉదయం 11 గం॥ వల్లంపట్ల మధ్యాహ్నం 2 గంటలకు జీళ్లకుంట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో కెఎస్ రవికాంత్ తెలిపారు. గ్రామ సభ నిర్వాహణ అధికారులుగా ఎస్ మాణిక్యాలరావు, డి.రాకేష్, బి.గోపికృష్ణ, బి.నాగేంద్ర కుమార్, ఆర్.నరసింహారావు, ఎస్.రసూల్, ఎ.ఉపేంద్ర, బి.కృష్ణనాయక్, జి.అంబేద్కర్, ఎం.నాగబాబు, ఆర్ వెంకటేశ్వర్లురావు, డి.క్రాంతికుమార్‌లు వ్యవహరిస్తారని ఎంపిడివో రవికాంత్ తెలిపారు.

## ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు : బాపట్ల ఎస్పీ

### సూర్యలంక సముద్రతీరంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళ - మహిళ ప్రాణాలు కాపాడిన గజ ఈతగాళ్ళు

**బావట్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని జిల్లా ఎస్పీ తూషార్ డూడి తెలిపారు. బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘట న సోమవారం చోటుచేసుకుంది. ఈ మేరకు మహిళను మెరైన్ సిబ్బంది, గత ఈతగాళ్ళు మహిళ ప్రాణాలను కాపాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వలన ప్రేమతో పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తీరని సోకం కలుగుతుందన్నారు. సరైన పద్ధతిలో ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం తప్పనిసరిగా ఉంటుందన్నారు. ఎటువంటి సమస్యనైన ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కుటుంబ కలహాలు సంసార జీవితాలు ఉంటాయని ఆ సమస్యలను తల్లి దండ్రులు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించు కోవాలని లేదా పోలీసు శాఖను ఆశ్రయిస్తే సమస్య పరిష్కారానికి తగు చర్యతీసుకోవటం జరుగు తుందన్నారు. విజయవాడ ఇబ్రహీం పట్నంకు చెందిన 25సంవత్సరాల వయస్సు గలిగిన చందోలు లక్ష్మి అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో బాపట్ల సూర్యలంక సముద్ర తీరంకు వచ్చి ఆత్మహత్యకు యత్నించిందన్నారు. ఆత్మ హత్య చేసుకోవాలనే ఉద్దేశంతో సముద్రంలో ఎక్కువ లోతుకు ఒంటరిగా వెళుతుండడంతో అది గమనించిన అవుట్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది హ్యాండ్ మైక్ ద్వారా హెచ్చరిస్తున్న పట్టించుకోకుండా సముద్రం లోపలికి వెళుతుండడంతో అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది మెరైన్ పోలీస్‌లు, గజ ఈతగాళ్ళు సముద్రంలోకి వెళ్ళి మహిళను కాపాడి ఒడ్డుకు చేర్చారని ఆయన తెలిపారు. సముద్రతీరంలో వివాహిత మహిళ ఆత్మ హత్యకు యత్నించిన ఘటన గురించి తెలుసుకున్న బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ కె గంగాధరరావు జిల్లా ఎస్పీ ఆదేశాలతో వెంటనే సూర్యలంకకు చేరుకొని మహిళ గురించి వివరాలను తెలుసు కున్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో నివాస ముండే మహిళ తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమం గా వారికి అప్పగించారు. త్వరితగతిన స్పందించి సమయస్ఫూర్తిగా వ్యవహరించి మహిళ ప్రాణాలను రక్షించిన మెరైన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్‌లు సోమేశ్వరరావు, పున్నయ్య, హోంగార్డు పి రమేష్, ఇబ్రహీంబేగ్, నాగరాజు, నాయుడు శ్రీను, నరసింహామూర్తి, గత ఈతగాళ్ళు ను బాపట్ల రూరల్ సిఐని ఎస్పీ అభినందించారు. అప్రమత్తంగా వ్యవహరించి తమ కుమార్తె ప్రాణాలను కాపాడిన జిల్లా పోలీషన యంత్రాంగానికి, యాత్రికుల రక్షణ కోసం సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ట భద్రత చర్యలు తీసుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం, గజ ఈతగాళ్ళు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా తీర్చిదిద్దిన జిల్లా ఎస్పీకి మహిళ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన వైకాపా నాయకులు

కంచికచర్ల ఆగస్టు 19 ప్రభాతవార్త: కంచికచర్ల మండల పరిధిలోని కునికినపాడు గ్రామ సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ మరి కొందరు నాయకులు సోమవారం జనసేన పార్టీ లో చేరారు. నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్ళపల్లి రమాదేవి సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ మిగతా నాయకులను జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల అధ్యక్షులు నాయిని సతీష్ జనసైనికులు పాల్గొన్నారు.



## పరిష్కార వేదికకు 18 పిర్యాదులు : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సోమవారం 18 ఫిర్యాదులను అందుకున్నట్లు మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం ఆయన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును శాఖాధిపతులు స్వయంగా ఫీల్డ్‌కు వెళ్ళి సమస్యను పరిష్కరిస్తున్నారని, ప్రి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేస్తున్నామని, సంతృప్తికరమైన పరిష్కారం ఇచ్చిన తర్వాతే ఆ ఫిర్యాదులను క్లోజ్ చేస్తున్నామన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అనధికార ఆక్రమణలు, వాటర్ పైప్‌లైన్ మరమ్మత్తులు, అనధికార పార్కింగ్ పీజు వసూలు, ట్రాఫిక్ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు, బారగకేట్లు, ట్రాఫిక్ ఇండికేటర్ల ఏర్పాటు, ఓపెన్ డ్రైన్, సెల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం, వీధి దీపాల సమస్య, వీధి కుక్కల సమస్య, మంచినీటి మరమ్మత్తుల కోసం తవ్విన రోడ్లును పూడ్చటం, అనధికార కట్టడాలు, ఖాళీ స్థలంపై పన్ను వంటి సమస్యలపై ఫిర్యాదులను అందుకుని సత్వరంగా సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం అందిన ఫిర్యాదులలో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి-9, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి నాలుగు, పన్ను సంబంధించినవి రెండు, ప్రజారోగ్యం, ఎస్టేట్ విభాగం, వెటర్నరీ విభాగానికి సంబంధించి ఒక ఫిర్యాదును ఆయన అందుకున్నారు. ఈ వేదికలో ఆయనతో పాటు అడిషనల్ కమీషనం (జనరల్)డాక్టర్ ఏ.మహేష్, అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జ్ శ్రీరామచంద్రమూర్తి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ పి.రత్నావళి, అమృత్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖరరెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమీషనర్ ధ్యానచంద్ర

## ఆర్డీఓకు రాఖీ కట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**నందిగామ ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు నందిగామ ఆర్డీవో రవీంద్రరావు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ ఎమ్మార్వోకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు పోలీస్ సిబ్బంది వారికి ఎస్ఎఫ్ఐ విద్యార్థులు రాఖీ కట్టి కులమతాలకు



అతీతంగా ఈరోజు సోదరి భావం తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే దేశంలో రాష్ట్రంలో అనేక మహిళలపై దాడులు జరుగుతున్న అనేక చట్టాలు ఉన్నా కూడా నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా గర్ల్స్ కన్వీనర్‌షేక్ జాహిద, ఐషా, రేష్మ నాయకులు వరలక్ష్మి, తులసి, ఇందు, షేక్ హుసేన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 23న శ్రీ సత్యమ్మ అమ్మవారికి వేదోక్తంగా పుష్పయాగం

**నందిగామ ఆగస్టు 19 ప్రభాతవార్త:** నందిగామ మండల పరిదిలోని అంబారుపేట గ్రామంలో భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి స్వయంభు శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 23 వ తేదీ శుక్రవారం శ్రీ సత్యమ్మ అవ్మవారికి వేదొక్తంగా పుష్పయాగం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య సోమవారం ఒక ప్రకటన ద్వారా మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో మహాగణపతి మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి చండీ సహిత రుద్ర యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు ఈవో సీతారామయ్య తెలిపారు. అమ్మవారి పుష్పయాగ కార్యక్రమములో భక్తులు చామంతులు గులాబీలు మల్లెలు విరజాజులు పూలదండలు పూలను అందజేసి భక్తులు 23 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆలయం వద్ద ఈవో కార్యాలయంలో అందజేయాలని ఈవో పేర్కొన్నారు. దేశ శ్రేయస్సు ను కాంక్షిస్తూ జరిగే ఈ మహా పుష్పవ యాగం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈవో సీతారామయ్య భక్తులతో పాటు అంబారుపేట ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగినది.



## సురక్షిత పెట్టుబడికి మార్గం బిల్డింగ్‌బ్లాక్స్

**గుంటూరు, ఆగస్టు 19, ప్రభాత'వార్త' :** రియల్‌ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టేవారికి సురక్షిత మార్గంగా రియల్‌ఎస్టేట్ రంగంలో ప్రసిద్దిపొందిన బిల్డింగ్‌బ్లాక్స్ నిలుస్తుందని సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. బిజినెస్ మింట్, నేషన్ వైడ్ అవార్డుల ద్వారా గుర్తింపు పొందిన తమ సంస్థ ఆంధ్ర రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు ఇటీవల అవుట్‌లుక్ బిజినెస్ స్పాట్‌లైట్ రియాల్టి అవార్డు ను సినీనటి శృతిహాసన్ చేతుల మీదుగా బిబిజి ఫౌండర్ మల్లిఖార్జున రెడ్డి అందుకున్నారన్నారు.

## బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచిన ఫోటోగ్రఫీ విద్యార్థి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో డిప్లొమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సు అభ్యసిస్తున్న బి.లోహిత్ కుమార్ బ్యాడ్మింటన్‌లో విజేతగా నిలిచారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ



సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసిఎస్ఐ) అమరావతి గుంటూరు చాప్టర్ గుంటూరులో నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పురుషుల సింగిల్స్ విభాగంలో లోహిత్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఏఎన్‌యు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత, ఫోటోగ్రఫీ అధ్యాపకులు టి.శ్రీనివాసరెడ్డి, తదితరులు లోహిత్‌కుమార్‌ను అభినందించి భవిష్యత్తులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## దోమల నియంత్రణకు తరచూ ఆయిల్ స్ప్రే చేయండి : కమీషనర్

**విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** దోమల వల్ల కలిగే వ్యాధులను నియంత్రించేందుకు దోమల నియంత్రణ ఎంతో ముఖ్యమైందని తరచూ ఎంఎల్ ఆయిల్‌ను స్ప్రే చేయాలని సిబ్బందిని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం ఆయన తన పర్యటనలో భాగంగా సర్కిల్-3 పరిధి లోని ఎన్టీఆర్ సర్కిల్, కనకదుర్గ నగర్, గుణదల వద్ద ఉన్న మేజర్ ఔట్‌పాల్ డ్రైన్లను, సర్కిల్-2 పరిధి లోని బుడమేరు కాలువ, సర్కిల్-1 పరిధి లోని గొల్లపాలెం గట్టు తదితర ప్రాంతాలను క్షేత్రస్థాయి లో పర్యటించారు. తొలుత ఆయన సర్కిల్-3 పరిధి లోని ఎన్టీఆర్ సర్కిల్, చకనకదుర్గ నగర్‌లను పర్యటించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఐలా కార్పొరేషన్ సమన్వయం తో నగరపాలక సంస్థ హద్దుల్లో కూడ పారిశుధ్య నిర్వహణ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. కనకదుర్గ నగర్‌లోని డ్రైన్లలో సిల్ట్‌లను తరచుగా తీస్తూ, దోమల నివారణకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్‌ను స్ప్రే చేయాలని ఆదేశించారు. అనంతరం బుడ మేరు కాలువ వద్ద డ్రైన్ల ద్వారా జరుగుతున్న యం.ఎల్ ఆయిల్ స్ప్రే విధానాన్ని పరిశీలించారు. ప్రజలకు దోమల వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తరచూ ఎమెల్ ఆయిల్‌ను స్ప్రే చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గొల్లపాలెం గట్టు వద్ద జరుగుతున్న ప్రతి ఇంటికి కుళాయి నీటి సర్వేను పరిశీలించారు. సర్వేలో సెక్రటరీలు చేస్తున్న సర్వే విధానం సరిగ్గా చేస్తున్నారా లేదా అని ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి.రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఏఎన్‌యులో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త : ఫోటోగ్రఫీ అనేది ఒక శాస్త్రమని దాన్ని గుర్తించి నేడు ప్రత్యేకకోర్సుగా తీసుకురావడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలోని డిప్లొమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సు ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 185వ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ టి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఫోటోలు తీయడం ఒక ఎత్తైతే దాన్ని ప్రింట్ చేయడం సవాలుతో కూడుకున్న పనిగా ఉండేదన్నారు. నేడు సాంకేతికత విస్తృతంగా అభివృద్ధి చెందిన తరుణంలో ఒక్క నిమిషంలోనే మనం తీసిన ఫోటో ప్రింట్‌రూపంలో రావడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ వచ్చాక ఫోటోగ్రఫీ లో విస్తృతమైన అభిరుచులు వెలుగులోనికి వచ్చాయన్నారు. అయితే దీనివల్ల ఒరిజినల్ ఫోటో సూడియోలు నడుపుతున్న వారు కొంతమేర ఇబ్బందుల్లోకి వెళ్ళినట్లు పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ అంటే సమాజం లోని సంఘటనల గుర్తింపుకు ఒక అస్త్రంగా పని చేస్తుందన్నారు. ఒక ఫోటో సమాజాన్ని కదిలించేది గా ఉంటుందని, అలాగే మానవత్వాన్ని చాటేదిగా నిలుస్తుందన్నారు. కొన్ని కొన్ని ఫోటోలు విప్లవానికి కూడా దారితీస్తాయని పేర్కొన్నారు. నేడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ఫోటోగ్రాఫర్లు ప్రపంచస్థాయి ఫోటోగ్రాఫర్లుగా నిలుస్తున్నారన డంలో సందేహం లేదన్నారు. వారిని మనం కూడా గుర్తించాలని, గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాజకీయ నాయకులు ఎక్కువగా ఆయా రంగంలో మనగలుగుతున్నారంటే విజయాలు పొందగలుగుతున్నారంటే అది ఫోటోగ్రఫీకి చెల్లుతుందన్నారు. ఎందుకంటే ప్రతిరోజు మమ్ములను వివిధ పత్రికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళేది ఫోటోగ్రాఫర్లేనని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలోని జర్నలిజం విభాగానికి ఫోటోగ్రఫీ కోర్సు ఒక ఆణిముత్యం అని పేర్కొన్నారు. జర్నలిజానికి ఫోటో ఒక కీలకంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తంచేశారు. ఫోటోగ్రఫీ దినోత్సవాలు ఆయా ఫోటోగ్రఫీ అసోసియేషన్లు, ప్రభుత్వ సంస్థలు నిర్వహిస్తుంటాయని ఒక అకడమిక్ కార్యక్రమం గా దీన్ని నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి ఫోటోలను గుర్తుచేసుకున్నారు. ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ ఫోటో అనేది ప్రతిఒక్కరూ తీసుకునే అవకాశం నేడు వచ్చిందని, అయితే ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లతో పోల్చుకుంటే మనం ఎందులోనూ సరితూగలేమన్నారు. అందుకు వారు ఉపయోగించే టెక్నిక్స్, లెన్స్ ఎంతో ఉన్నతంగా, అభిరుచి గలవై ఉంటాయని పేర్కొన్నారు. ఒక్క ఫోటో ద్వారా కొన్ని వార్తలను క్రియేట్ చేయవచ్చున్నారు. ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. గౌరవాతిధిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ చదవలేని పుస్తకంగా రాయలేని కవితగా ఫోటోగ్రఫీ నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా నాలుగు పుస్తకాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం, ఫోటోగ్రఫీ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మధుబాబు, అధ్యాపకులు డాక్టర్ మాణిక్య రావు, ఫోటోగ్రఫీ కోర్సు అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ విజయభాస్కర్, పరిశోధకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.





## అటకెక్కిన రక్షిత మంచినీటి పథకం

### -పట్టించుకోని అధికారులు -తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**దుర్గి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ధర్మవరం రక్షిత మంచినీటి పథకం అటకెక్కింది. ధర్మవరం, ఓబులేశునిపల్లె, దుర్గి, కోలగొట్ల, కంచరకుంట, ముటుకూరు గ్రామాలకు త్రాగునీటిని అందించే ధర్మవరం మంచినీటి పథకం గత నెల రోజుల నుంచి త్రాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ జలాలు బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి ధర్మవరం రక్షిత మంచినీటి పథకానికి సరఫరా అవుతాయి. అక్కడ శుద్దియైన త్రాగునీరు ఆ గ్రామాలకు సరఫరా అవుతాయి. అయితే గత ఏడు సంవత్సరాల క్రితం త్రాగునీరు శుద్దయ్యే ఫిల్టరయ్యే ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్చకపోవటంతో నీరు శుద్దికాక మురుగునీరు సరఫరా అవుతుండటంతో ఆ నీటిని త్రాగిన ప్రజలు ఆనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆ నీరు త్రాగేందుకు సురక్షితంగా లేవని నీటి సరఫరాను అధికారులు నిలిపివేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలావుంటే గ్రామాలలో త్రాగునీటిని అందించే పైపులైన్లు కూడా పగిలిపోయి మురుగునీరు సరఫరాఅవుతున్నాయి. మూడు ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక నింపాలంటే రూ.45లక్షలు అవసరముంటుందని అంచనా వేశారు. అంత నిధులు సమకూరటం సాధ్యమయ్యే పని కాదని కనీసం పది రోజులలో ఒక ఫిల్టర్‌బెడ్ కన్న ఇసుకను మార్చి నీటి సరఫరాను అందిస్తామని చెప్పిన అధికారులు నెల రోజులైనా పట్టించుకోక పోవటంతో రక్షిత మంచినీరు పథకం ఇక లేనట్లేనని ప్రజలు చర్చించుకుం టున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫిల్టర్ బెడ్‌లలోని ఇసుకను మార్చి గ్రామాలలో పగిలిపోయిన పైపులైన్లను మరమ్మత్తులు చేసి రక్షిత మంచినీటిని అందించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్‌బెడ్‌లు

## మంత్రితో ఏఎన్‌యు రిజిస్ట్రార్ భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయ స్వామిని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం వర్సిటీలో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోపాల్గొనేందుకు వచ్చిన మంత్రిని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ తోపాటు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్, సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.రమణ, కలిశారు.



MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:32 AM Page 1



# భాదితుల అర్జీలను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

బాపట్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: బాధితుల నుంచి వచ్చిన అర్జీలను తక్షణమే నాణ్యతతో పరిష్కరించి మేలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిషార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌కు విన్నవించారు. మొత్తం 91అర్జీలు రెవెన్యూ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, సిపిడిసిఎల్, మార్కెటింగ్, పురపాలక శాఖ, ఎపి వక్ఫ్ బోర్డ్, నీటి పారుదల, గృహ


బాదితులనుంచి ఆర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ

నిర్మాణం, చేనేత, దేవాదాయ, పంచాయితీరాజ్, స్కూల్ ఎడ్యుకేషన్ మొదలగు శాఖలకు సంబంధించి నమోదు య్యాయి. కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో అలసత్వం చేయరాదని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అర్జీలు మీ పరిధిలో పరిష్కారం జరిగితే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఎందుకు వస్తారని కలెక్టర్ ప్రశ్నించారు. అర్జీదారుల సమస్యను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని తెలిపారు.

## అక్కచెల్లెమ్మల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, ఆగస్టు19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం రాఖీ పండగ సందర్భంగా తెలుగు మహిళలు, బ్రహ్మకుమారీలు, ద్వాక్రా మహిళలు ఎమ్మెల్యే జీ.వీకి రాఖీలు కట్టారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ సోదర, సోదరీమణుల మధ్య ఆప్యాయత, అనురాగంకు ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి మహిళల భద్రతకు, సాధికారతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.



## ఎయిమ్స్‌కు బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, ఆగస్టు 19 ప్రభాతవార్త: మాచర్ల పట్టణం నుంచి మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాలకు సోమవారం నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ వైద్యశాలను కేటాయించిందన్నారు. మంగళగిరి వద్ద టీడీపీ ప్రభుత్వం ఈ వైద్యశాలను నిర్మించిందన్నారు. పల్నాడు ప్రాంత ప్రజలు వైద్య సేవలకు అనుకూలంగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సహకారంతో మాచర్ల బస్టాండ్ నుంచి నేరుగా ఎయిమ్స్ వైద్యశాలకు బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో నామమాత్రపు ఫీజులతో మెరుగైన వైద్యం అందిస్తారన్నారు. పల్నాడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రెంటాల పిచ్చయ్య, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ప్రదాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, శాంతి, నేరేటి వీరాస్వామి, వజ్రం నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయానికి సిఎం, డిప్యూటీ సిఎం ఫోటోలు బహూకరణ

**సత్తెనపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణంలోని 19,20 వార్డుల సచివాలయాలకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఫోటోలను నాయకులు అందజేశారు. అదే విధంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చిత్రపటాలను బహూక రించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌటా శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లేశ్వరరావు, లోకేశ్వరరావు, జనసేన ఆయకులు, సన్నీ పాల్గొన్నారు.


చిత్రపటాలను అందిస్తున్న దృశ్యం

## పిఏసిఎస్ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీనివాసరావు

**సత్తెనపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ప్రాథమిక పరపతి సంఘాల ఉద్యోగుల యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షునిగా ఆరాధ్యుల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సత్తెనపల్లి ఫణిదం పిఏసిఎస్ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**నూజెండ్ల, ఆగస్టు19, ప్రభాతవార్త:** మూడేళ్ళుగా ఓ కలప వ్యాపారి బానిసలుగా బ్రతికిన ఆరు యానాది కుటుంబాలకు జరిగిన అన్యాయంపై



రాష్ట్ర యంత్రాంగంలో కదలిక వచ్చింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు వడితే శంకర్ నాయక్ మండలంలోని కమ్మవారిపాలెం యానాది కాలనీ సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించా రు. జరిగిన అన్యాయంపై తక్షణమే ఎట్రాసిటి కేసు నమోదు చేసి పోలీసుశాఖ విచారణ చేయాలని ఆదేశించారు. బాధితులకు కనీసం ఆధార్, రేషన్‌కార్డులు లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగినేని బాబు, రూరల్ సీఐ సుధాకర్‌బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వ ప్రతిష్టను ఒర్వలేక పోతున్న వైకాపా నాయకులు

### -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పట్టాలు ఎక్కిస్తున్న కూటమి ప్రభుత్వంపై పసలేని విమర్శలకు దిగటం, ప్రజలను గందరగోళానికి గురిచేయడం, వైసిపి నాయకులు, వైసిపి అనుకూల మీడియా చేస్తున్న అక్కసు పరాకాష్టకు చేరిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల మాదిరి వేగంగా పరిగెత్తిస్తున్న ప్రజాప్రభుత్వం ప్రతిష్టను ఒర్వలేక పోతున్న జగన్, తమ రోత పత్రికలలో రోత రాతలతో విషం చిమ్మడం ఆయన పతనానికి ఆయనే గోతులు తీసుకోడం లాంటిదని అభివర్ణిం చారు. ఓటమి పరాభవం తరువాత వారం పాటు రాష్ట్ర ప్రజలకు మొఖం చాటేసిన జగన్ ఇప్పుడు జనంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వంపై అదేప నిగా విషం చిమ్ముతున్నారని బాలాజీ మండి పడ్డారు. ఆర్ధికంగా రాష్ట్రానికి కొన ఊపిరికూడా తీసేసి వెళ్లిన జగన్, కొత్త ప్రభుత్వం హామీలు అమలుచేయడం లేదంటూ నిస్సిగ్గు ప్రకటనలు చేయడం రాజకీయ వక్ర సాంప్రదా యానికి పునాదులు వేయడం లాంటిదని విమర్శించారు. వ్యక్తుల మధ్య జరిగిన కొన్ని ఘటనలను కొండంత చేసి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, పారిశ్రామిక వేత్తలు పెట్టబడులు లేకుండా చేసే కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో నియంతృత్వం రాజ్యమేలగా నేడు ప్రజా స్వామ్యం ఫరిడవిల్లుతుందని బాలాజీ వివరించారు.

## మోడరన్ పూర్వవిద్యార్ధికి సత్కారం

**చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:** చిలకలూరిపేట తహసిల్దార్‌గా షేక్ మహ్మద్ హుస్సేన్ బదిలీపై రావడం అత్యంత ఆనందదాయకమైన విషయం అని మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్ అన్నారు. మోడరన్ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో చేరుకుంటున్నారు అనడానికి ఇది నిదర్శనమని ఒక నాడు ఐఎఎస్ మైలవరపు కృష్ణతేజ, నేడు చిలకలూరిపేట తహసిల్దార్‌గా భాద్యతలు స్వీకరించిన మోడరన్ విద్యార్థి మహ్మద్ హుస్సేన్ ఉండటం మోడరన్ విద్యాసంస్థలకే గర్వకారణం అని అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తమ విద్యార్థి అయిన తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్‌ను మహేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో మోడరన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుభాని, మోడరన్ విద్యాసంస్థలకు చెందిన సంతోష్, చేబ్రోలు శ్రీరాములు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలలో అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో స్మశానవాటికలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని స్మశానవాటికలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భం



గా అక్కడ ఉన్నటువంటి చెత్తను స్వయంగా తొలగించారు. మురుగును తొలగించే కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రత్యేక డ్రైవ్‌తో ఇప్పటికే శానిటేషన్ పనులు చురుగ్గా జరుగుతున్నా యన్నారు. సమాధుల తోట వంటి ప్రాంతాలలో కుటుంబ సభ్యులు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించేందుకు సమస్యలు ఎదుర్కొంటున్నా రని, వాటిని పరిష్కరించే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సమాధుల చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టలేదన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిం చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## సోదర,సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీక రాఖీ పండుగ: మాజీ ఎమ్మెల్యే మక్కెన



వినుకొండ, ఆగస్టు19, ప్రభాతవార్త: రాఖీ పండుగ సందర్భంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునంకు తోబుట్టువు చప్పిడి రమణమ్మ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ సోదర, సోదరీమణుల ఆప్యాయతకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు అవార్డులు అందజేత

వినుకొండ, ఆగస్టు19, ప్రభాతవార్త: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో నిర్వహించిన ఛాయా చిత్రాల పోటీల్లో వినుకొండకు చెందిన ఫోటోగ్రాఫర్లు వంగపల్లి బ్రహ్మం, కేసానుపల్లి సుబ్బారావులు ప్రతిభ కనబర్చి అవార్డులు అందుకున్నారు. బ్లాక్ అండ్ వైట్ విభాగం బెస్ట్ ఇమేజ్ వంగపల్లి బ్రహ్మంకు రాగా, అప్రిషియేషన్ అవార్డు కేసానుపల్లి సుబ్బారావు అందుకున్నారు. కార్యక్రమంలో యూనివర్శిటి ఆచార్యులు, వైస్ ఛాన్సలర్ కె. గంగాధరరావు, కె. రత్న షీలా మణి రెక్టార్ పాల్గొన్నారు.



## ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం అమానుషం

### - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన

చిలకలూరిపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త: కలకత్తాలో వైద్య పిజి విద్యార్ధినిపై హత్యాచారం అమానుషమని సభ్యసమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ట్రైనీ డాక్టర్ హత్యాచారానికి నిరసనగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆర్‌విఎస్‌సివిఎస్


తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

హైస్కూల్ వద్దనుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన చౌత్రాసెంటర్, మెయిన్‌బజార్, కళామందిం సెంటర్, గడియారస్దంభం సెంటర్‌మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. చదువుకుంటున్న చోటే వైద్యురాలిపై అఘాయిత్యం జరగటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ ఘటన దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు మన బిడ్డలపై ప్రతిచోట జరుగుతుంటే ఇక వారు బయటకు ఎలా రాగలరని ప్రశ్నించారు. అన్ని సంస్థలలో మహిళలు, యువతులు, చిన్నారుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అనంతరం తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయులు బొంతా భగత్‌సింగ్, యం నాగేశ్వరరావు, టి డానీ, సాయినాయక్, అన్నం శ్రీను, మధు, లోకేష్‌నాయక్, గోపి, సాహిత్, మంజుల పలు పాఠశాలల విద్యార్దిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు, కారు ఢీకొని ఇద్దరు మృతి - ఇరువురికి తీవ్రగాయాలు

**నాదెండ్ల, ఆగస్టు19, ప్రభాతవార్త:** మండలంలోని చిలకలూరిపేట-నరసరావుపేట రాష్ట్ర రహదారిపై అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. చిలకలూరిపేట రూరల్ సిఐ బి సుబ్బనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరసరావుపేట పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీకి చెందిన కనుమూరి ఆంజనేయులు, సూరే పద్మావతి, గోపాలకృష్ణ, భూపతి అనువారలు కారులో బాపట్ల జిల్లా నరసాయపాలెం గ్రామంలో పంచెల వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా అమీన్‌సాహెబ్ పాలెం వద్ద ఆర్‌టిసి బస్‌ను కారు డ్రైవర్ అదుపుతప్పి ఢీ కోట్టారు. ఈ సంఘటనలో కనుమూరి అంజనేయులు(75), సూరె పద్మావతి(60) సంఘటన స్దలంలోనే మృతిచెందారు. ఈఘటనలో కారు ముందు బాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయింది. కాగా కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు గోపాలకృష్ణ, భూపతిలకు తీవ్రగాయాలు అవ్వగా వారిని నరసరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా కనుమూరి ఆంజనేయులు, సూరే పద్మావతి మృతదేహాలను కూడా నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సిఐ సుబ్బనాయుడు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.


రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సూరే పద్మావతి(60), రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కనుమూరి ఆంజనేయులు (75)

## ఖాతాదారులకు విస్తృతమైన సేవలు అందించాలి

### -మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

పొన్నూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఖాతాదారులకు విస్తృతమైన సేవలను అందించి తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక శంకరమఠం రోడ్డులో సోమవారం యాక్సిస్ బ్యాంకు నూతన శాఖను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ వ్యాపారస్తులకు, రైతులకు రుణాలు మంజూరు వంటివి త్వరితగతిన చేసి పట్టణంలో నెంబర్ వన్‌గా ఎదగాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవలు అందించడం ద్వారా మనుగడ సాధించడం సులభమవుతుందన్నారు. ఖాతాదారులను పెద్ద మొత్తంలో చేర్పించడం ద్వారా సేవలను విస్తృతపరచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శిఖాకొల్లి గుర్నాధరావు, బివి చౌదరి, జీఎంఎస్ గుప్తా, నన్నపనేని రవీంధ్రనాథ్ తదితరులున్నారు.



## రాష్ట్రంలోని అక్కచెల్లెల్లకు వరంగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలందరికి వరం కూటమి ప్రభుత్వం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఏ ఇల్లుఅయినా ప్రేమ, ఆప్యాయతలతో ఎలా ఉండాలని అక్కాచెల్లెళ్ల



కోరుకుంటారో అది అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ లు పరిశ్రమిస్తు న్నారని ప్రత్తిపాటి వివరించారు. రాష్ట్రాన్నే కుటుంబంగా భావిస్తూ ఇక్కడ ప్రతి మహిళను అక్కాచెల్లెళ్లుగా భావిస్తూ మహిళల పక్షపాతిగానే చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. రక్షాబంధన్ సందర్భంగా సోమవారం ప్రత్తిపాటిని తన నివాసంలో తెలుగు మహిళా నాయకులు కలసి రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్తిపాటి వారందరిని ఆశీర్వదించారు. ఈ పండుగ ప్రజల జీవితాలలో బంధాలు, ఆప్యాయత, సామరస్య భావాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సోదరుడికి సోదరీమణులు రాఖీ కట్టి ఆనందించే ఈ వేడుక ఎంతో విశిష్టత కలిగిఉంద న్నారు. ఒకరికొకరు రక్షగా ఉంటూనే సమాజానికి తోడుగా నిలుద్దాం అనే భాద్యతను చెపుతుంద న్నారు. మరి ముఖ్యంగా తెలుగు మహిళలు గడచిన 5 సంవత్సరాలుగా వైకాపా రాక్షస, కీచక పాలనలో ఎన్నో అవమానాలు, అవహేళనలు, వేదింపులకు తట్టుకొని నిలబడి పార్టీ కోసం శ్రమించారని, నేడు కూటమి ప్రభుత్వం ఇలా ఉందంటే వెలకట్టలేని వారి శ్రమ, త్యాగాలు కూడా ఒక ప్రధాన కారణమని ప్రత్తిపాటి తెలిపారు. వారితోపాటు రాష్ట్రంలోని మహిళందరి సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కూటమి మేనిఫెస్టోలో అనేక అంశాలు పొందుపరిచామని, వారికలలకు రెక్కలు అందించేలా ఇకపై వాటి అమలు ఉంటుందని భరోసా ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఇచ్చారు.

## వేల పదాలలో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పవచ్చు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:** వేల పదాలలో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పవచ్చునని, అది ఫోటోగ్రఫీకి ఉన్న శక్తి అని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్దానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చరిత్రను సజీవంగా ముందు తరాలకు అందించడంలో కూడా ఫోటోగ్రఫీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితాలలోని గతాన్ని, అందరమైన అనుభూతులను పదిలంగా భద్రపరచడంలో ఛాయాచిత్రాలకు ఏవీ సాటిరావని అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం ఫోటో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాల యం వద్ద ప్రత్తిపాటి స్వయంగా కెమేరాచేతపట్టి ఫోటోలు తీసారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫోటో గ్రాఫర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి ప్రత్తిపాటి హామీఇచ్చారు.


ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కెమేరాతో ఫోటో తీస్తున్న ప్రత్తిపాటి

## భక్తిశ్రద్ధలతో పంచశతి పారాయణ

**పొన్నూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పట్టణంలో కొలువై వున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం, రాఖీ పౌర్ణమి సందర్భంగా మూక పంచశతి పారాయణ మహిళా భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కంచి కామాక్ష అమ్మవారి గురించి మూక శంకరేంద్ర సరస్వతి రచించిన మూక పంచశతిలోని ఐదు వందల శ్లోకాలను మహిళా భక్తులు పారాయణ చేశారు. తొమ్మండ్రు గిరిజా శాంతకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సాగింది. శ్రావణ మాసంలో అమ్మవారిని స్తుతిస్తే సర్వసుఖాలు కలుగుతాయని, ఎలాంటి ఈతి బాధలు లేకుండా సుఖశాంతులతో ఉంటారని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్లోకాలను అత్యంత జాగరూకతతో పఠించారు. సౌందర్య లహరి మిత్రులైన కారుమూరి మంజుల, గుర్రం మాధురి పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## పంచాయితీ (సచివాలయాన్ని) కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, ఆగస్టు 19 (ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొల్లూరులో సోమవారం నూతన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని



(సచివాలయాన్ని) మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధనప్రసాద్, మాజీ కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ, కొల్లూరు గ్రామ సర ్పంచ్ రమావత్తు విజయ, ఎంపీడీవో ఐ.సత్యనారాణ రావు, తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జున్, కొల్లూరు మండలం జనసేన సమన్వయకర్త బి.చలమయ్య, వేమూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల నాయకులు, మండల పరిధిలోని వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీనందు వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయ 23వ వార్షికోత్సవంసోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో ముఖ్య అతిధిగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకుడు ఏలూరి తిరుపతయ్య దంపతులు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, గట్టినేని రమేష్, తేళ్ల సుబ్బారావు, తెలుగు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులు వాయిదా

పొన్నూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త: పట్టణంలో మంగళవారం నుంచి జరగాల్సిన ఆధార్ స్పెషల్ క్యాంపులు సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడినట్లు మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి 24 వరకు జరగాల్సి ఉందన్నారు. అయితే మళ్ళీ ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎడిఎ

**పొన్నూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఎరువులు విక్రయాలు నిర్వహించే డీలర్లు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్మినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎడిఎ వర్ల రామకోటేశ్వరి హెచ్చరించారు. పట్టణంలోని పలు ఎరువు దుకాణాలను సోమవారం ఆమె తనిఖీ


ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఎడిఎ, ఎఓ తదితరులు

చేశారు. రైతులు మొదటి దఫాకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. ఎరువుల నిల్వలు పుష్క లంగా ఉన్నాయన్నారు. యూరియా, డిఏపి, కాంప్లెక్సు, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్పేట్ అన్ని ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.

**ఏడు సొసైటీలలో అందుబాటులో ఉంచాం: ఎడిఎ రామకోటేశ్వరి:** రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఎరువుల దుకాణాలలోనే కాకుండా ఏడు సొటీలలో కూడా ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. నిడుబ్రోలు, పచ్చలతాడపర్రు, దొప్పలపూడి, మునిపల్లె, చింతలపూడి, పెదపాలెం, భారతీనగర్ సొసైటీలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

**కాంప్లెక్సు ఎరువులు కూడా వాడండి:** రైతులు డిఏపి, యూరియానే కాకుండా కాంప్లెక్సు ఎరువులను కూడా వాడాలని రైతులకు సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు తప్పని సరిగా బిల్లులు అడిగి తీసుకోవాలని కోరారు. షాపుల నిర్వాహకులు స్టాకును ఎప్పటికప్పుడు రిజిష్టర్‌లో వ్రాయండంతో పాటు బోర్డులపై కూడా వ్రాయాలన్నారు. ఎడిఎ వెంట వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా విఖనస ముని జయంతి : దివి ఫణికుమార్

**తెనాలి, ఆగస్టు 19 (ప్రభాతవార్త :** నారాయణ తత్వాన్ని విపులీకరించిన శ్రీవికనస ముని శ్రీమహావిష్ణువు అంశయేనని తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మ విజ్ఞాన పీఠం అధ్యాపకులు దివి ఫణికుమార్ శ్రీ వైఖానస సేవా సమితి వేద సభలో పేర్కొన్నారు. సోమవారం శ్రీ వైఖానస



సేవా సమితి ఆధ్వర్యంలో గంగానమ్మపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో విఖనస ముని జయంతి సందర్భంగా విశేష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పండిత సభకు వైఖానస సేవా సమితి అధ ్యక్షులు మేడూరి శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించగా పలువురు వేద పండితులు వైఖానస ఆగమం ఆవిర్భావం శ్రీ మహావిష్ణువుకు నిర్వహించే అర్చ నాది కైంకర్యాలకు గల ప్రాధాన్యతను వివరించారు. విఖనస ముని నైమిశారణ్యంలో శ్రీ మహా విష్ణువు ప్రతిరూపమై శంక చక్రాలతో భూలోకానికి వచ్చారని, మరేమునికి, రుషికి శంక చక్రదారణ లేదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ విద్యాపీఠం వేద గురువులు దివి ఫణికుమార్ మాట్లాడుతూ ప్రళయకాలం ముగిశాక శ్రీ మహావిష్ణువు విశేష ఆలోచన నుండి ఉద్భవించిన ముని శ్రీ విఖనస ముని అని వివరించారు. మహావిష్ణువు సుదర్శన చక్రం నైమిశారణ్యంలో నిక్షిప్తం కాగా శ్రీ విఖనస ముని ఆవిర్భవించి ఆయన శిష్యుల ద్వారా శోషసోపచార పూజా విదానాన్ని వైఖానసులకు అందజేశారని అన్నారు. నేటితరం వైఖానస విద్యార్థులు మంత్రానికి ఇచ్చిన ప్రాధాన్యం క్రియాకలాపానికి ఇవ్వాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆ విధంగా క్రియాక లా పం మంత్రం కలగలసిన విధానాన్ని అలవర్చుకుని వికనస ముని వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. మహా విష్ణువుకు ప్రాతకాల సేవ నుండి పవళింపు సేవ వరకు ప్రతి అంశానికి ఒక మంత్రం, గుణ సంపదగా ఉందన్న విషయాన్ని విశ్లేషించారు. అనంతరం సేవా సమితి ఆధ్వర్యం లో టిటిడి ధర్మ విజ్ఞానం వేద గురువు దివి ఫణికుమార్‌ను ఆగమ ప్రజ్ఞవిశారద అనే బిరుదు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అగ్నిహోత్రం నరిసింహామూర్తిని అర్చక పురస్కారం తో సత్కరించారు. ఆగమ విద్యార్థులు నారాయణం సంతోష్, వేదాంతం కమలేష్, ఆగమ విద్యార్థి పురస్కారం అందజేశారు. తొలుత నెహ్రూ రోడ్డు లోని గోవర్ధనస్వామి ఆలయంలో వికనస మునికి విశేష పూజలు నిర్వహించి తీర్ధప్రసాద వితరణ చేశారు. అదే విధంగా జింక వాహనం పై పట్టణం లో వికనసముని శోభాయాత్ర వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో సంఘ గౌరవా ధ్యక్షు లు దీవి లక్ష్మీనరసింహాచార్యులు, ప్రధాన కార్యదర్శి వేదాంతం మాధవ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రఘు, యోగానంద చక్రవర్తి, వివిఎన్‌డి భట్టా చార్యులు, నారాయణం రంగా చార్యులు, నారా యణం వేణుగోపాల్, ఆయల కార్యనిర్వహణాధికారిని ఎన్.వి.ఎన్.మల్లేశ్వరి, టిటిడి దాసాహిత్య ప్రాజెక్టు తెనాలి కన్వీనర్ ఆర్.వి.కిరణ్‌కుమార్, తదితర వైఖానస సంఘీయులు పాల్గొన్నారు.

# 21న భారత్ బంద్‌ను విజయంతం చేయండి

**-సుప్రీంతీర్పు రద్దు అయ్యేంత వరకు పోరాడుతాం**
**-25న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం**
**-మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు**

పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఈ నెల 21వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌ను జయప్రదం చేసేందుకు అన్ని వర్గాలకు సహకరించాలని మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈ నెల 7వ తేదీన రివ్యూ పిటీషన్ వేయడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ చట్టం 2004లో రాజ్యాంగ వ్యతిరేక చట్టం అని ఐదుగురు జస్టిస్‌ల ధర్మాసనం కొట్టేసినట్లు చెప్పారు. అప్పటి ప్రభుత్వం కానీ, ఎమ్మార్పీఎస్ కానీ ఆ తీర్పును చాలెంజ్ చేయలేదన్నారు. ఇప్పుడు వచ్చిన తీర్పు 2011లో పంజాబ్‌లోని మజబి శిక్‌లు బాల్మీకి అనే రెండు ఎస్సీ కులాలు 50శాతం అవకాశాలు ప్రత్యేకంగా అనుభవిస్తున్నారు. ఈవి చిన్నయ్య కేసులో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రానికి లేదని తీర్పు ఇచ్చారు. కాబట్టి పంజాబ్ ప్రభుత్వంపై పంజాబ్‌లోని చమర్‌లు అక్కడ వర్గీకరణ రద్దు చేయమని ఆ రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్ చేశారన్నారు. ఆ కేసును విచారణ చేసిన హైకోర్టు ఆ వర్గీకరణను రద్దు చేసిందని చెప్పారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం మజబి సిక్కులు సుప్రీంకోర్టులో అప్పీల్ వేశారు. ఈ కేసును 2020లో జస్టిస్ అరుణ్‌మిశ్రా 5గురు జడ్జీల ధర్మాసనం రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అధికారం ఉందని, అయితే ఈవి చిన్నయ్య కేసులో జస్టిస్ సంతోష్ హెగ్డే ఐదుగురు జడ్జీల ధర్మాసనం వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తీర్పు చెప్పారన్నారు. కనుక 7గురు జస్టిస్‌ల ధర్మాసనం చిన్నయ్యతీర్పును రివ్యూ చేయాలని చెప్పారు. ఇప్పుడు జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం వర్గీకరణ చెల్లుతుందని, ఎస్సీ, ఎస్టీలలో క్రిమిలేయర్ పెట్టాలని తీర్పు ఇచ్చారన్నారు. ఈ తీర్పు ప్రకారం మాల, మాదిగలలో ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలు రిజర్వేషన్ నుండి గెంటి వేయబడతారన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.ఆర్టికల్ 341,335లను సుప్రీంకోర్టు అతిక్రమించిందన్నారు. అందుకు నిరసనగా ఈ నెల 21వ తేదీన జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఇది మాల, మాదిగల మధ్య వివాదం కాదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇది మాలలకు మనువాదులకు మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. ఈ రాజ్యాంగ వ్యతిరేక తీర్పు రద్దు అయ్యేంత వరకు మాల మహాసభ పోరాటం చేస్తుందన్నారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ నెల 25వ తేదీన విజయవాడలో రాష్ట్రంలోని మాల సంఘాలు, లాయర్లు, ఉద్యోగులు,, ప్రొఫెసర్‌లు, విద్యార్థులతో సమావేశం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో అక్కిదాసు జోసఫ్, జంగా రాజేష్, కొండ్రు సుధాకర్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తదితరులు

# వైద్య విద్యార్థిని హత్య కేసులో దోషులను అరెస్టు చేయాలి

కొల్లిపర, ఆగస్టు 19,ప్రభాతవార్త: కలకత్తా ఆర్‌జి కెఎఆర్ మెడికల్ కళాశాల విద్యార్థిని హత్యకేసులో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధి అత్తోట గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జూనియర్ డాక్టర్ మౌమిత బేద్నాథ్‌ను అతిధారుణంగా సభ్యసమాజం తలదించుకునే విధంగా అత్యాచారానికి గురికావడం చాలా బాధాకరమన్నారు. దోషులను పట్టుకొని వెంటనే శిక్ష పడేవిధంగా చూడాలని న్యాయవ్యవస్థని కోరుతున్నారు. అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బయలు దేరిన ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల్లో సాగింది. నల్ల బ్యాడ్జీలు ధరించి, నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# విజ్ఞానం-వికాసం సంతోషంగా సాగాలి

**-విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** విద్యార్థుల్లో విజ్ఞానం-వికాసం, చదువు-అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ అని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం, దేశ్‌ముఖి గ్రామంలోని రామోజీ ఫిల్మ్ సిటి ద్ద గల విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్‌లో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అన్ని కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఈ సంవత్సరమే నూతనంగా ప్రారంభించిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్ ఆఫ్ క్యాంపస్‌లో విద్యార్థులను చేర్పించిన తల్లి దండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులు అభినందనలు, ఆశీర్వచనాలు తెలియజేశారు. ఇప్పుడే కొత్తగా ప్రారంభించామని తల్లిదండ్రులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, మీ పిల్లలను సంపూర్ణంగా తీర్చిదిద్దడంతోపాటు జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించి మంచి ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావు పేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవ రాయలు మాట్లాడుతూ ఇప్పటి వరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికి మాత్రమే ప్రిపేర్ అయిఉం టారని, ఇప్పటి నుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో




చదువుకున్న విద్యార్థులలో 90శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయన్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టంద్వారా ప్రతి 20మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. యూనివర్సిటీలో పనిచేసే అధ్యా పకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాల జీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వల్ల నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్‌పర్సన్ బోయపాటి రుద్రమదేవి, విజ్ఞాన్స్ హైదరాబాద్ క్యాంపస్ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ పూనం మాలకొండయ్య, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# హకీంజానికి యువ కళావాహిని పురస్కారం అందజేత

**తెనాలి, ఆగస్టు 19 (ప్రభాతవార్త :** యువ కళావాహిని ఈనెల 23న గుంటూరు బృందావనం గార్డెన్స్‌లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల్లో భాగంగా అమరావతి తెలుగు వెలుగులు పురస్కారం కార్యక్రమాల్లో, రచయితల విభాగంలో తెనాలి పట్టణానికి చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్టు బాలసాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీంజానికి యువ కళావాహిని పురస్కారం అందించ నున్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవిఎస్ బి.జి.పార్థసారథి చేతుల మీదుగా అమరావతి తెలుగు, వెలుగుల పురస్కారాన్ని అందుకునేందుకు ఆహ్వానం లభించినట్టు హకీంజాని మీడియాకు తెలిపారు. గత 28సంవత్సరాల నుండి తెలుగు బాషకు బాలసాహిత్యానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా అమరావతి తెలుగు వెలుగులు పురస్కారం అందుకోనున్నట్లు హకీంజాని తెలిపారు.



# ఉత్తమ సేవల ద్వారానే గుర్తింపు : డిఆర్‌డిఎ

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** ఉత్తమ సేవలు అందించిన అధికారులు గుర్తింపబడతారనడంలో ఎలాంటి సందేహం లేదని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సీవిఎల్ ఫణికుమార్ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడం ద్వారా, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యవారధిగా ఉండడం ద్వారా గుర్తింపు అనేది ఉంటుందన్నారు. ఫణికుమార్ ఎన్నికల విధుల్లో చురుగ్గా పాల్గొని సజావుగా సాగడంలో ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించడం ద్వారా ప్రత్యేక అవార్డును పొందగలిగారన్నారు. సివిఎల్ ఫణికుమార్ మాట్లాడుతూ నాకు అవార్డు రావడం అంటే తన బాధ్యతను ఇంకా మరింతగా పెంచినట్లు భావిస్తున్నానన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో, శక్తివంచన లేకుండా పనిచేశారని చెప్పారు. అందువల్లే పొన్నూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్‌ను నిర్వహించగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ వెంకయ్య, కంప్యూటర్ ఆపరేటర్ సయ్యద్ లాల్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్‌ను సత్కరిస్తున్న డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్ తదితరులు

# కేంద్ర ప్రభుత్వ పరీక్షలపై కాషాయ ముద్ర

**-కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్**

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ, ప్రతిభావంతుల ఆకాంక్షలకు తిలోదకాలిస్తూ దశాబ్ద కాలంగా అన్ని కేంద్ర ప్రభుత్వ పరీక్షలలో చేపట్టిన కాషాయ నియామకాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని లేటరల్ పద్ధతిలో నియామకాలు చేపట్టే ప్రక్రియను ఖండిస్తూ ఏర్పాటు చేసిన సమావేశంఒ జక్కా రవీంద్రనాథ్ మాట్లాడారు. బిజెపి పాలనలో ఓ వైపు ప్రభుత్వ రంగ సంస్థల మనుగడ ప్రశ్నార్ధకంగా మారగా, మరోవైపు ప్రభుత్వ నియామకాల ఎంపిక యూపిఎస్సీ నుంచి కాకుండా ఆర్‌ఎస్‌ఎస్ ద్వారా చేపట్టడం రాజ్యాంగ విలువలకు పాతరవేయడమేనన్నారు. అన్ని ప్రాధాన్య పోస్టులను సాధారణ భర్తీ పద్ధతిలో కాకుండా ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి లేటరల్ ఎంట్రీ ద్వారా తమకు అనుకూలంగా ఉన్న కాషాయ మూకలను ఎంపిక చేయడం భారత తిరోగమనానికి నాంది పలకటమేనన్నారు.గత దశాబ్ద కాలంగా జరిగిన అన్ని నియామకాలపై ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం ఉందన్నారు. నీట్, ఇతర ఎంట్రన్స్ పరీక్షల పేపరు లీకులు కూడా ఉత్తరాది వారికి మేలు చేకూర్చేందుకేనన్నారు. దశాబ్దకాలంగాజరిగిన అన్నీ యూపిఎస్సీ నియామకాలపై విచారణ చేసి ప్రతిభావంతులకు జరిగిన అన్యాయాన్ని బహిర్గతం చేసి, వారికి న్యాయం చేయాలని జక్కా కోరారు.

# గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండలంలోని చిన్నతురకపాలెం గ్రామంలో సోమవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిశుభ్రమైన వాతావరణం గ్రామాలలో కనిపించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వ్యాధులను వ్యాపింపజేసే వాతావరణానికి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై, అధికారులపై ఉందన్నారు. ప్రజలు శానిటేషన్ డ్రైవ్‌కు సహకారం అందించాలన్నారు. పరిశుభ్రమైన టువంటి గ్రామాలతో ప్రజలకు అనువుగాతులతో ఆవరణం లేకుండాపోతుందన్నారు. వ్యక్తిగతంగా ఎవరికి వారు శుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ కడియాల రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

# పారిశుద్ధ్య కార్మికులకు రాఖీలు కట్టిన విద్యార్థులు

కర్లపాలెం,ఆగస్టు19,ప్రభాతవార్త: ఐటిసి సెర్చ్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాపట్ల మండలంలోని



ముత్తయ్యపాలెం, జమ్ములపాలెం, కర్లపాలెం గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులను గౌరవించే మంచి ఉద్దేశంతో రాఖీ పండుగ సందర్భంగా స్కూల్ పిల్లలతో వారికి రాఖీ కట్టించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సెర్చ్ సంస్థ కో ఆర్డినేటర్ అరుణ్ మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని వాటిని శుభ్రపరిచే ఈ పారిశుద్ధ్య కార్మికులు కూడా దేశాన్ని సంరక్షించే సైనికులతో సమానంగా భావించాలని పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సెర్చ్ సంస్థ ఏపీసి నారాయణ, సుమంత్, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విశతావధానంలో పూర్వవిద్యార్థులు

పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త: శ్రీశైలం మహాక్షేత్రంలో శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకొని జరిగిన ద్విశతావధానంలో పొన్నూరు శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థులు పాల్గొని తమ వాక్పటిమతో విద్యాగంధాలను వెదజల్లారు.



పశ్చిమగోదావరి జిల్లా భీమడోలుకు చెందిన బులుసు అపర్ణచే ఈ నెల 14వ తేదీ నుంచి ద్విశతావధానం ప్రారంభమైంది. 18వ తేదీతో ముగిసింది. ఐదు రోజులపాటు జరిగిన ఈ ద్విశతావధానంలో పృచ్ఛకులుగా శ్రీ భావ నారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థులు యం.కృష్ణకిషోర్, ఎం.సోమేశ్వర్లు, ఎన్‌వబిఎన్‌ఎస్ మూర్తిలు సమస్య, దత్తపది, వర్ణన అంశాల్లో ప్రాశ్నికులుగా పాల్గొన్నారు. పూర్వవిద్యార్థులు తమ వాక్పటిమతో అవధానికి ప్రశ్నల పరంపర సంధించి సమాధానాలు రాబట్టారు. నాలుగు అంశాల్లో అడిగిన ప్రశ్నలకు మొత్తం 200పూరణలకు సంతృప్తికరంగా జవాబులు చెప్పి అవధాని బులుసు అపర్ణ తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. ఎన్ని వైవిధ్యమైన ప్రశ్నలకు సంధించినప్పటికీ అన్నింటికి తడుముకోకుండా తన మేధాశక్తితో జవాబులను చెప్పి పృచ్ఛకులను, వీక్షకులను ఆనంద డోలికల్లో ఉర్రూతలూగించింది. మొత్తం 150 పద్యాలను 71నిమిషాల వ్యవధిలో ద్విశతావధాని డాక్టర్ బులుసు అపర్ణ ధారణ చేశారు. ఇది సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింబడిన మధుర ఘట్టం.

# రాఖీ పౌర్ణమి పండుగ పవిత్రమైంది : మాజీ ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి ఎంతో పవిత్రమైన పండుగ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి రాఖీ కడుతున్న మహిళ

సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి సమాజం సభ్యులు ఆయనకు కార్యాలయంలో కలిసి రాఖీలను కట్టారు. ఈ సంద ర్భంగా ఆయన వారి నుండి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాఖీ కట్టి ఆశీర్వ చనాలు తమకు సాంప్రదాయంగా ఎన్నో ఏళ్లుగా వారు ఇస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తోడపుట్టిన వారి మంచిని కోరుతూ రాఖీ పండుగ దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ ప్రాధాన్యతను, విశిష్టతను గుర్తించి రక్ష సంబంధాన్ని మరువకుండా ఉండాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# బ్యాంకు సేవలు ఉపయోగించుకుని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**బాపట్ల, ఆగస్టు19,ప్రభాతవార్త:** బ్యాంకు సేవలు ఉపయోగించుకుని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. బాపట్ల జిల్లా



యూనియన్ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ప్రారంబిస్తున్న జిల్లాకలెక్టర్ జె.వెంకటమురళీ

చినగంజాం మండలంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్‌ను కలెక్టర్ వెంకటమురళి సోమవారం ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాకులు ఏర్పాటు ద్వారా మన దగ్గర ఉన్న నగదును దాచుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా మరింతగా రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎస్ ఎల్ బిసి కన్వీనర్ జనరల్ మేనేజర్ సివిఎన్ బాస్కరరావు, ఒంగోలు రీజనల్ హెడ్ వి.రవికుమార్, డిప్యూటీ రిజలన్‌హెడ్ బి.శ్రీనివాసరావు, కే.రామలింగేశ్వరరావు, నూతన బ్రాంచ్ మేనేజర్ వి.ప్రధీప్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో అన్నదానం

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** వాగ్దేవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం అర్జీదారులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. వాగ్దేవి సంస్థ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, కవులవాయి రాజేంద్రప్రసాద్, రామకోటేశ్వరరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎస్పీ కార్యాలయం లో నిర్వహించే మీ కోసం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి అర్జీదారులు వస్తున్నారన్నారు. వారికి భోజన సదుపాయం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. కార్యక్రమానికి సహకారం అందించిన పోలీస్ అధికారులకు, వాగ్దేవి సంస్థ డైరెక్టర్లు, సిబ్బందికి రాయల శ్రీనివాసరావు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



# ఎన్జీవో హోమ్ రిక్రియేషన్ హాలుకు శంకుస్థాపన

**నరసరావుపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** పట్టణంలో ఎన్జీ హోమ్ రిక్రియేషన్ హాలు శంకుస్థాపన మహోత్సవం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.వి.శివారెడ్డి, పురుషోత్తమనాయుడు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, సతీష్‌కుమార్, తాలూకా నాయకులు ఎం.రామకృష్ణ, ఆనంద్‌నాథ్, కోటిరెడ్డి, రామానుజన్‌రెడ్డి, రవికుమార్, డివిడి ప్రసాద్, శ్యామల, మాణిక్యమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని విధాలుగా ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తమవంతు సహాయంగా హాలు నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా నిర్మాణానికి సంబంధించి తమ సహకారం అందిస్తామన్నారు. వేగంగా నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆకాంక్షించారు.

# నేడు జువ్వలపాలెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

కొల్లూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త : కొల్లూరు నుండి జువ్వలపాలెం 33కెవి లైన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం జువ్వలపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించవలసిందిగా కొల్లూరు విద్యుత్‌శాఖ ఏఈ సుధాకర్‌బాబు సోమవారం తెలియజేశారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**తెనాలి, ఆగస్టు 19 (ప్రభాతవార్త :** స్థానిక ఐతానగర్‌లోని క్రిస్టియన్ సమాధులకు పక్కనే ఉన్న చెరువులో గుర్తు తెలియని మృతదేహాన్ని సోమవారం స్థానికులు గుర్తించి టూటౌన్ పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్ళి చెరువులో తేలియాడుతున్న మృతదేహం ఎవరిది అన్న దానిపై విచారణ జరిపి మల్లెల సుబ్బయ్యగా గుర్తించారు. చెరువు కట్ట మీద ఉన్న కొబ్బరి చెట్లకు ఉన్న కాయలను కోసి విక్రయిస్తాడని పోలీసుల విచారణలో తేలింది. మృతుడి కుమారుడు సిసిఎల్ కంపెనీలో పని చేస్తాడని సుబ్బయ్య మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


# రెంటచింతల రహదారులకు రూ. 1.18 కోట్లు మంజూరు

**రెంటచింతల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాగరికతకు చిహ్నాలైన రోడ్లన్నీ అస్తవ్యస్థంగా తయారై తట్టుడు మట్టి పోసి మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని, అందుకు విరుద్ధంగా చంద్రబాబు ప్రభుత్వం అభయహస్తం ఇవ్వడంతో రెంటచింతల మండలానికి రహదారులు బాగుచేత నిమిత్తం రూ. 1.18 కోట్లు విడుదలైనట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం రెంటచింతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలువాయి జంక్షన్ నుంచి పుణ్యక్షేత్రమైన సత్రశాలకు 11 కి.మీ 294 మీటర్లకు గాను రూ. 40 లక్షలు, పాలువాయి జంక్షన్ నుంచి తుమృకోటకు 6 కి.మీ.లకు గాను రూ. 18 లక్షలు, మిట్టగుడిపాడు నుంచి సమాధానం పేటకు వెళ్లే రహదారికి 4 కి.మీలకు గాను రూ. 20 లక్షలు, గోలి వాగుపై బ్రిడ్జి నిర్మించడంతో ఇరువైపులా 200 మీటర్ల సీసీ రోడ్డు వేసే నిమిత్తం రూ. 40 లక్షలు విడుదలైనట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడిన చెప్పారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ అత్యవసర నిధుల నుంచి రూ. 1.18 కోట్లు విడుదలైనట్లు పేర్కొంటూనే సీఎం చంద్రబాబు చొరవ, రహదారుల మంత్రి బీసీ జనార్ధనరెడ్డి తక్షణమే స్పందించడంతో రహదారులకు మహర్దశ పట్టనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 22 కల్లా ఈ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో గోగుల వెంకట్రామిరెడ్డి, శీలంనేని శివ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు మాయం

**-జిల్లా కోఆర్డినేటర్ తేజ్‌సంగీత్**

**పొన్నూరు, ఆగస్టు 19,ప్రభాతవార్త:** వ్యక్తిగత శుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జలజీవన్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పి.తేజ్‌సంగీత్ సూచించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో డయేరియాపై అవగానా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ్‌సంగీత్ మాట్లాడుతూ అన్నం తినడానికి ముందు, మల విసర్జనకు వెళ్ళి వచ్చాన తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. వేడిగా వున్న పౌష్టికాహారాన్ని తినాలన్నారు. ఈగలు వాలిన ఆహార పదార్థాలను, చల్లగా ఉన్న ఆహారపదార్థాలను తినకూడదన్నారు.ప్రతి రోజు గోరు వెచ్చని నీటిని తాగడం ద్వారా జీర్ణక్రియ బాగా పనిచేస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా వంటి సీజనల్ వ్యాదుల నుండి విముక్తి పొందవచ్చన్నారు. బ్లీచింగ్ పౌడర్ కలిపి క్లోరినేషన్ చేసినటువంటి నీటిని మాత్రమే తాగాలన్నారు. అతిసార వ్యాధి వచ్చినప్పుడు తప్పనిసరిగా డాక్టర్ సూచనల మేరకు మాత్రమే మందులను వాడాలన్నారు. గ్రామంలో పలు నినాదాలు చేస్తూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు, మండల సమన్వయకర్త శివనాగేశ్వరరావు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న జలజీవన్ మిషన్ సిబ్బంది, అధికారులు

# బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు



మెగాస్టార్ చిరంజీవిని కలిసినందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవవేడుకలకు ఆహ్వానించిన తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగుఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, డైరెక్టర్ అసోసియేషన్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిలింఎంప్లాయీస్ ఫెడరేషన్. నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్‌గా సెలబ్రేషన్స్‌ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవిని ఆహ్వానించిన తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఫెడరేషన్ నుంచి భరత్ భూషన్, దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్, రాజా రవీంద్ర, జెమినీ కిరణ్, కె.ఎల్.నారాయణ, మాదాల రవి, అనుపం రెడ్డి, నిర్మాత సి కల్యాణ్, డైరెక్టర్ వీర శంకర్, నిర్మాత అశోక్ కుమార్, అనిల్ వల్లభనేని, వీర శంకర్, చిరంజీవి ఈ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా నాలుగు సంస్థల పెద్దలతో ముచ్చటించి చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు.

# 'జానీ మాస్టర్'కు ఘన సన్మానం

ఇటీవల ప్రకటించిన జాతీయ పురస్కారాల్లో తిరు చిత్రాంబలం సినిమాలోని మేఘం కరుగత పాటకు అవార్డ్ గెలుచుకున్నారు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్. ఆయనకు చిత్రపరిశ్రమ ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్సర్స్ అసోసియేషన్ నాయకులు, తెలుగు ఫిలం ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, ఫిలింఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాతలు ప్రసన్న కుమార్, దామోదర్ ప్రసాద్, శేఖర్ మాస్టర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిలింఫెడరేషన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ, డ్యాన్స్, ఫైట్స్ క్రాఫ్ట్‌ల్లో మనం ఇతర చిత్ర పరిశ్రమల నుంచి అవమానాలు ఎదుర్కొన్నాం. ఈ అవమానాలను ఎదుర్కొని నిలబడి ఈ రోజు జాతీయ అవార్డ్ అందుకునే స్థాయికి ఎదిగాం. మనకు జాతీయ అవార్డ్ తీసుకొచ్చిన జానీ మాస్టర్‌కి శుభాకాంక్షలు చెబుతున్నాం. జానీ మాస్టర్ సాధించిన జాతీయ అవార్డ్ తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణం. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని మాట్లాడుతూ, బెస్ట్ కొరియోగ్రాఫర్‌గాజాతీయ అవార్డ్ గెలుచుకున్న జానీ మాస్టర్‌కి కాంగ్రాట్స్. ఆయన ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. జానీ మాస్టర్ గెలుచుకున్న నేషనల్ అవార్డ్ ఇతర డ్యాన్సర్స్‌కు ఇన్స్పిరేషన్ కావాలి. ఈ కార్యక్రమంలో ఇటీవల ఫిలింఛాబర్ అధ్యక్షుడిగా ఎన్నికైన భరత్ భూషణ్ ఉన్నారు. ఆయన మన సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో గతంలో ఎలాగైతే చొరవచూపించారో ఇకపై కూడా అలాగే సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, మన గురించి ఎవరేం అనుకున్నా మనం సాధించే విజయాలే జవాబు చెబుతాయి. మీ అసోసియేషన్‌లోని సమస్యలు మీరే పరిష్కారం చేసుకోవాలి. బయటకు రాకుండా చూసుకోవాలి. జానీ మాస్టర్‌కు తమిళ సినిమాకు నేషనల్ అవార్డ్ వచ్చింది. కాబట్టి కళాకారులకు భాషతో




సంబంధం లేదు అన్నారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ, నేను, గణేష్, జానీ దాదాపు ఒకే సారి కెరీర్ స్టార్ట్ చేశాం. జానీ మాస్టర్‌కు నేషనల్ అవార్డ్ రావడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. మా అందరికీ ఆ అవార్డ్ వచ్చినట్లు ఆనందిస్తున్నాంఅన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఎల్వీ ప్రసాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జానీ మాస్టర్ సన్మానం జరగడం సంతోషంగా ఉంది అన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలందరికీ కృతజ్ఞతలు. మీడియా మిత్రులు మమ్మల్నిఎప్పుడూ బాగా సపోర్ట్ చేస్తుంటారు. సినిమాకు ఆది అంతం నిర్మాతే. ఆయన లేకుంటే హీరోలు కూడాలేరు. ప్రభుదేవా చేసిన వెన్నులవే వెన్నెలవే పాట నాకు చాలా ఇష్టం. ఆ పాటకు నేషనల్ అవార్డ్ వచ్చింది. ఇలాంటి పాట ఒకటి నేనూ చేయాలనే కలగనేవాడిని. ఆ అవకాశం ధనుషన తిరుచిత్రాం బలంతో నాకు దక్కింది. అక్కడ ఎంతో మంది కొరియోగ్రాఫర్స్ కూడా ఈ పాటకు కొరియోగ్రాఫ్ చేసేందుకు నన్నే పిలిపించారు ధనుష్. తెలుగు డ్యాన్స్ మాస్టర్స్ కు బాగా అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించింది పవర్ స్టార్ పవన్ కల్యాణ అన్నారు.

# 'క' ఫస్ట్ లుక్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క' సినిమాలో హీరోయిన్ నయన్ సారిక సత్యభామగా ఆకట్టుకోనుంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. లంగా వోణిలో ట్రెడిషనల్ మేకోవర్‌లో నయన్‌సారిక సత్యభామగా అందంగా కనిపిస్తోంది. 'క' సినిమా కథలో నయన్ సారిక సత్య భామ పాత్రకు మంచి ప్రాధాన్యత ఉండనుంది. క సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా



వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో క సినిమాను రూపొందిస్తున్నారు. ఈసినిమా త్వరలో తెలుగులో పాటు తమిళ, మల యాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్, తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: శ్రీ వరప్రసాద్, డివోపిస్: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: సామ్ సిఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్: కెవిల్ మదన్.

# 'మెకానిక్ రాకీ' డబ్బింగ్ షురూ

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్



టైనర్‌గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగల్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా డబ్బింగ్ స్టార్ట్ అయ్యింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి జెక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది. తారాగణం: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డివోపి: మనోజ్‌కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యా సాగర్ జె.

# 'ఆయ్' టీమ్‌కి అభినందనలు

మ్యాడ్ ఫేమ్‌నార్నే నితిన్, నయన్ సారిక హీరోహీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం రిలీజైంది. తొలి ఆట నుంచే సినిమా పాజిటివ్ బజ్‌తో ఇటు ప్రేక్షకులను, అటు విమర్శకులును మెప్పించి సూపర్ హిట్ టాక్ మంచి వసూళ్లను సాధిస్తోంది. ఆయ్ సక్సెస్ చిత్ర యూనియట్‌కు పాజిటివ్ రివ్యూస్ రావటంతో పాటు టీమ్ ఎఫర్ట్‌ఉ అందరూ ప్రశంసిస్తున్నారు. సక్సెస్ ఎంజాయ్ చేస్తోన్న ఆయ్ టీమ్‌కు మరో అద్భుతమైన ప్రశంసలు దక్కింది. అదెవరి నుంచో కదు. మ్యాన్ ఆఫ్‌దిమాసెస్ ఎన్టీఆర్ నుంచి . ఈ స్టార్ హీరో చిత్ర యూనిట్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ వున్న ప్పటికీ'ఆయ్' చిత్రం బ్లాక్ బస్టర్ కావటంపై ఎన్టీఆర్ చిత్ర యూనిట్‌ను అభినందించారు. తారక్‌ను చిత్ర నిర్మాత బన్నీవాస్, హీరో నార్నే నితిన్, నిర్మాత ఎస్.కె.ఎన్ హీరోయిన్ నయన్ సారిక, అంకిత్‌కొయ్యా, రాజ్‌కుమార్ కసిరెడ్డి కలుసుకున్నారు. ఎన్టీఆర్ వంటి స్టార్‌హీరో నుంచి ప్రశంసలు



దక్కడం అనేది ఆయ్ చిత్ర యూనిట్‌కు సరికొత్త ఉత్సాహాన్నిస్తుందనటంలో సందేహం లేదు. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈచిత్రం బాక్సాఫీసు దగ్గర కలెక్షన్స్‌ను రాబడుతోంది. ప్రముఖ నిర్మాత అల్లుఅరవింద్ సమర్పణలో బన్నీవాస్, విద్యాకొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్‌డ్రాప్ ఫన్ ఎంటర్‌టైన్‌గా ఆయ్ చిత్రం రూపొందింది. అంజికె.మణి పుత్ర ఈ చిత్ర దర్శకుడిగా పరిచయమయ్యారు.




# 'క్యుజి' వరల్డ్ వైడ్ విడుదల

జాకీషరాఫ్, సన్నీలియోన్, ప్రియమణి, సారా అర్జున్ ముఖ్యపాత్రల్లో ఫిల్మ్ నటి ప్రొడక్షన్స్, వై స్టూడియోస్ పై వివేక్‌కుమార్ కన్నన్ నిర్మించి, దర్శకత్వం వహించిన సినిమా క్యుజి. మరో నిర్మాతగా గాయిత్రి సురుష్ వ్యవహరించారు. ఎంతో హై కాంపిటేషన్లో ఈ సినిమా తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ రైట్స్‌ని సొంతం చేసుకొని నిర్మాత ఎం. వేణుగోపాల్ రుషికేశ్వర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. భారీ క్యాస్టింగ్‌తో వస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్‌ని అందుకుంటోంది. ఈ సందర్భంగా నిర్మాత ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఎంతో హేవీ కాంపిటీషన్లో కూడా ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ రైట్స్ నాకు ఇచ్చినందుకు తమిళ నిర్మాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. అదే విధంగా ఇప్పుడు రిలీజ్ అయిన ఫస్టులుక్ పోస్టర్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. జాకీషరాఫ్, ప్రియమణి, సన్నిలియోన్, సారా నటన సినిమాకి హైలెట్‌గా నిలుస్తాయి. అతి త్వరలో సినిమాని మూడు సంస్థల ద్వారా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాము. తెలుగు ప్రేక్షకులు కంటెంట్ ఉంటే చిన్న సినిమా పెద్దపెద్ద సినిమా అన్న తేడా లేకుండా మంచి విజయాన్ని అందిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరించి పెద్ద సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. నటీనటులు: జాకీషరాఫ్, ప్రియమణి, సన్నిలియోన్, సారా అర్జున్. టెక్నీషియన్స్: బ్యానర్: రుషికేశ్వర్ పిలిమ్స్, పిల్మ్ నటి ప్రొడక్షన్స్, వై స్టూడియోస్, నిర్మాతలు: ఎం.వేణుగోపాల్, వివేక్ కుమార్ కన్నన్, గాయిత్రిసురేష్, డిఒపి: ఆరుణ్ బాత్మ నబన్, మ్యూజిక్: డ్రమ్స్ శివమణి, ఎడిటర్: కె.జె. వెంకటరమణన్, దర్శకత్వం: వివేక్‌కుమార్ కన్నన్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పిఆర్ఓ: మధు విఆర్ తదితరులు.



# శివాజీ -లయ హిట్ కాంబినేషన్ ఈజ్ బ్యాక్

శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నం.2గా శివాజీ లయలు హీరో హీరోయిన్లుగా ఓ సరికొత్త క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపుదిద్దుకుంటుంది. ఈ సినిమాతో సుధీర్ శ్రీరామ్ అనే దర్శకుడు తెలుగు చిత్ర పరిశ్రమకి పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాకి నిర్మాత కూడా శివాజీ కావడం మరో విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన పూజ కార్యక్రమాలు ఇటీవలే నిర్వహించారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు క్లాప్ కొట్టగా, శివాజీ కుమారుడు రిక్కీ కెమెరా స్విచ్ ఆన్‌చేశారు. నిర్మాతలు బెక్కెం వేణుగోపాల్, దిల్‌రాజు, దర్శకుల బోయపాటి శ్రీను చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని అందుకోగా, ఫస్ట్ డైరెక్షన్ బోయపాటి శ్రీను చేస్తారు. ఇంతకు ముందు శివాజీ లయ జంటగా కలిసి నటించిన సినిమాలు 'మిస్టమ్మ' 'టాటా బిర్లా మధ్యలో లైలా', 'అదిరిందయ్యా చంద్రం' బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని సాధించడమే కాకుండా ఇద్దరికీ హిట్ పెయిర్ అనే ట్యాగ్‌ని కూడా అందించాయి. మళ్లీ వీరిరువు జంటగా నటించనుండటంతో, అటు పరిశ్రమలో ఇటు ప్రేక్షకులోలన యెనలేని ఆసక్తి నెలకొంది. ఈ నెల 20 నుండి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలువడనున్నాయి.



20-8pg5.qxd:20-8pg5.qxd 01/01/01 7:13 AM Page 1



# కర్ణాటక సిఎంకు హైకోర్టులో ఊరట

## 29వ తేదీ వరకూ ఎలాంటి చర్యలు వద్దని ఆదేశం

**బెంగళూరు, ఆగస్టు 19:** ముడా కుంభకోణం జరిగిందన్న ఫిర్యాదులపైముఖ్యమంత్రి సిద్ద రామయ్యను ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతించిన అంశంలో దిగువకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకూ ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతివ్వడంతో కర్ణాటక కాంగ్రెస్‌లో ప్రకంపనలు రేగాయి. ఈ తాత్కాలిక ఉపశమనం ఈనెల 29వ తేదీవరకూ అమలులో ఉంటుందని, కోర్టు ఈ కేసును ఆ తర్వాతనే విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ చర్యలు అక్రమమని, చట్టవ్యతిరేకమని, ఎలాంటి నిర్దిష్టమైన చట్ట నిబంధనలు లేకుండా అనుమతించారని వాదించారు. దీనివల్ల తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందని, సుపరిపాలనను భగ్నంచేసే లక్ష్యంతోనే ఇలా అనుమతులిచ్చారని, రాజకీయంగా నిస్తేజపరిచే లక్ష్యంతోనే ఈపనికి పాల్పడినట్లు తన వాదనలు వినిపించారు. ఇరుపక్షాల



వాదనలు విన్న తర్వాత హైకోర్టు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులతో ఇపుడు సీఎం సిద్ధరామయ్యకు ఎంతో ఊరట నిచ్చినట్లయింది. దీనిపై ఆయన స్పందిస్తూ తన 40యేళ్ల రాజకీయ జీవితంలో తానెప్పుడూ ఒక చిన్న తప్పు కూడా చేయలేదని, న్యాయవ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని పేర్కొన్నారు. మంత్రిగాను, ముఖ్యమంత్రిగా కూడా తన కెరీర్‌లో ఏనాడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, వ్యక్తిగత లబ్దికోసం పాకులాడలేదన్నారు. బిజెపి చేస్తున్న నిరసనలు కూడా ఆయన కొట్టిపారేశారు. రాజకీయాల్లో ఇది సహజమేనని పార్టీలు నిరసన తెలుపుతాయని, వారిని చేసుకోనియండి నేను మాత్రం స్వచ్ఛంగానే ఉన్నాను. ఉంటాను అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పరిధిలో సిద్ధరామయ్య భార్య పార్వతికి ప్లాట్ల కేటాయింపులు జరిగాయని, అలాగే అందుకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో కూడా అక్రమాలు అవినీతి చోటుచేసుకుందని బిజెపి నేతలు ఆరోపించారు. ఆమెకు కేటాయించిన భూమి సుమారుగా నాలుగువేలనుంచి ఐదువేల కోట్ల విలువ చేస్తుందని ఎంతో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. హక్కుల కార్యకర్త టిజె అబ్రహాం ఈ ఫిర్యాదును దాఖలు చేసారు. ముఖ్యమంత్రి, ఆయన భార్య, కుమారుడు సీనియర్ ముడా అధికారులు ఇందులో భాగస్వాములని ఆరోపించారు. మొత్తం 14 ప్రత్యామ్నాయ స్థలాలను మైసూరు పరిసరాల్లో కేటాయించారని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు 45 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే సిద్ద రామయ్య వాదన మరోలా ఉంది. ఈ భూమిని తన సోదరుడు తన భార్యకు 1998లోనే బహుమతిగా ఇచ్చారని వాదించారు. అయితే మరో హక్కుల కార్యకర్త స్నేహమయి కృష్ణ తన వాదనలో సీఎం సోదరుడు ఈ భూమిని అక్రమంగా కొనుగోలుచేసి రిజిస్టరు చేయించుకున్నారని, బోగస్ పత్రాలను సాధించి ప్రభుత్వ అధికారుల వత్తాసుతో అక్రమాలకు పాల్పడ్డారని, అందువల్లనే ఈభూమిని 1998లో కొనుగోలు చేసినట్లు చూపించారని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించి సిద్ద రామయ్య భార్య పార్వతి 2014లో తనకు పరిహారం రావాలని కోరడం కూడా వివాదాలకు తావిచ్చింది.

# రాజ్యసభ ఎంపితో చంపయికి గురిపెట్టిన బిజెపి

## 11 స్థానాల్లో బిజెపికే ఛాన్స్, చంపయిని బుజ్జగించేందుకు పావులు కదుపుతున్న హేమంత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తొమ్మిది రాష్ట్రాల పరిధిలోని 12 రాజ్యసభ స్థానాల ఎంపికకకు నోటిఫికేషన్ జారీచేసిన ఎన్నికల సంఘం నామినేషన్లను కూడా స్వీకరిస్తోంది. ఈనెల 21వ తేదీ వరకూ నామినేషన్లకు చివరి గడువుగా ప్రకటించింది. అన్ని స్థానాలకు వచ్చేనెల 3వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. కాంగ్రెస్ ఇప్పటికే తన లీగల్ మేధావి అభిషేక్ మను సింఘ్విని తెలంగాణ నుంచి పోటీకి దించుతోంది. పార్టీ ఈ స్థానం నుంచి సింఘ్వి సులువుగా గెలుస్తారని విశ్వసిస్తోంది. ఇక మిగిలిన 11 స్థానాలు కూడా సులువగానే బిజెపి దక్కించుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ మాజీ నాయకుడు రవ్‌నీత్‌సింగ్ బిట్టు ఇటీవలే కేంద్ర మంత్రివర్గంలో చోటు సంపాదించారు. బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి చవిచూసిన ఆయన ఇపుడు రాజ్యసభకు వస్తున్నాడు. ఇక మిగిలిన పది స్థానాల్లో కేంద్ర మాజీ మంత్రులు ప్రతిమా భైమిక్ త్రిపురనుంచి ఉపేంద్ర కుష్వాహా బీహార్‌నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కిరణ్‌చౌదరి ఇటీవలే బిజెపిలో చేరారు. హర్యానా నుంచి ఆయన రాజ్యసభకు పోటీలో ఉన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి రాజేన్ గోహైన్ అస్సాంలోని రెండు స్థానాల్లో ఒకదానిని అడుగుతున్నారు. ఇక బిజెపి మిత్రులు శివసేన షిండే వర్గం జనతాదళ్ యునైటెడ్ నితీష్‌కుమార్ పార్టీలు ఒక్కోస్థానం మహారాష్ట్ర, బీహార్‌లలో సాధిస్తున్నాయి. ఇపుడు అందరి దృష్టి జార్ఖండ్‌పై పడింది. సీఎం హేమంత్ సోరెన్‌పై ఆయన బంధువు, మాజీ సీఎం చంపై సోరెన్ తిరుగుబాటు చేసారు. బిజెపిలో చేరి ఆయన రాజ్యసభకు వెళుతున్నట్లు సమాచారం. ఆయనతోపాటు అరడజనుకు పైగా ఎమ్మెల్యేలు కూడా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా చంపయి టచ్‌లో ఉన్నారని, వారు కూడా రాష్ట్రప్రభుత్వ అధినేత తీరుతో సంతృప్తిగా లేరని చెపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఛాన్స్ లేనందున వారుసైతం బిజెపిలోకి వచ్చేందుకు చూస్తున్నారు. చంపయి సోరెన్ తిరుగుబాటుతో ఇపుడు జార్ఖండ్‌లోని సోరెన్ ప్రభుత్వం చిక్కుల్లో



పడుతున్నది. సంకీర్ణ కూటమికి 46 మంది ఎమ్మెల్యేల మద్దతో ఉంది. ఎనిమిది మంది ఎక్కువ ఉండటంతో 81 మందిసభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు 38ని దాటేసింది. ఇపుడు చంపయి డజనుమంది ఎమ్మెల్యేలను లాగేసుకుంటే ప్రభుత్వం మైనార్టీలో పడుతుంది. అసెంబ్లీలో ప్రస్తుత బలం 75గా ఉంది. చంపయి సోరెన్‌ను తమవైపు తిప్పుకుంటే రాష్ట్రంలో ఆటో మేటిక్‌గా రాష్ట్రపతి పాలన విధించి ఆతర్వాత అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లవచ్చున్నది బిజెపి ఎత్తుగడగా ఉంది. చంపయి సోరెన్ తిరుగుబాటు జార్ఖండ్‌లోని మూడు జిల్లా లపై ప్రభావం పడుతుంది. తూర్పు, పశ్చిమ సింఘ్‌భమ్‌ల తోపాటు శేరైకేలా ఖార్స్‌వాన్ జిల్లాల్లో చంపయి అనుచరగణమే ఎక్కువ. జెఎంఎం, కాంగ్రెస్‌లో పేరున్న నాయకులందరికీ ఇపుడు బిజెపి వల వేస్తోంది. ఇపుడు చంపయి తిరుగుబాటుతో జార్ఖండ్‌లోని జెఎంఎంకు మైనార్టీ సంక్షోభం తప్పదని తెలుస్తోంది. సీఎం హేమంత్‌సోరెన్ తన ప్రభుత్వం రక్షించుకునేం దుకు తన ఎత్తుగడలు ప్రారంభిస్తున్నారు. చంపయితో టచ్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించి ఆయన్ను బుజ్జగిం చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో రెండునెలల్లో ఎన్నికలు రానున్నందున జార్ఖండ్ రాజకీయాలే ఇపుడు అందరి నోటా వినిపిస్తున్నాయి.



## ఎన్సీఎల్ సిఎండి, సీవీవో ఇళ్లు, ఆఫీసులపై సిబిఐ దాడులు

# 25చోట్ల దాడుల్లో రూ.3.85 కోట్ల నగదు స్వాధీనం

**భోపాల్, ఆగస్టు 19:** రాష్ట్రంలోని సింగ్రౌలి జిల్లాలో ఉన్న నార్తరన్ కోల్‌ఫీల్డ్స్ సంస్థలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై దాడులు నిర్వహించిన కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ 3.85 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. మొత్తం 25 ప్రాంతాల్లో సిబిఐ ఆకస్మిక దాడులుచేసి ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో ఎన్‌సిఎల్ సిఎండి చీఫ్ విజిలెన్స్ అధికారుల ఇళ్లు కార్యాలయాల్లోకూడా నిర్వహించారు. ఎన్సీఎల్ ఛైర్మన్ ఎండి సెక్రటరీగా ఉన్న సుబేదార్ ఓఝా ఇంటినుంచి భారీ మొత్తంలో నగదును స్వాధీనంచేసుకున్నారు. ఈ సొమ్ములు అనేక మంది కాంట్రాక్టర్లనుంచి అక్రమంగా వసూలుచేసారని, వారికి అనుచిత లబ్దిని చేయడం ద్వారా ఈ మొత్తాలు పొందారని సిబిఐ తేల్చింది. అలాగే ఇందుకు సంబంధించి మధ్యవర్తిగా వ్యవహరించిన సింగ్రౌలిలోని సంగం ఇంజనీరింగ్ యజమాని రవిశంకర్‌సింగ్‌ను కూడా సిబిఐ అరెస్టుచేసింది. సింగ్రౌలిలోని ఎన్‌సిఎల్‌కు అనేకమంది కాంట్రాక్టర్లకు మధ్య సింగ్ దళారీగా వ్యవహరిస్తున్నాడు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు, ఎన్‌సిఎల్ ధికారులకు సాయం చేస్తూ వారికి లంచాలు సేకరించి ఇస్తూ తన లాభం కూడా చూసుకుంటున్నట్లు సిబిఐ గుర్తించి ఆతడిని అరెస్టు చేసింది.

# గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఇండియా కూటమి కృషి

## ఉబెర్ క్యాబ్‌డ్రైవర్ కుటుంబంతో రాహుల్ భోజనం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గిగ్ వర్కర్ల దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించేందుకు కచ్చితమైన విధానాలను రూపొందిస్తున్నాయని వెల్లడించారు. అలాగే ఇండియా కూటమి దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల ఉబెర్ క్యాబ్‌లో ప్రయాణించారు. క్యాబ్‌డ్రైవర్‌తో మాట్లాడిన విడియోను కాంగ్రెస్ అగ్రనేత ఎక్స్‌వేదికగా పోస్టుచేసారు. తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం లాంటి పరిస్థితులు వీరి జీవితాలను ఇక్కట్లపాలుచేస్తోందని ఆందోళన వ్యక్తంచేసారు. భారత గిగ్‌వర్కర్ల దుస్థితి ఇలా ఉందని వెల్లడించారు. ఉబేర్‌లో ప్రయాణిస్తున్న సమయంలో తాను క్యాబ్‌డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తోమాట్లాడానని తెలిపారు. ఆ తర్వాత ఆతని కుటుంబాన్ని కూడా కలిసానని, వారి పరిస్థితినిచూసాక డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు వంటి గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగించాయన్నారు. వారు కేవలం ప్రతిరోజు వచ్చే సంపాదనతోనే



బతుకును వెళ్లదీస్తున్నారన్నారు. పొదుపు చేయలేరు. కుటుంబభవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేకుండాపోయిందన్నారు. ఇలాంటివారి సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కచ్చితమైన విధివిధానాలను రూపొందించి న్యాయంజరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విడియో11 నిమిషాలకుపైగా ఉంది. రాహుల్ గాంధీ ఉబేర్ యాప్ ద్వారా ట్యాక్సీని బుక్‌చేసుకున్న అనంతరం క్యాబ్‌లో ప్రయా ణించారు. క్యాబ్‌డ్రైవర్ యుపిలోని ఇట్టావాకు చెందిన వ్యక్తి. ఆతడు గ్రాడ్యుయేషన్, ఐటిఐ చేసినట్లుగా రాహుల్ గాంధీతో చెప్పాడు. తన ప్రయాణం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ క్యాబ్‌డ్రైవర్ పిల్లలకు ఒక గిఫ్ట్ ఇచ్చారు. మరుసటిరోజు ఢిల్లీలోని ఒక హోటల్‌లో క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో కలిసి భోజనం చేసారు. దీనితో ఆ కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

# ముగిసిన 43 రోజుల అమర్‌నాథ్ యాత్ర




**శ్రీనగర్, ఆగస్టు 19:** ప్రతి ఏటా అత్యంతభద్రత నడుమనిర్వహించే అమర్‌నాథ్‌యాత్ర సోమవారంతో ముగిసింది. జమ్ముకాశ్మీర్‌లోని అత్యంత పవిత్రమైన శివలింగ దర్శనం నేటితో ముగిసింది. సుమారు ఐదు లక్షలమందికిపైగా యాత్రీకులు దేశం నలుమూలలనుంచి ఈ యాత్రకు వచ్చి మహాశివుడి పవిత్ర శివలింగ దర్శనం చేసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ హిమాలయాల్లో ఉనన అమర్‌నాథ్ గుహకు పవిత్రమైన ఛారిముబారక్‌ను తెచ్చారు. 43రోజుల పవిత్ర యాత్రకు సోమవారంతో తెరపడింది. 3880 మీటర్ల ఎత్తులో దక్షిణకాశ్మీర్‌లోని హిమాలయాల్లో కొలువైన ఈయాత్రకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. గత జూన్ 29వ తేదీ ప్రారంభించిన ఈ యాత్ర సోమవారంతో ముగిసింది. పవిత్ర సాధువులబృందం ఆధ్వర్యంలో మహంత్ దీపేంద్రగిరి ఛారి ముబారక్‌ను తోడ్కొని వచ్చి పవిత్ర గుహకు చేర్చారు. ఒకరాత్రి మొత్తం పంచతరణిలో గడిపిన తర్వాత ఈ ఛారిముబారక్ శివలింగ గుహకు చేరింది. గతంలో జరిగిన యాత్రలన్నింటికంటే ఈసారి ఐదులక్షలమంది యాత్రీకులు వచ్చారు. సుదీర్ఘ నిడివి కలిగిన అనంతనాగ్‌లోని పహల్గాం ట్రాక్‌నుంచి కూడా ఎక్కువమంది పాల్గొన్నారు. తక్కువ దూరం ఉన్న గండేర్‌బాల్‌జిల్లాలోని బల్తాల్ ట్రాక్‌మీదుగా కూడా లక్షలమంది యాత్రీకులు చేరారు. మొత్తం 43రోజులపాటు ఈ యాత్ర కొనసాగింది. శ్రావణ పూర్ణిమ కూడా ఒకేసారి రావడం, రక్షాబంధన్ రెండు ఒకేరోజు కావడంతో ఛారి ముబారక్‌ను పవిత్ర అమర్‌నాథ్‌జి గుహకు సూర్యోదయానికి ముందే తీసుకువచ్చారు. సూర్యోదయం కాగానే పూజలు ప్రారంభించారు. పూజాధికాలు మొత్తం ముగించిన తర్వాత అమర్‌నాథ్ యాత్రముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.

# హత్యాచార ఘటనతో కలవరపడుతోన్న టిఎంసి

## అభిషేక్ బెనర్జీ చురుగ్గా లేకపోవడంపై చర్చ

**కోల్‌కతా, ఆగస్టు 19:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీదీ రాజీనామా చేయాలని రాజకీయ ప్రత్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సొంత పార్టీ నేత ఒకరు పలు అనుమానాలు వ్యక్తంచేయడం తృణమూల్ కాంగ్రెస్‌ను షాక్‌కు గురిచేసింది. అభిషేక్ బెనర్జీ మాత్రం చురుగ్గా కనిపించడం లేదు. దాంతో పార్టీలో అంతర్గతంగా లుకలుకలున్నాయని వార్తలు వస్తున్నాయి. అభిషేక్ ఎక్కడ? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హత్యాచార ఘటన జరిగిన తర్వాత అభిషేక్ పరిమిత స్థాయిలో మాత్రమే సోషల్ మీడియాలో స్పందించారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వేళ వైద్యులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. శాంతియుతంగా జరుగుతోన్న నిరసనలో చేరిన కొందరు వ్యక్తుల వల్లే ఆర్జీకార్ ఆసుపత్రిలో అర్ధరాత్రి విధ్వంసం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ఆ విధ్వంసకాండను ఖండిసూనత అభిషేక్ స్పందించారు. బాధ్యులను శిక్షిం చాలని కోల్‌కతా పోలీసుల్ని కోరారు. అయితే ఈ కేసులో దోషులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మమతా బెనర్జీ ర్యాలీ చేపట్టారు. దానికి మాత్రం అభిషేక్ హాజరుకాలేదు. ఈ తరుణంలో టిఎంసి నేత పెట్టిన పోస్టు మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నాయి. మేం దీదీ నాయ కత్వం లో పోరాడతాం. ఈ సమయంలో అభిషేక్ క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాం అంటూ ఆ పార్టీ నేత కునాల్ ఘోష్ అన్నారు. అభిషేక్ సోషల మీడియాలో పోస్టులు పెడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం కనిపించడంలేదు. ఇదే పార్టీలో విభేదాలున్నాయనే వార్తలకు కారణమైంది. ప్రస్తుతం బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ స్థానం నుంచి అభిషేక్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ రాష్ట్ర రాజకీయాల్లో, తృణమూల్ కు దీదీ వారసుడిగా పేరుంది. అయితే వైద్యకారణాలతో రాజకీయ నుంచి స్వల్ప విరామం తీసుకుం టున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థా యిలో ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడానికి ఈ సమయాన్ని కేటా యిస్తానని తెలిపారు. కానీ పార్టీకి క్లిష్ట సమయంలో ఆయన మౌనంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది.






# చెట్టుకు రాఖీ కట్టిన బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా, ఆగస్టు 19:** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేళ బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఓ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్‌శర్మతో కలిసి రాజధాని వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బీహార్‌లో పచ్చదనం, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం 2012 నుంచి రక్షాబంధన్‌ను బీహార్ వృక్ష సురక్షా దివస్‌గా పాటిస్తోందని సిఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పర్యావరణాన్ని సంరక్షిస్తాం. రాష్ట్ర ప్రభు త్వం జల్‌జీవన్ హరియాలి మిషన్ కింద మొక్కలు నాటడంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది అని సిఎంవో పేర్కొంది. సోదరభావాన్ని ప్రతిబింబించే రాఖీపండుగ రోజున మన అన్నదమ్ములకు, ఇతర కుటుంబ సభ్యులకే కాదు, పచ్చని ప్రకృతికీ రక్షకట్టే సంప్రదాయం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఉంది. మన ఆరోగ్యాన్ని సంరక్షించే ఈపచ్చని తల్లిని సురక్షితంగా ఉంచుకోవడం మన కనీస ధర్మం. ఈ ఆలోచనతోనే అక్కడి ప్రజలు రాఖీ పౌర్ణమి రోజున దగ్గరలోని అడవి వద్ద పెద్దఎత్తున గూమిగూడా, చెట్లు, మహావృక్షాల కొమ్మలు, కాండాలకు రక్ష కడుతుంటారు. దీన్ని జంగిల్ రక్షాబంధన్‌గా పిలుస్తారు. ఈ ఆచారం 2004 నుంచే ప్రారంభమైందని, పర్యావరణపరిరక్షణను పాటించడంతోపాటు దీనిప్రాముఖ్యాన్ని ఇతర రాష్ట్రాలు, దేశాలకు చాటి చెప్పాలన్న ముఖ్యఉద్దేశంతో ఈ పండుగను ఏటా జరుపుకొంటున్నట్లు అక్కడి ప్రజలు చెబుతారు.

# రోహతక్ వైద్యవిద్యాలయంలో పిజి విద్యార్థినిపై లైంగిక దాడి

## గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**రోహతక్, (హర్యానా), ఆగస్టు 19:** రోహతక్‌లో ఉన్న పిజిఐఎంఎస్ సంస్థలో ఒక దంత వైద్య విద్యార్థినిని కిడ్నాప్‌చేసి అదే సంస్థలోని రెసిడెంట్ వైద్యులు లైంగికదాడిచేసారని ఫిర్యాదు చేరడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసారు. ఈ సంఘటన ఈనెల 16వ తేదీ జరిగింది. వైద్యశాస్త్ర పోస్టుగ్రాడ్యుయేట్ సంస్థ (పిజిఐఎంఎస్)లోచదువుతున్న ఈ విద్యార్థినిని సంస్థలోని రెసిడెంట్ వైద్యుడే అత్యాచారం చేసినట్లు ఆమె కుటుంబసభ్యుల సమక్షంలో పోలీసులకు వాగ్మూలం ఇచ్చింది. పోలీసులు వెంటనే అప్రమత్తం అయి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాస్థాయి న్యాయసేవా సంస్థప్రతినిధులు, కుటుంబసభ్యుల సమక్షంలో బాధితురాలి సాక్ష్యం తీసుకున్నామని, కేసు నమోదుచేసి నిందితుడిని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షలకు కూడా పంపించామని, జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌సమక్షంలో సాక్ష్యం కూడా తీసుకున్నామని, నిందితుడు అదే సంస్థలో పిజి విద్యార్థి అని బాధితురాలితో గత కొద్దినెలలుగా పరిచయం ఉన్నవాడేనని పోలీసులు తెలిపారు. అయితే బాధితురాలు తన ఫిర్యాదులో అత్యాచారం జరిగిందని చెప్పలేదని మేజిస్ట్రేట్‌ముందు కూడా అదే చెప్పిందన్నారు. నిందితుడు ప్రస్తుతం మా అదుపులోనే ఉన్నాడని, మరిన్ని ఆధారాల కోసం తమ బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. తనపై భౌతిక దాడి జరిగిందని ఈ విద్యార్థిని చెప్పినట్లు పోలీసులు చెపుతున్నారు. సీనియర్ పోలీస్ అధికారులు కూడా పిజిఐఎంఎస్‌కు వెళ్లి మొత్తం విచారణ చేసారని, సంస్థ ఆవరణలో పరిస్థితులను కూడా ఆరా తీసినట్లు తెలిపారు.



# ఉద్దంపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ఆర్మీ అధికారి మృతి

**శ్రీనగర్, ఆగస్టు 19:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలు పెరిగిపోతున్నాయి. ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడిన వేళ భద్రతా బలగాలు ఏరివేత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసాయి. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పారామిలిటరీ అధికారి ఒకరు చనిపోయారు. ఉద్ధంపూర్‌లోని దాడు ప్రాంతంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా విరుచుకుపడటంతో సిఆర్‌పిఎఫ్ దళాలు అప్రమత్తం అయ్యాయి. స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ దళంపైనే ఉగ్రదాడి జరగడంతో జమ్ముకాశ్మీర్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ ఆప్రాంతంలో ప్రారంభం అయింది. తాజా ఎన్‌కౌంటర్ జమ్ము ప్రాంతంలోజరిగింది. కాశ్మీర్‌తో పోలిస్తే కొంతకాలంగా జమ్ములో స్తబ్దుగానే ఉంది. పీర్ పంజాల్ ప్రాంతంలో ఇటీవలి కాలంలో దక్షిణ ప్రాంతంవైపు దాడులు భారీగాపెరిగాయి. ఈ ప్రాంతం మొత్తం దట్టమైన అడవులు, ఎత్తయిన శిఖరాలు ఉండటంతో ఉగ్రవాదులకు స్థావరాలుగా మారుతున్నాయి. ఈనెల 14వ తేదీ ఆర్మీఅధికారి కెప్టెన్ దీపక్‌సింగ్ ఎన్ కౌంటర్‌లో చనిపోయారు. జమ్ముకాశ్మీర్‌లోని దోడా ప్రాంతంలో జరిగింది. ఒక పౌరుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. మరోసారి గాలింపు చేస్తున్న సమయంలో శివ్‌ఘర్ అస్సార్ బెల్ట్ ప్రాంతంలో ఒక అధికారికి బుల్లెట్ గాయాలయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులు పెరుగుతుండటంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎన్ఎస్ఎ చీఫ్ అజిత్‌దోవల్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో నిఘా సంస్థల హెచ్చరికలు కూడా పెరిగాయి. హైవేలు, ఇతరకీలక రహదారులు టార్గెట్‌గా ఈ దాడులు జరుగుతున్నాయి. స్థానిక పోలీసులతో కలిసి కేంద్రం సిఆర్‌పిఎఫ్ దళాలను మరింతగా మొహరించింది.



# ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్ ఎన్నికకు పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్

**ఇస్లామాబాద్, ఆగస్టు 19:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఆయన సహాయకుడు సయిూద్ జుల్ఫీబుఖారీ వెల్లడించారు. 71 యేళ్ల ఇమ్రాన్ దరఖాస్తును బుఖారీ ఇప్పటికే దాఖలు చేశారు. ఈ ఎన్నికలు అక్టోబరులో జరగనున్నాయి. ఇమ్రాన్ నామినేషన్ విషయాన్ని పాక్ పత్రిక డాన్ ధ్రువీకరించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఛాన్సలర్ పదవి కోసం శతాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ చదివిన ఒకప్పటి విద్యార్థులు, ఉద్యోగులు దీనిలో పోటీ చేయడానికి అర్హులు. ఓటు వేయడానికి వచ్చే విద్యార్థులు కచ్చితంగా అకడమిక్ డ్రెస్‌లో ఉండాలి. కానీ, తాజాగా విశ్వవిద్యాలయం నిబంధనలు సడలించింది. ఇప్పుడు నామినేషన్, ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరిగే వెసులుబాటు కల్పించారు. విశ్వవిద్యాలయంలో చాన్సలర్ అనేది గౌరవ హోదా. ఇమ్రాన్‌ఖాన్ 1970లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనామిక్స్‌లో పట్టా అందుకొన్నారు. గతంలో ఆయన బ్రాడ్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఎనిమిదేళ్లు ఛాన్సలర్‌గా పనిచేశారు. ఇక ఆక్స్‌ఫర్డ్‌లో నామినేషన్‌ల దాఖలుకు ఆదివారంతో గడువు ముగిసింది. అక్టోబరులో అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని విశ్వవిద్యాలయం వెల్లడించింది. అక్టోబరు 28న ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరుగుతుంది. వాస్తవానికి ఛాన్సలర్ గౌరవ పదవే అయినప్పటికీ.. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ నియామక కమిటీ అధ్యక్షత వహిస్తుంది. పర్యవేక్షణ, నిధుల సమీకరణ వంటి కీలక అంశాల్లో ముఖ్యపాత్ర పోషిస్తారు. బ్రిటన్‌లోని శక్తిమంతమైన రాజకీయ నాయకులు కూడా ఈ పదవికి పోటీపడిన వారిలో ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఇమ్రాన్ ప్రస్తుతం రావల్పిండిలోని అడియా జైలులో ఉన్నారు. తోషఖానా, సైఫర్, ముస్లిం వ్యతిరేక వివాహం తదితర కేసులకు సంబంధించి దాదాపు యేడాదిగా అక్కడే శిక్ష అనుభవిస్తున్నారు. ఆయన భార్య బుర్షా బీబీ కూడా జైలుశిక్ష అనుభవిస్తున్నారు. ఇమ్రాన్‌పై దాదాపు 200కుపైగా కేసులు నమోదయ్యాయి.



# గుంటూరు డివిజన్ రైల్వే టిక్కెట్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్

## ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి :డిఆర్ఎం ఎం.రామకృష్ణ

**సచివాలయం. ఆగస్టు 19. ప్రభాతవార్త.** గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్ టిక్కెట్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే కౌంటర్‌లలో 19 ఆగస్టు 2024 నుండి రిజర్వ్ చేయబడిన మరియు అన్ రిజర్వ్ చేయని టిక్కెట్ల కొనుగోలు కోసం అన్ని స్టేషన్లలోని టికెటింగ్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, దీనిని ప్రయాణికులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టడంతో గుంటూరు డివిజన్ పరిధిలో యూటిఎస్ మరియు పిఆర్ఎస్ కౌంటర్ల ద్వారా టిక్కెట్లు కొనుగోలు ఇప్పుడు మరింత సులభమవటంతో పాటు ప్రయాణికులకు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ద్రవ్య లావాదేవీలను తగ్గించడానికి గుంటూరు డివిజన్ డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుందన్నారు. అనేక మార్గల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి జనరల్ బుకింగ్ మరియు రిజర్వేషన్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులను పెంచడానికి రైల్వే టిక్కెట్ల కొనుగోలు కోసం క్యూ ఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) ద్వారా టిక్కెట్ చార్జీని చెల్లించే అదనపు సౌకర్యాన్ని ప్రవేశపెట్టం జరిగిందన్నారు. టిక్కెట్లను తక్షణమే సేకరించడమే కాకుండా నగదును తీసుకెళ్లే అవసరం లేకుండా ఖచ్చితమైన చార్జీను ఇవ్వడంలో ఇది సులభతరం అవుతుందన్నారు. గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలోని టిక్కెటింగ్ కౌంటర్‌లలో టిక్కెట్ విండో వెలుపల ప్రత్యేక పరికరాలు అందించబడ్డాయన్నారు. టిక్కెట్‌ను జారీ చేయడానికి సంబంధించిన అన్ని వివరాలను సిస్టమ్‌లోకి అందించిన తరువాత చెల్లింపును అంగీకరించే ముందు ఈ పరికరాల్లో క్యూఆర్ కోడ్ ప్రదర్శించడుతుందన్నారు. మొబైల్ పోన్‌లో ఉన్న చెల్లింపు యాప్‌ల ద్వారా ప్రయాణికులు దానిని స్కాన్ చేయవచ్చునన్నారు. మొత్తం రసీదుని నిర్ధారించిన తరువాత టిక్కెట్ జనరేట్ చేయబడి ప్రయాణికుడికి జారీ చేయబడుతుందన్నారు.

గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలో ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిహెచ్ ప్రదీప్ కుమార్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర బాబు మరియు కమర్షియల్ అండ్ టెక్నికల్ స్టాఫ్, అధికారులు మరియు సిబ్బందిని డిఆర్ఎం రామకృష్ణ అభినందించారు.



మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ఇంద్రకీలాద్రిపై కోలాహలంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 19, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ సోమవారం కోలాహలంగా జరిగింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఒ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకుచేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ఆగమోక్తంగా పవిత్రోత్సవాలు:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్రోత్సవాల సందర్భంగా ఈనెల 18 నుండి 20 వరకు 3రోజులు అన్ని ఆర్జితసేవలను నిలిపివేస్తున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. 20 వ తేదీ మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వవచనము తో కార్యక్రమం పరిపూర్ణమవుతుందన్నారు.

**- దుర్గమ్మ సేవలో మంత్రి వాసంశెట్టి సుభాష్:** దుర్గమ్మ ను సోమవారం మంత్రి వాసంసెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా ఆలయానికి రాగా వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం మంత్రి మహామండపంలోని 2వ అంతస్తులో నిత్యాన్నదానంలో భోజనం చేశారు. భక్తులనడిగి భోజనం వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

**- దుర్గమ్మవారికి నృత్యార్చన:** ధర్మపథంలో భాగంగా ఆదివారం కళావేదికపై నరసాపురంకుచెందిన ఆదిపరాశక్తి నృత్యనికేతనం నాట్యాచార్యులు వలవల అనంతలక్ష్మి దేవి నేతృత్వంలో శిష్యబృందం సర్వదేవతాస్తుతి, శివ పార్వతి తాండవలాస్యనృత్యకేళి, గణపతికీర్తన, దేవీకీర్తన, అమ్మలగన్నయమ్మ, స్వాగతనృత్యం, కదిరి నరసింహుడ, లింగాష్టకం, దండాలు అమ్మోరుతల్లి, శివపంచాక్షరి స్తోత్రం, దేవీకీర్తన దుర్గమ్మ కనకదుర్గమ్మ, కనకదుర్గావైభవం, మహిషాసుర మర్ధనిస్తోత్రంలకు అనుగుణంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.



గిరి ప్రదక్షణలో భక్తుల భజనలు

## సీమాంధ్ర మీదుగా సికింద్రాబాద్-వేళాంగణి మధ్య మరో ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త** తమిళనాడులోని ప్రఖ్యాతపుణ్యక్షేత్రమైన వేళాంగణికి తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే మరోజత ప్రత్యేక రైలు సర ఈవసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 29, సెప్టెంబర్ 07 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి వెళాంగణి వెల్లే నెంబర్07127 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఉదయం 8:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణిన నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07128 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30, సెప్టెంబర్08 తేదీల్లో 10:45 గంటలకు వేళాంగణి నుంచిబయల్దేరి రెండు రోజు తెల్లవారు ఝూమున 3:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గం మధ్యలో తెలుగు రాష్ట్రాల్లో నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలతోపాటు తమిళనాడులోని ప్రముఖ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# అన్నా క్యాంటిన్ చుట్టూ సమస్యల వలయం

### ముందు ఆటో స్టాండ్: పక్కన వైన్‌షాపు అడ్డంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో నిరు పేదల ఆకలి తీర్చుటకు రెండు అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసారు. ఒకటి ఏరియా ఆసుపత్రికి వెళ్ళు దారిలో ఏర్పాటు చేసారు. ఇది ప్రశాంత వాతావరణంలో ఉంది. ఇక మరో క్యాంటిన్ ఇటు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు, ఉదయం పనులకు వెళ్ళు భవన నిర్మాణ కార్మికులు, వివిధ పనులకు వెళ్ళు కార్మికుల ఆకలి తీర్చటానికి స్వర్ణముఖి నది వద్ద ఉన్న 'అన్నా క్యాంటిన్‌కు' సవాలక్ష సమస్యలు చుట్టుముట్టాయి. అన్నా క్యాంటిన్ ఉంది కానీ కనబడి కనబడనట్లు మారింది. ఇటు ఆటో స్టాండ్ అటు వైన్‌షాపు, ముందు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యలతో ఉంది.



అన్నా క్యాంటిన్ ముందు ట్రాన్స్‌ఫార్మర్

**క్యాంటిన్ పక్కనే వైన్ షాప్:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రజలకు కనబడే అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసిన అధికారులు ఎందుకు పట్టించుకోలేదో ఏమో కాని పక్కనే వైన్ షాపును గుర్తించలేదేమో? ఇక గతంలో అన్నాక్యాంటిన్ బాగా కనబడేది. ట్రాఫిక్ అంటూ పోలీసులు దేవస్థానంకు సంబంధించిన భక్తులకు తిరుపతి నుంచి వచ్చే వారికి స్టాపింగ్ ఏర్పాటు చేసారు. ఇక పెండ్లిమండపం వద్ద ఉన్న రోజు వారి కూలీల అడ్డాను ఇక్కడే ఏర్పాటు చేసారు. ఇక ఆటో స్టాండ్ ఇక్కడే. ఖాళీ స్థలం కనబడితే చాలు అన్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయటం ఆనవాయితిగా మారి ఇక్కడ రెండు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసారు. ఇది ప్రమాదకరం. ఇలా సమస్యలన్నీ ఒకే చోట గుమిగూడినట్లు చోటు చేసుకున్నాయి. అన్నా క్యాంటిన్ ఎంతో మహోన్నత ఆశయంతో ఏర్పాటు చేసారు. పక్కనే ప్రభుత్వ వైన్ షాపును ఏర్పాటు చేసారు. దానిని ఎత్తించాలని గతంలో ప్రయత్నాలు జరిగాయి. కానీ ప్రభుత్వం మారింది కానీ వైన్ షాపు మాత్రం శాశ్వతంగా అక్కడే నిలిచింది. అన్నా క్యాంటిన్ మూతపడింది. కొత్త ప్రభుత్వం వచ్చింది. అన్నా క్యాంటిన్ తెరచుకొనుటకుముస్తాబైంది. కానీ చుట్టూ సమస్యలు రాహుకేతువుల్లా చుట్టు ముట్టి ఉన్నాయి. మరి పాలకులు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## బ్రేక్ దర్శనాల పేరుతో తమిళనాడు భక్తులను మోసం

**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు భక్తులకు మూడు విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తామని నమ్మించిన ఐదుమంది దళారులు 15వేల రూపాయలు తీసుకుని నకిలీ పాతటిక్కెట్లు ఇచ్చి మోసంచేశారు. ఇలా చెల్లుబాటుకానీ టిక్కెట్లతో దర్శనాలకు పంపడంతో వైకుంఠమ్‌లో విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. రాయచోటికి చెందిన నవీన్, తమిళనాడుకు చెందిన మరో ముగ్గురు ట్రావెల్స్ సిబ్బంది ఈ దళారీలుగా భక్తులను మోసం చేస్తున్నారు.

దాదాపు 30మంది వరకు భక్తులను ఇలా మోసంచేసినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది. ఇందుకు టిటిడి ఉద్యోగి ఒకరు సహకరిస్తున్నారనేది ఆరా తీశారు. తదుపరి తిరుమల 2టౌన్ పోలీసులకు కేసు అప్పగించారు. ఐదమంది ఈ దళారీ దందాలో ఉన్నట్లు తెలిపారు.

# అన్నా క్యాంటిన్‌కు శిష్టా లోషిత్ రూ.కోటి విరాళం

### చంద్రబాబు,లోకేష్‌ల స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు : లోషిత్

### పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం అభినందనీయం : లోకేష్

**మంగళగిరి, ఆగస్టు 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న కార్యక్రమాలతో ప్రేరణ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడివి కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోషిత్ అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయలు విరాళంగా అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌కు ఈ మేరకు రూ.కోటి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్...శిష్టా లోషిత్‌ను అభినందించారు. లోషిత్ ఇప్పటికే కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. అన్నా క్యాంటిన్ల కోసం లోషిత్ లాంటి పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదన్నది చంద్రబాబు ఆశయమని పేదల ఆకలి తీర్చేందుకు ఎంత ఖర్చుచేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువనేత శిష్టా లోషిత్ మాట్లాడుతూ..5ఏళ్ళుగా జగన్మోహనరెడ్డి పాలనలో పేదలు నరకం చూశారని, ముఖ్యమంత్రి కావడంతో వారి కళ్ళల్లో ఆనందం కనబడుతుందన్నారు.



## స్టీల్ ప్లాంట్‌లో పిడుగు పడి వ్యక్తి మృతి

**విశాఖపట్నం ఆగస్టు 19 , ప్రభాతవార్త** చెదురు మదురు వర్షానికి పిడుగు పడడంతో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ ఉద్యోగి పెంటయ్య (35) సోమవారం విధి నిర్వహణకై స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టియుసి కార్యాలయం వద్దకు చేరుకున్నాడు. వర్షం పడడంతో ఆయన పక్కనే ఉన్న చెట్టుకింద తలదాచుకున్నాడు. అదే సమయానికి పిడుగుపడడంతో పెంటయ్య అక్కడికక్కడే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెల్సుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో కుండపోత

### పది నిమిషాల్లో 17 మి.మీ. వర్షపాతం నమోదు

**శంషాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ విమానాశ్రయంలో సోమ వారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రారంభమై దాదాపు 50 నిమిషాలపాటు కురిసింది. ఈ వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో దాదాపు 35.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా అందులో 17మిమీ వర్షపాతం కేవలం 10 నిమిషాల్లోనే కురిసింది. టెర్మినల్‌లో ఒక ప్రదేశంలోకి నీరు ప్రవేశించగా ఎయిర్ పోర్టు అధికారులు అప్రమత్తమై వెంటనే పైకప్పును తనిఖీచేసి పైకప్పులో ఎటువంటి లీకేజీ లేదా నీటిస్తబ్ధత లేకుండా తగినచర్యలు తీసుకున్నారు.

# వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు

### కెమెరా చేతపట్టి స్వయంగా ఫోటో జర్న లిస్టులను ఫోటోలు తీసిన సిఎం



ఛాయగ్రాహకులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సీఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమేరాను తీసుకుని స్వయంగా సీఎం ఫోటోలు క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సీఎం ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఫోటో గ్రాఫర్లుకు ప్రయోజనం కలిగించే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మీడియా. ప్రింట్ మీడియాలో ఫోటోగ్రాఫర్లు ప్రయోజనాలకు మంచి జరుగుతుందన్నారు. ఒక్క ఫోటోలో వ్యవస్తీకృత అంశాలను వివరించి. ప్రజలను చైతన్యవంతం చేస్తోందన్నారు. ఛాయా చిత్రాల ద్వారా అనేక కీలక సమస్యలపై స్పందించిన ఘటనలున్నాయన్నారు. చూడగానే మొత్తం సామాజిక పరిస్దితిని వివరించే దిశలో అనేక ఫోటోలు ఉంటాయన్నారు. ఫోటో గ్రాఫర్ల శ్రమను తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన టెక్స్ టైల్ పాలసీ

## : బిసి సంక్షేమ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలో నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు రాష్ట్ర చేనేత మరియు జౌళి, బీసీ సంక్షేమ శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రాష్ట్రేతర పెట్టుబడుదారులతో మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తోందన్నారు. ముఖ్యంగా టెక్స్ టైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందుకోసం మౌలిక వసతుల కల్పనతో పాటు రాయితీలు కూడా విరివిరిగా అందజేయనుందన్నారు. పరిశ్రమల ఏర్పాటులో త్వరతగతిన అనుమతులివ్వనున్నామన్నారు. టెక్స్ రంగంలో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల పెరుగుదలకు నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. 2018-23 ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీని గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ పాలసీని పక్కనపడేయడంతో టెక్స్ టైల్ రంగంలోని నూతన పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. దీనివల్ల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాకుండా ఉపాధి కల్పనలోనూ ఆ ప్రభావం పడిందన్నారు. ప్రస్తుత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. దీనిలో భాగంగానే టెక్స్ టైల్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 2018-23 పాలసీని మరింత మెరుగులు దిద్ది నూతన పాలసీని తీసుకురానున్నామన్నారు. ఇందుకోసమే పెట్టుబడు దారులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇచ్చే సలహాలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగంలో ఉన్న పరిశ్రమల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దేశంలో సిల్క్ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో, కాటన్ ఉత్పత్తిలో ఆరో స్థానంలో , జనపనార ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రం 9 టెక్స్ టైల్ , అపెరల్ పార్కులున్నాయన్నారు. వాటిలో ఆరు ప్రభుత్వ రంగంలో ఉండగా మూడు ప్రైవేటు రంగంలో ఉన్నాయాన్నరు. 146 మెగా టెక్స్ టైల్ ఇండస్ట్రీలు 18,500 యూనిట్లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్రో టెక్స్ టైల్స్ జియో టెక్స్ టైల్, మొబైల్ టెక్స్‌టైల్ కు అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రంలో టెక్స్ టైల్ మరియు అపెరల్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత ఆహ్వానం పలికారు. టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులకు చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని టెక్స్ టైల్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారరు. పెట్టుబడులతో పాటు ఉపాధి అవకాశాలు పెంచడమే తమ ప్రభుత్వ నూతన పాలసీ లక్ష్యమన్న మంత్రి సవిత స్పష్టం చేశారు. తమ సమస్యలను కూడా మంత్రి సవిత స్పందిస్తూ, స్టేక్ హోల్డర్ల ఆలోచనలు , సూచనలు కొత్త పాలసీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయా సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె సునీత జేడీ, శ్రీకాంత్ ప్రభాకర్ రాష్ట్ర రాష్ట్రేతర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



నారా లోకేష్‌కు రాఖీ కడుతున్న మంత్రి సవిత

# తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించింది

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి మృతి

**నర్సింహులపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి మృత్యువుతో పోరాడుతున్న ఓ యువతి ఆఖరి సారిగా తన తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. రాఖీ పౌర్ణమి రోజు తమ్ముడికి రాఖీ కట్టాలనే కోరిక తీరకుండానే తాను చనిపోతానేమో అనుకున్న ఆ యువతి తన తోడబుట్టిన తమ్ముడితో పాటు వరసకు తమ్ముడైన పెదనాన కొడుకుకు కూడా రాఖీపౌర్ణమికి రెండు రోజుల ముందే రాఖీలు కట్టింది. ఆ తెల్లవారే ఆదివారం రోజు ఆ యువతి తుదిశ్వాస విడిచింది. ఈ విషాద ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. వివరాలిలా ఉన్నాయి. ఆకతాయిల వేధింపులతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహబూ బాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం లాలితండాకు చెందిన ఓ యువతి (17) కోదాడలో పాలిటెక్నిక్ చదువుతోంది. ఖమ్మంకు చెందిన ఓ యువకుడు తనను ప్రేమిస్తున్నానని వేధింపులకు గురిచేస్తుండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోయిన ఆ యువతి చివరకు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సమాచారం అందుకున్న ఆమె కుటుంబ సభ్యులు వెంటనే యువతిని ఆసుపత్రిలో చేర్పించారు. తన పరిస్థితి సీరియస్‌గా ఉందని అర్థం చేసుకున్న ఆ యువతి ఆ పరిస్థితిలో కూడా రాఖీ పౌర్ణమి గురించి ఆలోచించింది. తన తమ్ము డికి రాఖీ కట్టకుండానే కన్ను మూ స్తానేమో అనుకుంది. తమ్ముడికి రాఖీ కట్టాలన్న తన కోరికను తన వాళ్లకు చెప్పుకుంది. అక్కను చూసేందుకు ఆసుపత్రికి వచ్చిన తన తమ్ముడితో పాటు తన పెదనాన కుమారుడికి కూడా శనివారం రాఖీలు కట్టింది, తమ్ముడిని దగ్గరకు తీసుకొని ముద్దాడింది. మృత్యువుతో పోరా డుతూ ఆ యువతి కన్ను మూసింది.

## పండుగ పూట విషాదం విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి

**కారేపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాఖీ పండుగ వేళ ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బస్వాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుద్ఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాధగా మిగలటంతో గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం గ్రామ పంచాయతీ బస్వాపురానికి చెందిన బానోతు శమీనా(36), భర్త బానోతు శ్రీను(40) దంపతులు సోమవారం ఇంటివద్ద విద్యుత్‌షాక్‌కు గురికావడంతో మృతి చెందారు. బానోతు శమీనాకు దండెంపై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్‌కు గరైంది. అక్కడే ఉన్న భర్త గమనించి ఆమెకు గుండె జబ్బు ఉండటంతో అలా ఉండి పోయిందేమోనని భావించి మంచంపైకి తీసుకవద్దామని ఆమెను పట్టుకున్నాడు.

# దుర్గకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాసట

### బాలికకు అన్ని విధాలా అండగా నిలవాలని కలెక్టర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తల్లి ఆత్మ హత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండ లం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి(36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ(11) అనాధగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేక పోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా, వైద్య ఇతర అవసరాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవన్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు బాలికకు ఉచిత విద్య అందించేం దుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్య, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. అనాధగా మారిన చిన్నారి దుర్గకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండగా నిలిచారు. నిర్మల్ జిల్లాలోని తానూర్ మండలం బెల్ తారోడాకు చెందిన దుర్గ తల్లిదండ్రులను కోల్పోయింది. దుర్గకు తమ ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష సాయం చేశారు.

# ధరణి తప్పులు ఆర్‌ఓఆర్ చట్టంతో వెలుగులోకి




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

## రైతులు కోలుకోలేనివిధంగా బిఆర్ఎస్ పాలనలో అప్పలపాలు

## ప్రజాప్రభుత్వం ఇది.. నాలుగ్గోడల మధ్య సర్కారు కాదు

### జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 'ధరణి'తో బిఆర్ఎస్ పాలకులు చేసిన తప్పులు ఆర్వోఆర్ చట్టం అమలుతో బయటపడుతాయని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ గురించి హరీశ్‌రావు ఎక్కడికి వస్తారో రండి చర్చపెడుదాం అని కోదండరెడ్డి సవాల్ చేశారు. పదేళ్లలో మీరు రైతులకు చేసింది ఏమిటీ మేము ఎనిమిది నెలలలో రైతులకు చేసింది ఎంతో సమాచారం తీద్దాం అని ఆయన అన్నారు. 2018-24మధ్య వ్యవసాయేతర భూములకు రైతు బంధు కింద 25676కోట్లరూపాయలు చెల్లించారని కోదండరెడ్డి ఆరోపించారు. అందు లో మీ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తం డబ్బు చెందింది. ఔటర్‌రింగ్ రోడ్‌కు భూమి కోల్పోతే నష్ట పరిహారం అప్పుడు వచ్చింది మొన్నటి వరకు రైతుబంధు కూడా వచ్చిందని ఆయన అన్నారు. మీ ప్రభుత్వం మాదిరి నాలుగుగోడల మధ్య కుర్చి నిర్ణ యాలు మా ప్రభుత్వం తీసుకోదు అని ఆయన తెలిపారు. రైతులకు రెండు లక్షల పైచిలుకు రుణం ఉంటే పైనున్న మొత్తం చెల్లిస్తే -2 లక్షలు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుంది. రైతాంగాన్ని అనవసరంగా కన్ఫ్యూజన్ చేయ కండి అని ఆయన హితవు చెప్పారు. ధరణి మూలంగా ఎన్నో కుటుం బాలు రోడ్డునపడ్డాయి. రైతులు కోలుకోని విధంగా మీపాలనలో అప్పుల పాల య్యారని ఆయన ఆవేదన చెందారు. మీ వద్ద వాస్తవంగా రుణం మాఫీ కానీ రైతుల జాబితా ఉంటే ప్రభుత్వానికి పంపండి కానీ గాలిమాటలు మాట్లడటం కాదు అని ఆయన అన్నారు.

## 80వ జయంతి సందర్భంగా రాజీవ్‌సద్భావన యాత్ర..

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

### రాజీవ్ విగ్రహంపై కెటిఆర్ అక్కసు మానుకోవాలి: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా రాజీవ్ సద్భావన యాత్రను చేపడుతున్నామని దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా ఆహ్వానించామని పిసిసి మాజీ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుపై కెటిఆర్ అక్కసు వెల్లగక్కడం మానుకోవాలని వి.హనుమంతరావు హితవు చెప్పారు. సంజయ్‌గాంధీ స్థాపించిన యువజన కాంగ్రెస్ ద్వారానే కదా మీ అయ్యా, చంద్రబాబు, నేను రాజకీయాల్లోకి వచ్చింది అని ఆయన గతంను గుర్తుచేశారు. ప్రతి నెల ఒక అమ్మాయికి అబ్బాయికి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వెయ్యి రూపా యల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ విగ్రహం, అంబెద్కర్‌విగ్రహం మీదుగా రాజీవ్ సద్భావన యాత్ర సాగుతోందని అన్నారు. రాజీవ్ జయంతి వేడుకలకు రావాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా లేఖ రాశానని తెలిపారు.

### విగ్రహం జోలికివస్తే కార్యకర్తలు తాట తీస్తారు: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

రాజీవ్‌గాంధీ విగ్రహం జోలికి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తాటతీస్తారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ హెచ్చ రించారు. సోమవారం జలసౌధలో మీడియాతో మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ పేరు తీసే స్థాయి కెటిఆర్‌కు లేదని హితవు చెప్పారు. కెటిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయని అధికారం పోయి నా అహంకారం తగ్గలేదని అన్నారు. కెటిఆర్ నోటికివచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఉర్కోమని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీకి తెలం గాణకు ఏం సంబంధం అంటావా? కెటిఆర్ నీ ప్రశ్నతో మా రక్తం మరుగుతోంది ఆగ్రహపడు తోంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన జరుగు తోంది త్వరలోనే సెక్రటేరియట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

### పనికిమాలిన మాటలు బంద్‌చేయ్ కెటిఆర్ : అంజన్‌కుమార్ యాదవ్

హైదరాబాద్ అభివృద్ధికి అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ కృషి ఉంది పనికిమాలిన మాటలు బంద్‌చేయ్ కెటిఆర్ ప్రజలు మిమ్మల్ని తరిమికొడుతరు జాగ్రత అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ విమర్శిం చారు. రాజీవ్‌గాంధీ విగ్రహంను టచ్‌చేసే దుమ్ముందా అని ప్రశ్నిం చారు. హైదరాబాద్‌లో ఐటి ఇండస్ట్రీ వచ్చింది రాజీవ్‌గాంధీ పుణ్యం వల్లే అని ఆయన అన్నారు.

# అదానీ వ్యవహారంపై జెపిసి ఏర్పాటు చేయండి

### 22న ఇడి కార్యాలయాల ముందు నిరసన

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్




**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నుంచి అమరవీరుల స్థూపం నుంచి ఇడి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపడు తామని ఆయన ప్రకటించారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా ఎమ్మెల్యేలు,ఎంపిలు,ఎమ్మెల్సీలు కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆదానీ తన షేర్ల విలువ కృత్రిమంగా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. సెబిఛైర్మన్ మాధవి భర్తకి ఆదానినీ కంపెనీ షేర్ల బదలాయింపు కూడా జరిగిందని మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఆదాని వ్యవహారంలో జెపిసి వేయడానికి కేంద్రం ఎందుకు ముందుకు రావడంలేదని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇడి కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున వేల సంఖ్యల్లో హాజరై నిరసన ర్యాలీలు చేపట్టాలని ఆయన కోరారు. తెలం గాణలో ఆదాని పెట్టుబడులకు నిరసన ర్యాలీకి సంబంధం లేదని ఆయన చెప్పారు. ఆధాని పెట్టుబడులు పెడుతామని చెప్పారు కానీ ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకోలేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు దీనికి సంబందంలేదు ఎవరైనా పెట్టుబడులుపెట్టుకోవచ్చు అని అన్నారు.




ప్రపంచ శాంతి పురస్కారాలు అందుకున్న సీతారాం ఏచూరి, డి.రాజా, యాదవ్‌రెడ్డి. చిత్రంలో దిడ్డి సుధాకర్ తదితరులు

## హైదరాబాద్ అదానీ ఏయిరో స్పేస్ సెంటర్ నుంచి ఆయుధ సామాగ్రి పంపిణీ

### ప్రపంచ శాంతి పురస్కారగ్రహీతలు ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి సంఘం 75వ వార్షికోత్సవాలు సోమవారం ఢిల్లీలోని సుర్జీత్‌భవన్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం అధ్యక్షవర్గం సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్య క్షతన జరిగాయి. ఈ సభలో రొమేష్‌చంద్ర ప్రపంచ శాంతి పురస్కారాన్ని ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షుడు పల్లబ్‌సేన్ గుప్తా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డితోపాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్య దర్శి డి.రాజా, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిలకు అందజేశారు. ప్రపంచ శాంతి సంఘం ప్రపంచంలోని 120 దేశాల సభ్య త్వంతో ఏథెన్స్‌ను కేంద్రంగా 'యుద్ధం వద్దు-శాంతి ముద్దు', డిఫెన్స్‌కు బడ్జెట్ తగ్గించి విద్యా, వైద్యంకు ఖర్చు చేయాలని పర్యావరణాన్ని కాపాడు కుందాం, సంఘానికి గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన రమేష్‌చంద్ర గౌరవార్థం శాంతి ఉద్యమంలో పనిచేసిన వారికి ప్రపంచ శాంతిపురస్కారాలు అంద జేయడం జరిగిందని పల్లబ్‌సేన్‌గుప్తా చెప్పారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి పురస్కారాల గ్రహీతలు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతిదేశం రోజు రోజుకు డిఫెన్స్‌కు బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నదని ఇది మంచి పరిణామం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు యుద్ధ సామాగ్రి అమ్ముకోవడానికి యుద్ధాలను ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ అదానీ ఏయిరో స్పేస్ సెంటర్ నుంచి ఆయుధ సామాగ్రి పంపిణీ చేస్తున్నదని దీన్ని తక్షణమే అపాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో 16 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై సంఘం ప్రధానకార్యదర్శి అరుణ్‌కుమార్, కార్యక్రమాల సమీక్ష ప్రధాన కార్యదర్శి హరచాంద్‌సింగ్ భట్ తదితరులు భవిష్యత్ కార్యక్రమమాల రిపోర్ట్‌ను పల్లబ్‌సేన్‌గుప్తా సభలో ప్రవేశపెట్టారు.

## ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్

### వేడుకల్లో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం అన్నారు. సోమవారం టీజేఎస్ కార్యాలయంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో కోదండరాం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ఈ వేడుకలు వేదికగా నిలిచి మానవీయ విలువలను పెంపొందిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ పండుగ ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడే విధంగా కుటుంబాల ఐక్యతను పెంచే విధంగా తద్వారా ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

కోదండరాంకు రాఖీలు కట్టిన వారిలో టీజేఎస్ మహిళా నేతలు గీతాంజలి, పుష్పలత, శాంతాబాయి, శివలక్ష్మి, సూరపురెడ్డి రాణి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీఎల్వీ, ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, దీపాదాస్ మున్షీ, ఎంపి కావ్య.. చిన్నారులు కూడా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ కావ్య,ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, రాగమయి,కార్పొరేషన్ చైర్మనులన బండ్రు శోభారాణి, నేరెళ్ల శారద,కాల్వ సుజాత తదితరులు రాఖీలు కట్టారు. వినికిడి సమస్యతో బాధపడుతూ ప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం రాఖీలు కట్టి తమ అభిమానం చాటుకున్నారు. వినికిడి సమస్య ఉన్న ఐదేళ్లలోపు పిల్లలకు సర్జరీలు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు. దీంతో హైదరాబాద్ కోటీలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఖరీదైన వినికిడి యంత్రాలు, సర్జరీలు చేయించు కున్న వారికి ఎల్‌వోసీ, సిఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలిస్తోంది.

చికిత్సల అనంతరం ఉచితంగా వినికిడి యంత్రాలతో పాటు ఏడాది పాటు ఆయిడిషన్స్ వెర్బల్ థెరఫీ(ఏవిటీ) అందిస్తారు. ఇటీవల ఈ సర్జరీలు చేయించుకున్న పలువురు చిన్నారులు ఈఎన్‌టి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ ఆచార్య,వైద్యురాలు డికె వీణ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ పిల్లలకు శస్త్రచికిత్సలు చేయించినందుకు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపారు.

# ప్రభుత్వంపై ఆర్థికభారం పడకుండా పూడికతీత

### ఇపిసి విధానంలో అన్ని జలాశయాల్లో ఒకేసారి పూడికతీత

### కేబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో మంత్రుల నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా పూడికతీత పనులు చేపట్టాలని కేబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు. సోమవారం జలసౌధలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కెబినెట్ సబ్‌కమిటి మీటింగ్‌లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్‌మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటపారుదల, రెవెన్యూ, ఖనిజాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనంతరం విలేఖరులకు మీటింగ్ వివరాలు వివరిస్తూ తెలంగాణలోని నీటిపారుదల జలాశయాల్లో పూడిక తీత పనులు పకడ్బందిగా చేపడుతామని దీనితో ప్రాజెక్టుల్లో గరిష్టనీటి నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతోందని తెలిపారు. జలాశయాల్లో పూడిక తీత పనులను ఇపిసి విధానంలో చేపడితే నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి అవుతాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కాంట్రాక్టర్లు రావడానికి గ్లోబల్ టెండర్లు పిలిచి అత్యంత పారదర్శకంగా చేపడుతామని ఆయన వివరించారు. ఖనిజాభివృద్ధి సంస్థ జలాశయాల్లో ఉన్న ఇసుక మట్టి నిల్వలు అంచన వేసి మంచి రెవెన్యూ (ఆదాయం) ప్రభుత్వానికి వచ్చేలా మదింపు చేయాలని ఆదేశించామని తెలిపారు. జలాశయాల్లో ఉన్న ఇసుక, మట్టి ఖనిజాలు ద్వారా వచ్చే ఆదాయంతో రిజర్వాయర్ల నిర్వహణ పనులను చేపట్టాలని నిర్ణయించామని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని జలాశయాల్లో పూడికతీత పనులు చేపట్టాలి అన్నిశాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయానలి నిర్ణయించామని ఆయన తెలిపారు.

# వార్తా చిత్రాలకు భావోద్వేగాలను రేకెత్తించే శక్తి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఛాయాచిత్రాల ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అకాడెమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు.

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 19, ప్రభాతవార్త:** వార్తా చిత్రాలకు బలమైన భావోద్వేగాలను రేకెత్తించే శక్తి ఉంటుందని అవి పదాలకంటే వేగంగా ప్రజలను ప్రభావితం చేస్తాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రెవిన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. 185 ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఛాయా చిత్రాల ప్రదర్శనను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. నేటి వార్తల చక్రంలో ఫోటో జర్నలిజం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని, వార్తా పత్రికల పేజీలలో ఫోటోలు లేకపోవడం వల్ల ప్రచురణ నిస్తేజంగా, అకర్షణీయంగా ఉండదని మంత్రి అన్నారు. పత్రికల్లో వార్తా కథనాలు మరిచిపోయిన చాలా కాలం తరువాత, గత సంఘటనల గురించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించే సామర్థ్యాన్ని చిత్రాలు కలిగి ఉంటాయని చెప్పారు. వార్తలను, సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం, ప్రజలకు అందించడంలో జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు సత్యాన్ని తెలియజేసే ప్రయత్నంలో వార్తలను, చిత్రాలను అత్యున్నత పాత్రికేయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా న్యూస్ ఫోటో కాంటెస్ట్ ఫలితాలను ప్రదర్శిస్తూ, ఎగ్జిబిషన్ గత సంవత్సరంలో అత్యుత్తమ, అత్యంత ముఖ్యమైన ఫోటో జర్నలిజం, డాక్యుమెంటరీ ఫోటోగ్రఫీని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్‌అలీ, కె.రామనారాయణ, ఫొటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.హరి, ఉపాధ్యక్షుడు పి.రాంమూర్తి, కోశాధికారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీతినిజాయితీల దార్శనికుడు ప్రొ. కోదండరాం

### ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

### ఎమ్మెల్సీకి ఘనసత్కారం, అభినందన




కోదండరాం అభినందన సభలో పాల్గొన్న చిన్నారెడ్డి, లచ్చిరెడ్డి, రామకృష్ణ, రామచంద్రనాయక్, కోదండరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాపిరెడ్డి, నజఫ్‌అలీ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 19, ప్రభాతవార్త :** నీతి నిజాయితీతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రజల మద్దతు కూడగట్టడంలో కీలకపాత్ర పోషించిన మార్గదర్శి, దార్శనికుడు ప్రొఫెసర్ కోదండరాం సర్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. టీజెసి ఛైర్మన్‌గా కోదండరాం ఎన్నికైన తర్వాతే తెలంగాణ ఉద్యమం ఉవ్వె త్తున లేసిందని, ఆయన నాయకత్వంలోనే సకల జనులసమ్మె, మిలియన్ మార్చ్, సాగరహారం వంటి కార్యక్రమాలు విజయవంతమ య్యాయని స్పష్టం చేశారు. తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యునికి నామినేట్ అయిన తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్రాధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు సోమవారం సాయంత్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అభినందన సభ ఘనంగా జరిగింది. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.చిన్నారెడ్డి, విశిష్ట అతిథులుగా రామచంద్రనాయక్, కోదండరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాపిరెడ్డి, నజఫ్‌అలీ తదితరులు పాల్గొని కోదండరాం సర్‌కు ఘనంగా సత్కారం కావించి ప్రసంగించారు.

రాష్ట్రం రావడానికి ముఖ్యకారకుడైన కోదండరాంను తెలంగాణ వచ్చాక కెసిఆర్ అధికారపగ్గాలు తీసుకొని దూరం పెట్టాడని ఆవేదన వ్యక్తపరిచారు. కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి కంటే తన కుటుంబ అభివృద్ధికే ప్రాధాన్యతనిచ్చారని చిన్నారెడ్డి మండిపడ్డారు. ఆచార్య జయశంకర్, విద్యాసాగర్, కోదండరాం వంటి వారి త్యాగాలు, పోరాటాల వల్ల ఏర్పడిన రాష్ట్రంలో గత 10ఏళ్లుగా వారిని, వారి సేవలను గౌరవించలేదని, ఆత్మాభిమానమున్న కోదండరాం కెసిఆర్ నుండి దూరమయ్యారని వివరించారు. కోదండరాం సర్ సేవలు రాష్ట్రానికి, నేటి భవిష్యత్ సమాజానికి ఎంతైనా అవసరముందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఇవ్వడం ముదావహమని, భవిష్యత్తులో పెద్దస్థాయిలో ఉండబోతున్నారని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇతర అతిథులు కోదండరాం గొప్పదనం, ప్రాముఖ్యత, ప్రతిభపై ప్రసంగించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై కెటిఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకరం : ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరం కాంగ్రెస్‌పార్టీ దీనిని ఖండిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. రాజీవ్‌గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలు ప్రజలు మరిచిపోరని ఆయన అన్నారు. అధికారం పోయినా కెటిఆర్‌లో అహంకారం తగ్గలేదు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి రాజీవ్‌గాంధీపై మాట్లాడే హక్కు ఆయనకు లేదు. రాజీవ్‌గాంధీ ఎవరో మీకు తెలియడా కెటిఆర్ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ భర్త రాజీవ్‌గాంధీ మల్లురవి రాజీవ్‌గాంధీ చరిత్రను ఆవిష్కరించారు. రాజీవ్‌గాంధీ దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చారు. మాజీ ముఖ్యమంత్రి అంజయ్యపై మొసలికన్నీరు కారుస్తున్నారు.

## బిఆర్ఎస్‌కు మళ్లీ అధికారం రావడం భ్రమ

### పిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** రుణామాఫి జరగలేదని ఇచ్చిన మాట కాంగ్రెస్ తప్పిందని బిఆర్ఎస్ ఎంతగా ఆరోఫనలు చేసినా మళ్లీ వారు అధికారంలోకి రావడం భ్రమ అని పిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ సమా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియాలో ప్రచారం కోసం బిఆర్ఎస్ కార్యకర్తలను రోడ్లపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతులకు రుణమాఫి చేసింది కాంగ్రెస్ సర్కార్ ఏక కాలంలో రెండులక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్‌ది మాత్రమే అని ఆయన అన్నారు. పదేళ్లకాలంలో రుణమాఫి ఎంతమందికి బిఆర్ఎస్ సర్కార్ చేసిందని ఆయన ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంపేరు మార్పు చేయాలనుకోవడం పిచ్చిపని అని ఆయన అన్నారు.

## తెలంగాణలోనే కొనసాగనున్న కేన్స్ టెక్నాలజీ

### సిఎం రేవంత్‌రెడ్డికి కేన్స్ సిఇఒ స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తెలంగాణతోనే కొనసాగుతామని సెమీ కండక్టర్ల తయారీ సంస్థ కేన్స్ టెక్నాలజీ తేల్చి చెప్పింది. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని సంస్థ సీఈవో రఘు పణికర్ స్పష్టం చేశారు. ఈనెల 23న కొంగరకలాన్‌లో కేన్స్ సంస్థ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌ను ప్రారంభించేోతున్నది. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రఘు ఫణికర్ సోమవారం సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఓఎస్ఏటీ యూనిట్ ఇండియన్ సెమికండక్టర్ మిషన్ పరిశీలనలో ఉంది. ఐఎస్ఎం అనుమతి రాగానే ఓశాట్ యూనిట్ ఆపరేషన్స్ ప్రారంభిస్తామని ఫణికర్ స్పష్టం చేశారు.

## సోదరులు అందరూ బాగుండాలని ప్రతిబిడ్డ కోరుకుంటుంది: మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో సీతక్క మాట్లాడారు. అంతకు ముందు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపి బలరాంనాయక్, విప్ రామచంద్రనాయక్ అనిల్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సోదరీసోదరుల మధ్య అనురాగాలకి, అప్యాయతలకు ప్రతీక రాఖీ పండగ అన్నారు. రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవస రాన్ని రాఖీ పండగ చాటీ చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటు పడదామని, రాఖీ పండగ సందర్భంగా ప్రతినభూనాలి అన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అన్నారు. ప్రతి ఆడపడుచు, అన్న దమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ అన్నారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పుల వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతిసోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో....అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ అక్క చెల్లెమ్మ మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవిం చాలి. ఆడబిడ్డలను స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఇద్దాం, ఎగరనిద్దాం అన్నారు.

**అప్పుడు గాలికొదిలేశారు.. ఇప్పుడు గాలి మాటలా?**

అధికారంలో ఉన్నప్పుడు మహిళా భద్రతను గాలికొదిలేసి ఇప్పుడు గాలి మాటలు చెప్పడం మానుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మంత్రి సీతక్క హితవు పలికారు. మీ హయాంలో మహిళా భద్రత అంత లక్ష్యణంగా ఉంటే మహిళలపై లక్షన్నరకుపైగా నేరాలెందుకు జరిగాయన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. పండగపూట రాజకీయ లబ్ధి కోసం కెటిఆర్ అవాస్తవాలు చెబుతున్నారన్నారు. చరిత్రలో మొట్టమెదటి సారిగ ఒకేసారి 138 మంది మహిళా ఎస్ఐలను 2400 మంది మహిళా పోలీసు కానిస్టేబుళ్లను రిక్రూట్‌మెంట్ చేసి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆస్తులు అంతస్తులతో నిమిత్తం లేకుండా ఇప్పటికైనా మహిళలను గౌరవించడం కెటిఆర్ నేర్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## ఈ యేడాది నుంచి జెఎన్‌టియు-హెచ్‌లో బి-ఫార్మసీ కోర్సులు

### 60 సీట్లకు అడ్మిషన్లు.. ఎం ఫార్మసీలోనూ ప్రవేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఈ ఏడాది నుంచి బీ ఫార్మసీలోనూ అడ్మిషన్లు తీసుకోనున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో బీ ఫార్మసీలో 60 సీట్లలో అడ్మిషన్లను తీసుకోనున్నట్టు యూనివర్సిటీ ఫార్మసీ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ ఎస్ శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీతోపాటు ఎం ఫార్మసీలోనూ అడ్మిషన్లను తీసుకోవడానికి అనుమతి లభించినట్టు తెలిపారు. ఎం-ఫార్మసీలో 2024-25 విద్యా సంవత్సరంలో ఫార్మ సూటిక్స్, ఫార్మ సూటికల్ ఎనాలిసిస్, ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మకాగ్నసీ విభాగాల్లో ప్రతి విభాగంలో 15సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వర్సిటీ ఫార్మసీ విభాగంలో అనుభవం ఉన్న అధ్యాపకులచే విద్యార్థులకి విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

# భారత్, ఆసిస్‌లకు టెన్షన్



## చుక్కలు చూపిస్తున్న దక్షిణాఫ్రికా

### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా రోడ్ మ్యాప్

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియాలకు దక్షిణాఫ్రికా టెన్షన్ పెట్టిస్తోంది. టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్‌ను చిత్తు చేసి రెండు జట్లకు చుక్కలు చూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా డ్రాగా ఆడగా, రెండో టెస్టులో అద్భుత విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. దీంతో విండీస్‌ను దెబ్బతీసి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ప్రకంపనలు సృష్టించింది. మరోవైపు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యుటిసి) డబుల్ డోస్ చూపించడానికి టీమిండియా రెడీ అవుతోంది. ఒక వైపు టీమ్ ఇండియా మరో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ట్రోఫీ కోసం రోడ్ మ్యాప్‌ను సిద్దం చేసే పనిలో నిమగ్నమైంది. అయితే ఇదే సమయంలో టెస్ట్ సిరీస్‌ను కైవలం చేసుకోవడం ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో దక్షిణాఫ్రికా భారీ ముందడుగు వేసింది. ప్రొటీస్ జట్టు మొత్తం 16 పాయింట్లు సాధించి 28 పాయింట్లతో 5వ స్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా, దక్షిణాఫ్రికా రెండు గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో డ్రాగా ఆడింది. ఈ విజయం తర్వాత ఈ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్లెయిమ్ చేసింది. అయితే మిగిలిన ఆరు టెస్టుల్లోనూ దక్షిణాఫ్రికా గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ డ్రా అయినా దక్షిణాఫ్రికా రూట్ మొత్తం మారిపోతుంది.

ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో భారత్, ఆస్ట్రేలియా రెండూ ఉన్నాయి. 68.51 శాతం పాయింట్లతో టీమిండియా మొదటి స్థానంలో ఉంది. కాగా ఆస్ట్రేలియా 62.50 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లలో ఎవరు ముందుంటారనేది త్వరలో జరుగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తేలనుంది. భారత్ ఇంకా 10 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో బాంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో టీమిండియా తలపడుతుంది. ఈ మ్యాచ్‌ల్లో 7 మ్యాచ్‌లు గెలిస్తే టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోవడం దాదాపు ఖాయం అవుతుంది. అయితే తాజాగా జరిగిన టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్‌పై విజయం సాధించడంతో దక్షిణాఫ్రికా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో టీమిండియా, ఆస్ట్రేలియా రెండు జట్లకు పోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. దక్షిణాఫ్రికా పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లతో ఆరు టెస్టులు ఆడాల్సి ఉంది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ రికార్డు అద్భుతంగా ఉంది. ఇక పాకిస్థాన్, శ్రీలంకలపై దక్షిణాఫ్రికా గెలవడం సులువు.

అదే సమయంలో బంగ్లాదేశ్ గణాంకాలు కూడా దక్షిణాఫ్రికాకు అంతగా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా మొత్తం ఆరు టెస్టుల్లోనూ గెలిస్తే భారత్ లేదా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో టీమిండియాతో పాటు, ఆస్ట్రేలియా జట్టు కూడా అప్రమత్త మయ్యాయి.



## టి20 సమరానికి వెస్టిండీస్ సిద్ధం

### జట్టు నుండి తప్పుకున్న రస్సెల్

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై టెస్ట్ సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జట్టు వివరాలను వెస్లిండీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. రోవ్‌మన్ సారధ్యంలో 15 మంది సభ్యులు గల బలమైన జట్టును ఎంపిక చేసింది. విశ్రాంతి పేరుతో స్టార్ ఆల్ రౌండర్ ఆంద్రీ రస్సెల్ టి20 సిరీస్ నుండి తప్పుకోగా, జాసన్ హోల్డర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. ఎంపికైన ఆటగాళ్లపై తమకు నమ్మకం ఉందని, 2026లో జరిగే తదుపరి టి20 ప్రపంచ కప్ కోసం పటిష్ట జట్టును తయారు చేస్తున్నామని వెస్టిండీస్ క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ డారెన్ సామీ తెలిపారు. బలమైన దక్షిణాఫ్రికా జట్టును ఎదుర్కోవడం ఒక రకంగా జట్టుకు మరింత మంచి చేకూరుస్తుందని వెల్లడించాడు. వెస్టిండీస్ టి20 జట్టులో రోవ్‌మెన్ పావెల్ (కెప్టెన్), రోస్టన్ చేజ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనాజ్, జాన్సన్ చార్లెస్, మాథ్యూ ఫోర్ట్, షిమ్రాన్ హెట్మెయర్, ఫాబియన్ అలెన్, షాయ్ హోప్, అకేల్ హోసేన్, షమర్ జోసెఫ్, ఒబెడ్ మెక్‌కాయ్, గుడాకేష్ మోతి, నికోలస్ పూర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఉన్నారు. ఇక షెడ్యూల్ చూస్తే మొదటి టి20 ఈ నెల 23న, రెండో టి20 ఈ నెల 25న, మూడో టి20 ఈ నెల 27న ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో జరుగనున్నాయి. కాగా ఈ ఇరుజట్లమధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0తో సొంతం చేసుకుంది.

## కర్ణాటక టి20లో గుల్బర్గా మిస్టిక్స్ విజయం

**న్యూఢిల్లీ:** కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మహారాజాట్రోఫీ కెటిపిఎస్ టి20లో భాగంగా మైసూర్ వారియర్స్, గుల్బర్గా మిస్టిక్స్ జట్లు పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మైసూర్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. ఈ జట్టులో సెంచరీ హీరో స్మరన్ 60 బంతుల్లో 102 పరుగులు, 11ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా గుల్బర్గా మిస్టిక్స్ జట్టును రఫాడించాడు. చివరి బంతికి స్మరన్ బౌండరీ బాది మిస్టిక్స్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. మైసూర్ వారియర్స్ తరపున కెప్టెన్ కరుణ్ నాయర్ మెరుపు అర్ధ సెంచరీతో 35 బంతుల్లో 66పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగగా, రాహుల్ ద్రవిడ్ కొడుకు సమిత్ ద్రవిడ్ 24 బంతుల్లో 33 పరుగులు,4 ఫోర్లు,ఒక సిక్స్‌తో రాణించాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జగదీశ్ సుచిత్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో 12 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా ఆకట్టుకున్నాడు. మిస్టిక్ బౌలర్లలో మోనిశ్‌రెడ్డి, పృథ్వీరాజ్ షెకావత్, యశోవర్ధన్ తలో రెండు వికెట్లు, విజయకుమార్, శరణ్ గౌడ చెరో ఒక వికెట్ చొప్పున పడగొట్టారు.

## లంక మహిళలపై ఐర్లాండ్ గెలుపు

### మహిళల క్రికెట్‌లో శ్రీలంకకు వరుస షాక్‌లు



**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో శ్రీలంక జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ జట్టు తమ కంటే చిన్నదైన పసికూన ఐర్లాండ్ చేతిలో వరుస మ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతోంది. తొలుత టి20 సిరీస్‌ను సమం చేసుకుని బయటపడ్డ శ్రీలంక తాజాగా వన్డే సిరీస్‌ను ఐర్లాండ్‌కు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంకపై 15 పరుగుల తేడాతో ఐర్లాండ్ గెలుపొందింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే వన్డే సిరీస్‌ను ఐర్లాండ్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో అమీ హంటర్ 66 పరుగులు, లేయా పాల్ 81 పరుగులు, రెబెకా స్టోకెల్ 53 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీలు చేసి అద్భుత ప్రదర్శన కనపరిచారు. లంక బౌలర్లలో కవిష దిల్హారి, అచిని కులసూరియ తలో రెండు వికెట్లు పడగొట్టగా, చమారి ఆటపట్టు ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 256 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను హర్షిత సమరవిక్రమ 105 పరుగులతో సెంచరీ చేసి జట్టును గెలిపించే ప్రయత్నం చేసింది. లంక ఇన్నింగ్స్‌లో హర్షితతో పాటు, కవిష దిల్హారి 53 పరుగులతో రాణించింది. వీరిద్దరు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం చెందడంతో శ్రీలంకకు ఓటమి తప్ప లేదు ఐర్లాండ్ బౌలర్లలో కెల్లీ 3 వికెట్లు, జేన్ 2 వికెట్లు, ఓర్లా, అమీ, ప్రియా తలో ఒక వికెట్ పడగొట్టారు ఈ మ్యాచ్‌లో గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఐర్లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. కాగా ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడు వన్డే ఈ నెల 20వ తేదీన జరగనుంది.

## విశ్వ విజేత ఓవరల్ ఇన్విన్సిబుల్స్

### 17 పరుగుల తేడాతో సదరన్ బ్రేవ్‌పై విజయం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రతిష్టాత్మక పురుషుల హండ్రెడ్ లీగ్-2024 విశ్వ విజేతగా ఓవర్ ఇన్విన్సిబుల్స్ అవతరించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆ జట్టు సధరన్ బ్రేవ్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇన్విన్సిబుల్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. విల్ జాక్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, సామ్ కర్రన్ 25 పరుగులు, జోర్డన్ కాక్స్ 25 పరుగులు, టామ్ కర్రన్ 24 పరుగులు చేశారు. సధరన్ బ్రవ్ బౌలర్లలో టూమాల్ మిల్స్, అకీల్ హోసెన్ తలో 3 వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు, క్రిస్ జోర్డన్ ఒక వికెట్ తీశాడు. అనంతరం 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సధరన్ బ్రేవ్ నిర్ణీత బంతుల్లో 130 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. అలెక్స్ డేవిడ్ 35 పరుగులు, జేమ్ విన్స్ 24 పరుగులు, క్రెయిగ్ ఓవర్టన్ 22 పరుగులతో సదరన్ బ్రేవ్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. ఇన్విన్సిబుల్స్ బౌలర్లలో సకీబ్ మహమూద్ 3 వికెట్లు, ఆడమ్ జంపా 2 వికెట్లు, నాథన్ సౌటర్, విల్ జాక్స్ తలో ఒక వికెట్ పడగొట్టారు. కాగా హండ్రెడ్ లీగ్‌ను ఇన్విన్సిబుల్స్ గెలుచుకోవడం వరుసగా ఇది రెండో ఏడాది. ఈ లీగ్ తొలి ఎడిషన్‌ను సధరన్ బ్రేవ్ గెలవగా, 2022 ఎడిషనల్‌ను ట్రెంట్ రాకెట్స్ గెలుచుకుంది. మరోవైపు మహిళల హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్ విజేతగా నిలిచింది. ఫైనల్లో ఆ జట్టు వెల్స్‌ఫైర్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.

## సీనియర్ సిటిజన్లకు గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశంలో స్థిరమైన పెట్టు బడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపా జిట్లు ప్రాచుర్యం పొందాయి. పెట్టుబడికి ఎలాంటి రిస్క్ లేకుండా రాబడికి హామీ ఉండ డంతో ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజలు బ్యాంకుల ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెడుతు న్నారు. గత రెండేళ్లుగా బ్యాం కులు వడ్డీరేట్లను నిరంతరం పెంచడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పెట్టుబడిదారులు పెట్టుబడు లకు ముందుకు వస్తున్నారు. అయితే బ్యాంకుల మధ్య పెరిగిన పోటీ కారణంగా కొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకట్టు కోవడానికి ఎఫ్‌డీలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాయి. ప్రత్యేక ఎఫ్‌డి ఆఫర్ల కిందకొన్ని బ్యాంకులు పెట్టుబడి దారులకు 9శాతం కంటే ఎక్కువ ఎఫ్‌డి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. రూ.3 కోట్ల కంటే ఎక్కువ మొత్తాలకు సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై 9.5శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పెట్టుబడిదారులకు అధికవడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ఎఫ్‌డిలపై అధిక వడ్డీ రేట్లను అందిస్తున్నాయో తెలుసుకుందాం. సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడు సంవత్సరాల కాలవ్యవధి కోసం తన 9.5శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. సీనియన్ సిటిజన్ల కోసం సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 9.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిపై 9.1శాతం వడ్డీ రేటును అందిస్తోంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడు సంవత్సరాల కాల వ్యవధి కోసం తన 8.75శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8.65శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

## స్వల్పంగా పసిడి ధరలు



**ముంబై, ఆగస్టు 19:** దేశంలో బంగారం, వెండి ధరలు ఒక రోజు తగ్గితే మరో రోజు భారీగా పెరుగుతున్నాయి. గత నెల్లో భారీగా పడిపోయిన పసిడి ధరలు ఇపునపనడు మళ్లి పరుగులు పెడుతున్నాయి. ఇక సోమవారం ఆగస్టు 19 కాస్త తగ్గాయి. సోమవారం 22 క్యారెట్ల బంగారం ధర 10 రూపాయలు తగ్గి రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.10 తగ్గి రూ.72,760గా ఉంది. అదేవిధంగా చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,840గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,910గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.66,690 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది.

## బోనస్ షేర్లు ప్రకటించిన పివిపి ఇన్‌ఫ్రా





**ముంబై, ఆగస్టు 19:** దేశీయంగా స్టాక్ మార్కెట్లలో లిస్టెడ్ కార్పొరేట్ కంపెనీలు తమ మొదటి త్రైమాసిక ఫలితాలతో పాటుగా తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, డివిడెండ్ల రూపంలో బహుమతులను అందిస్తూను ఉన్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు అటువంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్నాయి. తాజాగా బోనస్‌షేర్లను పంపిణీ చేస్తున్న కంపెనీలపై బెట్టింగ్‌లు వేసే పెట్టుబడిదారులకు ఇప్పుడొక సదావకాశం అందుబాటులోకి వచ్చేసింది. పివిపి ఇన్‌ఫ్రా లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ కానున్నాయి. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుకుగానే మరో షేరు బోనస్ రూపంలో ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈక్రమంలో గడచిన వారంలో షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరాయి. ఇన్వెస్టర్లకు రూ.10ముఖ విలువ కలిగిన ఒక షేరును బోనస్‌గా ఇవ్వనున్నట్లు కంపెనీ జులైలోనే స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన వివరాల్లో పేర్కొంది. ఈ బోనస్ ఇష్యూ కోసం, కంపెనీ ఎక్స్ బోనస్ తేదీని ఆగస్టు 20, 2024గా నిర్ణయించింది. ఈ లెక్కన కంపెనీ రికార్డ్ డేట్ బుక్‌లో షేర్లు ఉన్న ఇన్వెస్టర్లు మాత్రమే బోనస్ షేర్లను పొందడానికి అర్హులు. ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న విషయం ఏమిటంటే పివిపిఇన్‌ఫ్రా లిమిటెడ్ రెండోసాని బోనస్ షేర్లను ఇవ్వడమే. ఈయేడాది జూన్ 21న కంపెనీ ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ అయింది. అప్పట్లో కంపెనీ ప్రతి 5 షేర్లకు ఒక షేరును బోనస్‌గా ఇచ్చింది. కంపెనీ ఒక్కసారి కూడా డివిడెండ్ చెల్లించలేదు. గత కొద్ది రోజులుగా కంపెనీ షేర్ల ధరల్లో పెరుగుదల కొనసాగుతోంది. ఆగస్టు 9 నుంచి స్టాక్ ధర 20శాతం పెరుగుదలను చూసింది.

## డివిడెండ్ ప్రకటించిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్





**ముంబై, ఆగస్టు 19:** హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.13 డివిడెంట్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొంది. డివిడెండ్ చెల్లింపుకు రికార్డు తేదీగా ఆగస్టు 21ని ప్రకటించడం జరిగింది. కంపెనీ పుస్తకాల ప్రకారం ఎవరైతే రికార్డు తేదీ నాటికి షేర్లను కలిగి ఉంటారో వారు మాత్రమే డివిడెండ్ ఆదాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి పొందుతారు. దీనికి ముందు కంపెనీ ఫిబ్రవరిలో ఒక్కో షేరుకు రూ.20 చొప్పున డివిడెండ్ అందించింది. గత యేడాది కంపెనీ తన షేర్లను రెండు ముక్కలుగా చేయడంతో ఫేస్ వాల్యూ రూ.10 నుంచి రూ.5కి తగ్గించబడింది. గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బిఎస్ఇలో హెచ్‌ఎఎల్ స్టాక్ ధర స్వల్పంగా లాభపడి ఒక్కోటి రూ.4,769.20 రేటు వద్ద ప్రయాణాన్ని ముగించాయి. అలాగే గత యేడాది కాలంలో కంపెనీ షేర్ల ధరలు 146శాతానికిపైగా పెరిగాయి. ఇక ఆరు నెలల కాలంలో 58శాతం, గడచిన నెలరోజుల్లో 10శాతం మేర స్టాక్ వృద్ధిని నమోదు చేసింది. అలాగే కంపెనీ యేడాది గరిష్ట ధర రూ.5,675గా ఉంది.

## యేడాదిలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రపంచ దిగ్గజ సంస్థగా పేరున్న ఆపిల్ భారత్‌లో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం ఇండియాలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం సాగించింది. దేశీయంగా ఐఫోన్లు, మ్యాక్ బుక్‌లు, ఐప్యాడ్‌లు, ఆపిల్ వాచ్‌లకు భారీ గిరాకీ ఏర్పడిందని కంపెనీ తెలిపింది. యేడాది వ్యవధిలోనే రూ.2 లక్షల కోట్లు వ్యాపార మార్కును సాధించడానికి గల కారణాలను కంపెనీ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఫాక్స్‌కాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని తమిళనాడులో ఐఫోన్లను తయారు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా తయారైన రూ.1.35 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లను కంపెనీ ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. స్థానికంగా రూ.68వేల కోట్ల విక్రయాలు నమోదయ్యాయి.



అంతర్జాతీయంగా ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌కు తగిన విధంగా తయారీ పెంచేందుకు ఫాక్స్‌కాన్‌తో పాటు విస్ట్రోన్, పెగాట్రాన్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. కర్ణాటకలో ఆపిల్ ఐఫోన్ తయారీ ప్లాంట్ ప్రాజెక్ట్ ఎలిఫెంట్‌ను సిద్ధం చేస్తోంది. యేటా ఆ ప్లాంట్‌లో దాదాపు 2 కోట్లు యూనిట్‌లను తయారుచేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దేశీయంగా ఆపిల్ ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేకంగా ముంబై, ఢిల్లీలో అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేశారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో జతకట్టి ఆపిల్ 42 శాతం ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రధానంగా ఆపిల్ ప్రీమియం ఉత్పత్తులపై ఎక్కువ దృష్టిపెడుతోంది. దానివల్ల మార్జిన్ ఎక్కువగా సమకూరుతుంది. అత్యాధునిక మార్కెటింగ్‌తో పెరుగుతున్న బ్రాండ్ విలువ కంపెనీకి ఎంతో లాభం చేకూరుస్తోంది.

# వాణిజ్యం

## 'అనిల్ అంబానీ' బౌన్స్ బ్యాక్

**ముంబై, ఆగస్టు 19:** గడచిన కొన్ని నెలలుగా అనిల్ అంబానీ పేరు దేశీయంగా వార్తల్లో తిరిగి వినిపిస్తోంది. దివాలా తర్వాత దశాబ్దకాలంగా కనుమరుగైన వ్యాపారవేత్త తిరిగి మీడియా ఫోకస్‌లోకి రావడం వెనక పెద్ద కథే ఉంది. అంబానీలు అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చే పేరు ముఖేషన అంబానీ. అయితే ఆయన సోదరుడు అనిల్ కూడా ఒకప్పుడు ప్రపంచ కుబేరుల జాబితాలో నిలిచిన వ్యక్తి. ప్రస్తు తరానికి అనిల్ అంబానీ గురించి చాలా తక్కువ తెలుసు. పతనం తర్వాత అనిల్ తిరిగి పాతాళం నుంచి పైకి వస్తున్నారు. దీని వెనుక యువ వ్యాపారవేత్త జై అన్మోల్ అంబానీ ఉన్నారు. అన్మోల్ అంబానీ అనిల్ పెద్ద కుమారుడు. ప్రస్తుతం అతను తండ్రి సంపదను పునరుద్ధరించడంతో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనేక ఆర్థిక సవాళ్లతో పాటు భారీ అప్పుల ఊబిలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు మునిగి



పోవడంతోబిలియనీర్ అనిల్ 2020లో దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఆ తర్వాత అనిల్‌ఇద్దరు కుమారులు జై అనోమల్ అంబానీ, జై అన్షుల్ అంబానీలు రిలయన్స్ కేపిటల్ లిమిటెడ్‌లో చేరారు. అసలు కథ ఇక్కడి నుంచే ప్రారంభమైంది. వారి రాకతో గ్రూప్ కంపెనీల షేర్లు వేగంగా తిరిగి పుంజుకోవడం ప్రారంభించాయి. జై అన్మోల్ అంబానీ నిరక విలువ 3.3 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం సుమారు రూ.20వేల కోట్ల కంటే ఎక్కువగా ఉంది. అన్మోల్ అంబానీ ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్‌స్కూల్‌లో తన ప్రారంభ విద్యను అభ్యసించాడు. తర్వాత యుకెలోని సెవెనోక్స్ స్కూల్‌లో చదివాడు. అతను వార్విక్ బిజినెస్ స్కూల్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందాడు. విద్యను పూర్తి చేసిన తర్వాత, జై అన్మోల్ అంబానీ భారతదేశానికి తిరిగి వచ్చి రిలయన్స్ కేపిటల్‌లో ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించాడు. 2016లో రిలయన్స్ కేపిటల్ బోర్డులో అదనపు డైరెక్టర్ అయ్యాడు. తర్వాత యేడాదిలోనే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి వెళ్లాడు. అలా 2018లో రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ బోర్డులలో కూడా చేరాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14